Lalithaa

లలితా జ్యువెల్లరి

మార్ట్ ప్రై. లిమిటెడ్



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ : fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

26-1-2023 గురువారం సంపుటి : 28 సంచిక : 356, పేజీలు : 12 వెల : 6.50



లలితా జ్యువెల్లరి

మార్ట్ ప్రై. లిమిటెడ్



గాజువాకలో

ఈరోజు బ్రహ్మాండమైన ప్రారంభోత్సవం.

10-10-66, మెయిన్‌రోడ్, విశాఖపట్నం.

ఫోన్: 91333 23009






## సామ్రాజ్యం!

ఇక్కడకు వచ్చిన వారు డబ్బులు ఆదా చేయకుండా వెళ్లిన దాఖలాలు లేవు!

ఎందుకంటే నా ఆశయం ఒకటే: ఇతర ఏ షోరూం కన్నా మీకు అధికంగా డబ్బులు ఆదా చేయడం, తరుగులో మీ డబ్బులు వృధా కాకుండా అడ్డుకోవడం! మిమ్మల్ని సాదరంగా ఆహ్వానిస్తున్నా!

### బంగారం

చెయిన్, గాజులు, ఉంగరాలు, బుట్టలు వంటి చిన్న నగలు.. నెక్లస్, హారం, వడ్డాణం వంటి పెద్ద నగలు.. ఏది కొన్నా డబ్బులు మిగులుతాయి!

### వజ్రం

భారతదేశంలోనే తక్కువ క్యారెట్ ధర! పోల్చిచూస్తే ఆశ్చర్యపోతారు! లలితాలో నగలు కొనేటప్పుడు మీరు ఊహించనంత ఆదా చేస్తారు.

### వెండి

గ్రాము 80 రూపాయలే కదా అని భావించకుండా వెండి వస్తువులను కూడా మా వద్ద ధరలు పోల్చి చూస్తే ఇందులోనూ ఆదా చేయడం ఖాయం! ఎందుకంటే, లలితా జ్యువెల్లరిలో 99% వెండి వస్తువులకు తరుగు, మజూరి లేదు.

### నెలవారి నగల కొనుగోలు పథకం

ఇతర షోరూంల మాదిరిగా చవకైన ఇంటి వస్తువులను ఉచితంగా ఇవ్వడం లేదు, విలువైన బంగారాన్ని గ్రాముల్లో అదనంగా ఇస్తున్నాం! ఇందులోనూ ఆదా చేయడం అధికం!

ఏ నగ అయినా కానీ 100% తరుగు లేదు

ఒకనెల ఇన్‌స్టాల్‌మెంట్‌లో 50% బోనస్ కలదు

### అడ్వాన్స్ నగల బుకింగ్ స్కీమ్

మార్కెట్‌లో మరెక్కడా లేని పథకం ఇది! ఏ నగకూ తరుగు లేదు! నగ ధరలో 16% వరకు.. ఎందుకు అంతకన్నా ఎక్కువగానే మీకు డబ్బులు ఆదా అవుతుంది.

100% తరుగు లేదు



2వ పేజీలో నగారా సమాచారం



ఈ ఇంటర్వ్యూలను తప్పకుండా చూడండి!

లలితా జ్యువెల్లరి అధినేత డా॥ ఎం.కిరణ్‌కుమార్ మీడియాకు ఇచ్చిన స్పూర్తిదాయకమైన ఇంటర్వ్యూలను దయచేసి చూడండి.

68+ Lakh Views

https://youtu.be/HYBogKvFscY https://youtu.be/Z66tYkFN9uU https://youtu.be/uMGE76YRS5I https://youtu.be/MDXkHR6cqKI

1% తరుగు అధికమైనా గ్రాముకు సుమారుగా రూ.50 నష్టపోతారు. 5 లేదా 10 % అధికంగా ఇచ్చేటప్పుడు ఎన్ని వేల రూపాయలు కోల్పోతారో ఒక్కసారి లెక్కగట్టి చూడండి. మీ లలితా జ్యువెల్లరిలో నగలు కొంటే ఎంత డబ్బులు ఆదా చేయవచ్చని కూడా తెలుసుకుంటారు. స్వాగతం.. సుస్వాగతం!

## లలితా జ్యువెల్లరి మార్ట్ ప్రై. లిమిటెడ్

వైజాగ్ • గోపాలపట్నం • విజయవాడ • ఒంగోలు • విజయనగరం • రాజమహేంద్రవరం • తిరుపతి • భీమవరం
శ్రీకాకుళం • కాకినాడ • అనంతపురం • గుంటూరు • నరసారావుపేట • గాజువాక • చిత్తూరు • హైదరాబాద్ • నిజామాబాద్

Lalithaa

# లలితా జ్యువెల్లరి మార్ట్ ప్రై. లిమిటెడ్



# నగారా సమాచారం

దయచేసి పూర్తిగా చదవండి, తప్పకుండా డబ్బు ఆదా చేస్తారు !

కళ్లారా చూస్తున్నది నిజం కాదు, వినేవన్నీ వాస్తవాలు కావు.. ఏ విషయాన్నైనా లోతుగా విచారిస్తేనే నిజం తెలుస్తుందనే మాటను అసలు మరవకండి. ఎందుకంటే, నగల షోరూంల వారి మాటలు, ప్రకటనలు తీయగా, చెవికి ఇంపుగా ఉంటాయి. కానీ, ధరల్లో నిజాలు, వాస్తవాలు ఉన్నాయా అని తెలుసుకోవడమే ముఖ్యం!

లలితా జ్యువెల్లరి మాదిరిగా ఏ ఇతర నగల షోరూంలు నగల పరిశ్రమలో ఉన్న ఇలాంటి రహస్యాలను, ధరల వివరాలను చర్చించడం లేదు. ధరలు పోల్చి చూసేందుకు, నగ ఫొటో మరియు ఎస్టిమేట్ స్లిప్‌ను ఇవ్వడం లేదు. వాళ్లు ఎందుకలా చేయడం లేదనే కారణాన్ని మీ ఊహకే వదిలేస్తున్నానండి. మావద్ద మాత్రమే నగలు కొనాలని చెప్పడంలేదు, ఎక్కడ ధర తక్కువగా ఉందో అక్కడ కొనమని చెబుతున్నా.

## ఎందుకు ఆఫర్లను నమ్మకూడదు?

ముందుగా ఓ విషయాన్ని జాగ్రత్తగా అర్థం చేసుకోవాలి. ఏ నగల షోరూం వాళ్లు కూడా, ఏ వస్తువును మీకు ఉచితంగా ఇవ్వరు. సొంత డబ్బుతో వస్తువులు కొని మీకు ఉచితంగా ఇస్తారా ఏంటి? మీ డబ్బులతోనే మీకు ఉచిత వస్తువులను ఇస్తారు.

**గ్రాముకు రూ.50, 100, 200 తగ్గింపు! బంగారం కొంటే వెండి ఉచితం!**
ఇలా చెప్పే నగల షోరూంలు.. నగల తరుగును 4 నుంచి 8% లేదా 10% పెంచి, ఆ తర్వాత మీకు ఇలాంటి ఆఫర్లను ఇస్తున్నారని అర్థం చేసుకోండి.

**ఉచిత గిఫ్ట్!**
తరుగును పలు రెట్లు పెంచి, మీ వద్ద డబ్బు తీసుకునే ఆ ఉచిత గిఫ్ట్‌లను ఇస్తున్నారు! అది కూడా నాలుగు రెట్లు ధరలు పెంచి!

**తరుగులో 20%, 50% తగ్గింపు!**
ముందుగా ఎందుకు తరుగును పెంచాలి, ఆ తర్వాత తగ్గింపు పేరుతో ఎందుకు తగ్గించి ఇవ్వాలి?

**బోర్డ్ రేటును తగ్గించడం!**
బోర్డ్‌లో గోల్డ్ రేటును తగ్గించినట్లు తగ్గించి.. తరుగును పెంచేయడం! ఇది కూడా ఓ ట్రిక్!

**పాత నగకు, గ్రాముకు రూ.50, రూ.100, అధికంగా ఇవ్వడం!**
ఎవరూ నష్టానికి వ్యాపారం చేయరు. ఆఖరు ధరను మీరే పోల్చి చూడండి!

**నగల పథకంలో ఉచితంగా కుక్కర్.. మిక్సీ.. సాధారణ వాటర్‌బాటిల్ & గ్లాసు..**
వంటి వస్తువుల వల్ల మీరు పక్కదారి పట్టకండి. పథకం ఆఖరులో ఎంత బంగారం లభిస్తుందోనని లలితా జ్యువెల్లరిలో పథకంతో క్షుణ్ణంగా లెక్కగట్టండి.

## అది, భేరమాడినప్పుడు ధరలు తగ్గించే షోరూంమా?

**అయితే, రెండు రెట్లు జాగ్రత్తగా ఉండండి!**

తరుగును, ధరలను పెంచి, మిమ్మల్ని ఎందుకు భేరమాడేలా చేయాలి? భేరమాడిన తర్వాత ధరలు తగ్గిస్తే, మీరు ఏదో రాయితీ, తగ్గింపు ఇచ్చినట్లు భావించకండి! నిజం ఏంటంటే, మీకు తెలియకుండానే మీరు మోసపోతున్నారు.

## రాళ్లు పొదిగిన నగలు కొంటున్నారా?

రాళ్లు పొదిగిన నగలు కొనేటప్పుడు మీరు ముఖ్యంగా గమనించాల్సిన విషయాలు.. రాళ్ల బరువు, బంగారం బరువు విడివిడిగా చేసి, వాటి ధరను వివరంగా లెక్కగట్టారా అని సరిచూడాలి.

- బంగారం బరువు గ్రాముల్లో లెక్కగట్టి, ధరను నిర్ణయిస్తారు. (ఉదాహరణకు : రూ.5000/ గ్రాము)
- రాళ్ల బరువు, క్యారెట్‌లో లెక్కగట్టి, ధర నిర్ణయిస్తారు. రకాన్ని బట్టి, ఒక్కో రాయి, ఒక్కో ధరలో ఉంటుంది. (ఉదాహరణకు: అమెరికన్ డైమండ్ రాళ్ల ధర రూ.125 / క్యారెట్)
- 5 క్యారెట్ = 1 గ్రాము
- ఇందులో రాళ్ల బరువు, బంగారం బరువు విడివిడిగా లెక్కగట్టి, గ్రాముకు రూ.625 (5 x రూ.125)కు బదులుగా, గ్రాముకు రూ.5000 ఇవ్వకండి! (ఉదాహరణకు)
- ఒక గ్రాముకు ఇంత నష్టం ఏర్పడితే, పలు గ్రాముల బరువున్న రాళ్ల నగ కొనేటప్పుడు, ఎంత జాగ్రత్తగా ఉండాలో కాస్త ఆలోచించండి.
- అలాగే, రాళ్ల రకాన్ని బట్టి, క్యారెట్ ధర.. కరెక్టుగా ఉందా అని సరిచూసుకోండి.
- కుందన్ & యాంటిక్ నగలలో పెద్ద, బరువు ఎక్కువగా ఉన్న రాళ్లు కలిగినవి. టెంపుల్ & బ్లాక్‌బీడ్స్ నగల్లో పూసల బరువు ఎక్కువగా ఉంటుంది. కాస్త పక్కదారి పట్టినా.. రాళ్లు, పూసల ధరకు ఏకంగా బంగారం ధర చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.. జాగ్రత్త.. చాలా జాగ్రత్త!!

## వజ్రాభరణాలు కొనేటప్పుడు మీరు ఎలా మోసపోతారో తెలుసా?

బంగారు నగల కన్నా వజ్రాభరణాలు పలు రెట్లు ధర ఎక్కువ అని మీకు బాగా తెలుసు. అందుకే, వజ్రాభరణాలు కొనేటప్పుడు మరింత జాగ్రత్తగా కొనాలి. కాస్త పక్కదారి పట్టినా, పెద్దమొత్తంలో నష్టం వాటిల్లుతుంది.

- వజ్రం బరువు నగలో ప్రస్తావిస్తారు. కానీ దాన్ని ప్రస్తావించినది ఎవరు, అది సరైన బరువులో ఉందా అన్నదే పెద్ద ప్రశ్న!
- మీరు వారంతట వారే ఇన్‌హౌస్ సర్టిఫికెట్ ఇచ్చే షోరూంలో వజ్రాభరణం కొంటున్నారని అనుకుందాం. 1 క్యారెట్ ధర రూ.65000 అనుకుందాం. 3 క్యారెట్లు అని నగలో ప్రస్తావించి ఉంది... కానీ, వాస్తవానికి అందులో కేవలం 2 క్యారెట్లు మాత్రమే ఉంటే...??! మీరు కోల్పోతున్న డబ్బు రూ.65,000. (క్యారెట్‌కు రూ.10,000 తగ్గింపు ఇచ్చినా... మీరు కోల్పోతున్న డబ్బు రూ.35,000.)
- షోరూంవాళ్లు సొంతంగా తయారు చేసే 'ఇన్‌హౌస్' సర్టిఫికెట్‌ను నమ్మకండి. గుర్తింపు పొందిన మూడోవ్యక్తి (సంస్థ) ఇచ్చే నాణ్యత సర్టిఫికెట్ కావాలని అడగండి. మీరు కొనే వజ్రాభరణాలకు E-F కలర్‌గ్రేడ్ మరియు VVS క్లారిటీ ఉన్నాయా అని సరిచూసుకోండి. తక్కువ ధరకు లభిస్తున్నాయనే కారణం వల్ల G-H కలర్‌గ్రేడ్ వంటి నాణ్యత తక్కువైన ఆభరణాలను కొనకూడదు.

ఏ నగల షోరూం మీ నమ్మకాన్ని పొందుతుందో, ఏ షోరూం అన్ని నగల వివరాలను దాపరికం లేకుండా ప్రజలకు తెలియజేస్తుందో, ఆ నగల షోరూంలో కొనండి.

www.lalithaajewellery.com

వైజాగ్: 29-1-75/1, ఆర్టీసీ బస్టాండ్, ద్వారకా నగర్. ఫోన్: 0891-6600001. విజయవాడ: 60-9-10, పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్. ఫోన్: 0866-2481133. గాజువాక: 10-10-66, మెయిన్‌రోడ్, విశాఖపట్నం. ఫోన్: 91333 23009
విజయనగరం: ఎం.జి.రోడ్, జగన్నాథస్వామి ఆలయం సమీపంలో. ఫోన్: 08922-256123. రాజమహేంద్రవరం: 20-25-3, కంబాల చెరువు, దేవిచౌక్ సమీపంలో. ఫోన్: 0883-2020300.
భీమవరం: సండే మార్కెట్. ఫోన్: 08816-221799. కాకినాడ: 21-9-16, బాలాజీ చెరువు సమీపం. ఫోన్: 0884-2373777. తిరుపతి: 481/482, V.V. మహల్‌రోడ్. ఫోన్: 0877-666 0505 / 0606 / 7888.
గుంటూరు: లక్ష్మీపురం, మెయిన్ రోడ్. ఫోన్: 0863-2332123. శ్రీకాకుళం: 8-12-8, గొర్లెవారి వీధి, G.T. రోడ్ నార్తన్ రో చౌక్ వార్డ్. ఫోన్: 08942-227799. గోపాలపట్నం: 2-122, బాజీ జంక్షన్, విశాఖపట్నం. ఫోన్: 0891-2515550.
అనంతపురం: 15/340, సప్తగిరి సర్కిల్, అనంతపురం టౌన్. ఫోన్: 08554-220346 / 47. ఒంగోలు: 37-1-175(1), కర్నూల్ రోడ్, ప్రకాశం జిల్లా ఫోన్: 08592-224405.
నరసారావుపేట: 9-1-93, రైల్వేస్టేషన్ రోడ్, గుంటూరు జిల్లా. ఫోన్: 08647-221123. చిత్తూరు: 15-359, చామంతిపురం, వేలూరు రోడ్. ఫోన్: 91333 23018.

Customer Care
90 99 999 916
BIS 916 హాల్‌మార్క్ లక్షలాది డిజైన్లు!

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

26-1-2023 గురువారం సంపుటి : 28 సంచిక : 356, పేజీలు : 12 వెల : 6.50


తూర్పు లద్దాఖ్‌లో 26 గస్తీ పాయింట్లు కోల్పోయాం

బిజెపి ఓటమి అనివార్యం త్రిపుర మాజీ సిఎం

రిపబ్లిక్ డే శుభాకాంక్షలు



గణతంత్ర దినోత్సవం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.

-డా॥ గిరీష్ కుమార్ సంఘీ
'వార్త' ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

## గణతంత్ర రాజ్యంలో అద్భుత ప్రగతి

### రాష్ట్రపతి ద్రౌపదిముర్ము



**న్యూఢిల్లీ, జనవరి 25:** ఒకప్పుడు పేదరికం, నిరక్షరాస్యత నిండిన దేశంగా పేరున్న భారత దేశం ఇప్పుడు ప్రపంచ వేదికపై ఆత్మవిశ్వాసం నిండిన దేశంగా పరివర్తన చెందిందని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము అన్నారు. భారత్ పరివర్తన వెనుక రాజ్యాంగ నిర్మాతల సమిష్టి కృషి ఉన్నదని ఆమె గుర్తు చేశారు. వారి మేధో మార్గదర్శనం లేక పోతే ఈ ప్రగతి సాధ్యమయ్యేది కాదన్నారు. 74వ గణతంత్ర వేడుకల సందర్భంగా ఆమె ≫11

## వికసించిన పద్మాలు

### 106 మందికి పద్మ అవార్డులు

ఆరుగురికి పద్మవిభూషణ్
9 మందికి పద్మభూషణ్
91 మందికి పద్మశ్రీ
తెలుగు రాష్ట్రాల నుంచి 12మందికి..



సంకురాత్రి చంద్రశేఖర్, చిన్న జీయర్, ఎంఎం కీరవాణి

**న్యూఢిల్లీ, జనవరి 25:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా పలు రంగాల్లో విశిష్ట కృషి చేసిన వారికి కేంద్ర ప్రభుత్వం పద్మ అవార్డులను ప్రకటించింది. ఈ ఏడాది మొత్తంగా 106 మందికి పద్మ అవార్డులను ప్రకటించింది. వారిలో ఆరుగురికి పద్మ విభూషణ్, 9మందికి పద్మభూషణ్, ≫11

## 17 రాష్ట్రపతి పతకాలు

**విజయవాడ,జనవరి25,ప్రభాతవార్త ప్రతినిధి:** రిపబ్లిక్‌డే సందర్భంగా ఏపీ పోలీసుకు రెండు రాష్ట్రపతి విశిష్ట సేవా అవార్డులతో పాటు,15 ప్రెసిడెంట్ పోలీసు మెడల్ మెరిటోరియస్ సర్వీస్ అవార్డులు దక్కాయి. తెలంగాణాకు రెండు ప్రెసిడెంట్ పోలీసు మెడల్ విశిష్ట సేవా అవార్డులు,13 ప్రెసిడెంట్ పోలీసు మెడల్ మెరిటోరియస్ సర్వీస్ అవార్డులను కేంద్రం ప్రకటించింది. ఇక తెలంగాణా రాష్ట్రానికి 15 విశిష్ట పోలీసు పతకాలు దక్కాయి, అందులో రెండు విశిష్ట సేవా పతకాలు లభించాయి. ఆంధ్ర ప్రదేశ్ నుంచి అదనపు డీజీ అతుల్ సింగ్, 6వ బెటాలియన్ రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ సంగం వెంకటరావు,తెలంగాణ నుంచి అదనపు డీజీ అనిల్ కుమార్, 12వ బెటాలియన్ అదనపు కమాండెంట్ బృంగి రామకృష్ణ రాష్ట్రపతి పతకాలు అందజేసారు.

# జిల్లా కేంద్రాల్లో వెటర్నరీ క్లినిక్కులు



బుధవారం సంచార పశువైద్యశాలలను జెండా ఊపి ప్రారంభిస్తున్న సీఎం జగన్

విజయవాడ, పులివెందులల్లో పశు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్
రూ.20.69 కోట్లతో సంచార పశు వైద్యశాలలు: సీఎం జగన్

**విజయవాడ,జనవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి కీలకమైన వ్యవసాయ అనుబంధరంగం పాడి పరిశ్రమని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. ఈ పరిశ్రమను దేశంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దే క్రమంలో పశు సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు వివరించారు. విజయవాడ,పులివెందులల్లో రెండు పశు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌ను అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. రాష్ట్రంలో ప్రతి జిల్లా కేంద్రంలో ఆధునీక వైద్యసదుపాయాలతో వెటర్నరీ ఆస్పత్రులు అందుబాటులోకి వస్తాయన్నారు. పశువులకు మంచి ఆరోగ్య వసతులను కల్పించే క్రమంలో ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా రూ.20.69 కోట్లతో సంచార పశువైద్యశాలలను ఏర్పాటు చేసామన్నారు. ఇప్పటి వరకు తొలివిడుతలో రూ.129.07 కోట్ల వ్యయంతో 175 పశుసంచారవైద్యశాలలు(అంబులెన్స్‌లు) అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. తద్వారా 1,81,791 పశువులను ప్రాణాపాయం నుంచి రక్షించి 1,26,559 పశుపోషకులకు లబ్ది కల్పించామన్నారు. బుధవారం సీఎం జగన్ తన మజిలీ కార్యాలయం నుంచి పశుసంవర్ధకశాఖ మంత్రి డాక్టర్ సిదిరి అప్పలరాజు, వ్యవసాయ మిషన్ ఉపాధ్యక్షుడు నాగిరెడ్డితో కలిసి నీలిరంగుజెండాను ఊపి165 సంచార పశువైద్యశాలలను ప్రారంభించారు. అవి ఆ వెంటనే తమ నిర్దేశిత జిల్లాలకు బయలు దేరాయి. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని రీతిలో పశుసంచార వైద్యశాలలు మన రాష్ట్రంలో ఉన్నాయన్నారు. అనారోగ్యానికి గురైన పాడిపశువులకు వాటి రైతుల ఇంటి వద్దకే సంచార వైద్యశాలలు వచ్చి వైద్యసేవలు అందిస్తాయన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి రెండు చొప్పున పశు అంబులెన్స్‌లు అందుబాటులో ఉంటాయన్నారు. రెండవ దశలో పశు అంబులెన్స్‌ల కోసం రూ.111.62 కోట్లు వ్యయం చేసారన్నారు. అనారోగ్యం, ప్రమాదానికి లోనైన ఇబ్బంది పడుతున్న పశువులకు వెటర్నరీ ఆస్పత్రికి తీసుకుని వెళ్ళే సమయానికికే ఈ సంచార వైద్యశాలల్లో ప్రాథమిక వైద్యం అందుతుందన్నారు. ఒక పశువైద్యుడు, వెటర్నరీ డిప్లొమో చేసిన సహాయకుడు. అవసరమై సేవా సహాయం అందించే వాహన చోదకుడు ఉంటారన్నారు. 20 రకాల పేడ సంబంధిత పరీక్షలు,15 రకాల రక్తపరీక్షలు చేసేందుకు సూక్ష్మదర్శినితో కూడిన చిన్నప్రయోగశాల ఈ ≫11



బుధవారం హైదరాబాద్‌లో తల్లిదండ్రులకు ప్రణమిల్లి యాత్రకు బయలు దేరుతున్న లోకేష్

## తల్లిదండ్రులకు ప్రణమిల్లి యాత్రకు లోకేష్

తిలకం దిద్ది హారతి ఇచ్చిన బ్రాహ్మణి
ఆశీస్సులు అందజేసిన బాలకృష్ణ కుటుంబ సభ్యులు
జూబ్లీహిల్స్ నివాసం నుంచి ఎన్టీఆర్ ఘాట్‌కు వరకు బైక్ ర్యాలీ

11

## ఎస్సీ, ఎస్టీలకు సంపూర్ణ సాధికారత

నిలిచిపోయిన ప్రతిపథకాన్ని పునరుద్ధరిస్తాం
సబ్‌ప్లాన్ అమలుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్
రాష్ట్రస్థాయి సదస్సులో జనసేన అధినేత పవన్‌కల్యాణ్

**గుంటూరు, జనవరి 25, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎస్సీ, ఎస్టీల సర్వతోముఖాభివృద్ధికి ప్రత్యేకంగా ఉపప్రణాళిక చట్టం తీసుకొచ్చి అందరికీ మార్గదర్శకంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నిలిచిందని, పదేళ్ల తర్వాత ఆ చట్టాన్ని నిర్వీర్యం చేసి, ఆ చట్టం ముఖ్యోద్దేశ్యాన్ని నీరుగార్చారని మాట్లాడుకోవాల్సి రావటం దురదృష్టకరమని ఎస్సీ,ఎస్టీ వర్గాల మేధవులు, జనసేన నేతలు పేర్కొన్నారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం జరిగిన ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ అమలుపై వైకాపా సర్కారు వివక్ష అంశంపై రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పలువురు వక్తలు మాట్లాడారు. ఎస్సీ కార్పొరేషన్‌ను పరిపుష్టం చేయటం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్ప, ఆయా వర్గాలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ముందడుగు వేస్తామని ఈ చర్చ సందర్భంగా స్పష్టం చేశారు. గిరిజనుల సంక్షేమ, అభ్యున్నతికి ప్రణాళికాబద్ధమైన కార్యక్రమాలు చేపట్టటంతోపాటు ఐటిడిఏలకు పూర్వవైభవం తీసుకురావటాన్ని బాధ్యతగా తీసుకుంటామన్నారు. ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ అమలు కాలపరిమితిని మరో పదేళ్లపెంచుతామని రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురావటం ఒక కంటితుడుపు చర్యగానే ఈ సమావేశం భావిస్తోందని పేర్కొన్నారు. సమగ్ర ప్రణాళిక తయారీ,నిధుల కేటాయింపు వినియోగంపై దృష్టిసారించి నిర్దిష్టమైన కార్యాచరణతో పూర్తిస్థాయి ప్రత్యేక నిధి చట్టంగా రూపొందించాలని జనసేన పార్టీ ఎస్సీ, ఎస్టీ పక్షాన తీర్మానిస్తున్నట్టు పేర్కొన్నారు.

జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ, ఎన్ని గొప్ప చట్టాలు, సంస్కరణలు తీసుకొచ్చినా,ఆచరణలో పెట్టే వ్యక్తికి హృదయం లేనపుడు ఎన్ని చట్టాలు చేసినా వృదాయేఅని అన్నారు. దాదాపు 22 శాతం ఉన్న ఎస్సీ,ఎస్టీ సామాజిక వర్గాలు ఇప్పటికే నిధులు కోస ందేహి అంటూ అడుక్కోవటం బాధాకరమని అన్నారు. అణగారిన వర్గాలు ఆశించే స్థాయి నుంచి శాసించేస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.. జనసేనపార్టీ అధికారం లోకివస్తే ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టంలో ఉన్న లోపాలను సవరించి సబ్‌ప్లాన్‌నిధులను దళిత, గిరిజనుల సంక్షేమానికి, అభ్యున్నతిఆకి ఖర్చుచేస్తామని హామీ ఇచ్చారు. గతంలో విదేశాలకు వెళ్లినపుడు తెల్లతోలు లేని కారణంగా వివక్షతకు గురయ్యానని, విమానంలో నీళ్ల ఇవ్వమని అడిగినా ఒక బ్రిటీష్ మహిళపట్టించుకోలేదని అన్నారు.. పైలట్‌ను పిలిచి మందలించటంతో ఆమె క్షమాపణ చెప్పిందన్నారు. మరో భారతీయ ప్రయాణికులకు ఇలాంటి పరిస్థితి రానివ్వకూడదని ఆ రోజు నేను ఆలా చేయాల్సి వచ్చిందన్నారు.




**పారదర్శకంగా అమలు చేస్తాం**

జగన్‌రెడ్డి జైలుకు వెళితే ఆయన కోసం ప్రార్థనలు, ఉపవాసదీక్షలు చేశారని, మీకుటుంబంలో వ్యక్తిగా భావించి మీరు అంతచేస్తే ఆయన అండగా నిలబడకపోగా ఎస్సీ, ఎస్టీలపైనే అట్రాసిటీ కేసులు పెట్టారని అన్నారు. ఎంతసేపు, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ అమలు చేయాలనే కోణంలోనే మన పోరాటం ఉంది తప్ప, అధికారానికి చేరువవ్వాలనే ఆలోచన లేదని పవన్‌కల్యాణ్ నృష్టంచేశారు. ఆకోణంలో ఆలోచించనంత కాలం మన పరిస్థితుల్లో మార్పు రాదని అన్నారు. జనసే అధికారంలోకి వస్తే అద్భుతాలు చేస్తామని చెప్పం కానీ, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను పారదర్శకవంగా అమలు చేస్తామన్నారు. చట్టంలో లోపాలను సవరించి నిధులు దారి మళ్లకుండా చూస్తామన్నారు. కృష్ణాజిల్లాకు ఎన్టీఆర్‌పేరు పెట్టినపుడు, కోనసీమ జిల్లాకు అంబేద్కర్‌గారి పేరు పెట్టం తప్పు అన్పించలేదు కానీ పెట్టి నాయకుల ఉద్దేశ్యం కులాల మధ్య చిచ్చుపెట్టి పబ్బం గడుపుకోవాలని చూడటమే అన్నారు. వారిపాచికలు పారకుండా సంయమనం పాటించానని అన్నారు. శాసనసభలోఎంతోమందిఎస్సీ,ఎస్టీ వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు ఉన్నారని, నిధుల మళ్లింపుపై ఒక్కరూ కూడ బలంగా మాట్లాడరని అన్నారు..

**ప్రభుత్వ వృధా ఖర్చులు రూ.21,500 కోట్లు:** దామాషాపద్ధతిలో బడ్జెట్ కేటాయింపులు ఉండాలని, మేం ఎంతో మాకు అంత..రాష్ట్రంలో ≫11



పి.వెంకటజ్యోతిర్మయి, వి.గోపాలకృష్ణ

## హైకోర్టుకు కొత్తగా ఇద్దరు జడ్జిలు

**విజయవాడ,జనవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టుకు ఇద్దరు కొత్త న్యాయమూర్తులు నియమితులయ్యారు. ప్రస్తుతం న్యాయాధికారులుగా పనిచేస్తున్న పి.వెంకట జ్యోతిర్మయి, వి.గోపాల కృష్ణారావులకు హైకోర్టు న్యాయమూర్తులుగా పదోన్నతి కల్పించాలని భారత అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలో సమావేశమైన కొలిజియం నిర్ణయం తీసుకుంది. వారిని న్యాయమూర్తులుగా నియమించాలని కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు కొలిజీయం సిఫార్సు చేసింది. ఈ ప్రతిపాదనను పరిశీలించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇద్దరు న్యాయమూర్తుల నియామకానికి ఆమోదం తెలిపారు. ఇందుకు సంబంధించిన న్యాయశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. త్వరలో వీరితో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత కుమార్ మిశ్రా ప్రమాణ స్వీకారం చేయిస్తారు. 37మంది న్యాయమూర్తులు ఉండాల్సిన ఏపీ హైకోర్టులో జనవరి1వ తేదీ నాటికి 30 మంది సేవలందిస్తున్నారు. ఖాళీగా ఉన్న ఏడు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ ఇద్దరి నియామకానికి కేంద్రం ఆమోదముద్ర వేయడం ≫11



మృతిచెందిన మణికంఠ(ఫైల్)

## సెల్ఫీ మోజులో పాము కాటుకు బలి

**కందుకూరు(నెల్లూరు), జనవరి25,ప్రభాతవార్త:** సెల్ఫీ మోజులో పాముతో పరాచకాలు ఆడుతూ ఓ యువకుడు పాముకాటుకు బలైయ్యాడు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కందుకూరులో బుధవారం ఈ సంఘటన చోటుచేసుకుంది. పామును మెడలో వేసుకొని శివుడిలా ఫోజులు ఇచ్చే ప్రయత్నంలో ఆ యువకుడు ప్రాణాలు పోగొట్టుకున్నాడు. ప్రత్యక్ష సాక్షుల కతనం మేరకు ప్రకాశం జిల్లా తాళ్లూరుకు చెందిన మణికంఠ రెడ్డి కందుకూరు పట్టణంలోని కోవూరు రోడ్డులో ఓ జ్యూస్ షాపు నిర్వహిస్తున్నారు. ఆయనకు సెల్‌ఫోన్లో సెల్ఫీలు తీసుకునే ఆనవాయితీ ఉంది. 22ఏళ్ల ఆ యువకుడు తన షాపు ముందుకు ఓ పాములుఆడించే వ్యక్తి వచ్చారు. ≫11

## పారిశ్రామికవేత్తలే బ్రాండ్ అంబాసిడర్లు

### రాష్ట్ర భవిష్యత్తుని మార్చే గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సదస్సు: మంత్రి గుడివాడ అమర్నాథ్



బుధవారం గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సదస్సుపై చర్చిస్తున్న మంత్రి అమర్నాథ్

**విశాఖపట్నం, జనవరి 25, ప్రభాతవార్త:** జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత తొలిసారి అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సు రాష్ట్ర భవిష్యత్తును మారుస్తుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ అన్నారు మార్చి మూడు నాలుగు తేదీలలో విశాఖలో జరగనున్న గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సు ఏర్పాట్లను మంత్రి అమర్నాధ్ పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కరికాల వల్లవన్ పరిశ్రమల శాఖ డైరెక్టర్ సృజన జాయింట్ కలెక్టర్ విశ్వనాధన్, నగర పోలీస్ కమిషనర్ శ్రీకాంత్ తదితరులు బుధవారం పరిశీలించారు. ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్ లో గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సు ప్రధాన వేదికను ఏర్పాటు చేయనున్నారు. అదేవిధంగా బీచ్ రోడ్డులో ఎంజీఆర్ పార్క్‌లో సదస్సుకు వచ్చే అతిధులకు డిన్నర్ ఏర్పాటు చేయాలన్న ఆలోచనతో ఆ ప్రాంతాన్ని కూడా వీరు పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ లో జిల్లా స్థాయి అదికారులతో సమావేశమమై సదస్సు నిర్వహణకు చేపట్టాల్సిన చర్యలు గురించి చర్చించాల్సిన చర్యల గురించి చర్చించారు. ఆ తర్వాత విశాఖ జిల్లాతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన పారిశ్రామికవేత్తలతో మంత్రి అమర్నాధ్ కరికాల వల్లవన్ సమావేశమై గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సును ఏ విధంగా విజయవంతం చేయాలన్నా విషయమై వారికి వివరించారు. ఈసందర్భంగా పలువురు పారిశ్రామిక వేత్తల నుంచి వీరు సలహాలు,సూచనలు కూడా తీసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అమర్నాధ్ మాట్లాడుతూ కోవిడ్ కారణంగా గత రెండేళ్లుగా ఇన్వెస్ట్మెంట్ సదస్సులు నిర్వహించలేకపోయామని గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సు ద్వారా రాష్ట్రంలో ఉన్న వనరులు మానవ వనరులను ప్రపంచ పారిశ్రామికవేత్తలకు చూపించాలన్నది ప్రదానోద్దేశం ≫11



పులివెందులకు వచ్చిన సీబీఐ అధికారులు

## ఎంపి అవినాష్ రెడ్డికి మరోసారి సిబిఐ నోటీసులు

**పులివెందుల, జనవరి 25, ప్రభాతవార్త :** దివంగత మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసుకు సంబంధించి బుధవారం పులివెందులలోని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి సీబీఐ అధికారులు మరోసారి నోటీసులు జారీ చేశారు. ఈనెల 28న విచారణకు హాజరు కావాలని సీబీఐ అధికారులు నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. ఈ కేసుకు సంబంధించి సోమవారం సీబీఐ అధికారులు ఎంపీ నివాసం చేరుకుని మంగళవారం 23న హైదరాబాదులోని సీబీఐ కోర్టు నందు, 24న ≫11

మనుషులు తమ తండ్రి మరణాన్ని మరచిపోయినంత తేలికగా తమ వారసత్వపు ఆస్తి కోల్పోవడాన్ని మరచిపోలేరు.

-మాకియవెల్లి

# అసమానతల్లో ప్రజారోగ్యం!

జనారోగ్యమే జాతిమహాభాగ్యం. దేశ ప్రజలను పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చించారు. వెచ్చిస్తూనే ఉన్నారు. అటు కేంద్రప్రభుత్వం కానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు కానీ లెక్కలేనన్ని పథకాలు ప్రవేశపెట్టాయి. మన రాజ్యాంగ నిర్మాతలు కూడా ఆరోగ్యం విషయంలో పాలకులు తీసుకోవాల్సిన చర్యలగూర్చి రాజ్యాంగంలో పొందుపరిచారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటి పోయినా నేటికీ దేశ ప్రజలందరికి కనీస ఆరోగ్య వసతులు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ఇప్పటికీ స్వతంత్ర భారతావనిలో కనీస వైద్యసదుపాయాలు సకాలంలో అందక ప్రాణాలు కోల్పోతున్న అభాగ్యులు ఎందరోఉన్నారు. ఎప్పటికప్పుడు పాలకులు వైద్యసదుపాయాల గూర్చి హామీలమీద హామీలిస్తున్నా ఆస్పత్రులను నెలకొల్పి డాక్టర్లను సిబ్బందిని నియమిస్తున్నా ఆశించినమేరకు ప్రయోజనం చేకూరడం లేదు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగంలోని వైద్యం ప్రజలకు అంత దగ్గర కాలేకపోతున్నది. మరొకపక్క ప్రైవేట్‌రంగం విజృంభించిపోతున్నది. ఫలితంగా ప్రజారోగ్యం అసమానతల ఊబిలో దిగబడిపోతున్నదనే చెప్పొచ్చు. ఇక ప్రజారోగ్యంపై రోగాల దాడుల పరంపర కొనసాగుతూనే ఉంది. అయితే కొన్ని వ్యాధులను కొందరు వ్యక్తులు తమకుతాముగా తెచ్చుకొని సమాజంపైకి వదులుతుంటే మరికొన్ని ప్రకృతి విసురుతున్నవిగా చెప్పొచ్చు.అవన్నీ కలిసి ప్రజారోగ్యాన్ని కోలుకోకుండా చేస్తున్నాయి. ఇందులో కొన్నివ్యాధులను నియంత్రించడం డాక్టర్లకు సాధ్యం కావడం లేదు. ఎంతో ఆధునిక విజ్ఞానం సముపార్జించుకున్నామని విర్రవీగే మానవ జాతిపై ప్రకృతి విసురుతున్న సవాల్‌కు వారూవీరు అని తేడాలేకుండా అందరూ బలైపోతున్నారు. ఆ శక్తిముందు మానవుడు ఎప్పుడూ తలదించుకోవాలనే వాస్తవాన్ని చాటుతూ వ్యాధులు ప్రబలిపోతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా కొత్త కొత్త వ్యాధులు వస్తూనే ఉన్నాయి. కోట్లాదిమంది రోగపీడితులు అవుతున్నారు. లక్షలాది మంది ప్రాణాలు వదులుతున్నారు. మొన్నటివరకు ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా భారత్‌లో కాస్త శాంతించినా ఆ ప్రభావం నుంచి ఇంకా లక్షలాది మంది కోలుకోలేదనే చెప్పొచ్చు. చైనాలో మళ్లీ విజృంభించిందనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. భారత ప్రభుత్వం కూడా అప్రమత్తమైంది. అయితే ఇలాంటి విపత్తులను ఎదుర్కొనే విషయంలో భారత్ విఫలమవుతుందనే చెప్పొచ్చు. మొన్నటి కరోనా మూడు దశల్లో కూడా సమర్థవంతంగా ఎదుర్కొనలేకపోయారు. అందుకు కారణం ప్రధానంగా మౌలిక వసతుల కొరత కొట్టొచ్చినట్టు వెలుగుచూసింది. ప్రాణవాయువు లాంటివి కొరత ఏర్పడి అనేక మంది ప్రాణాలు కోల్పోయారంటే వ్యవస్థలో ఎంత డొల్లతనం ఉందో అర్థమవుతున్నది. ముందస్తు ప్రణాళిక లేకపోవడం, అవసరం మేరకు నిధులు కేటాయించకపోవడం వీటన్నింటిని మించి డాక్టర్లు, సిబ్బంది కొరత ప్రజారోగ్యాన్ని విలవిల్లాడిస్తున్నాయి. ఈ పరిస్థితులను అధిగమించేందుకు ఇప్పటికే సమగ్రమైన, సమర్థవంతమైన చర్యలు తీసుకోలేకపోతున్నారు. ప్రజారోగ్యసంరక్షణ వ్యవస్థ ఎంతబలహీనంగా ఉందో మొన్నటి కరోనా సమయంలో బయటపడింది. ఆస్ట్రేలియా, బ్రిటిష్ వంటి దేశాల్లో ప్రజారోగ్యసంరక్షణ భారమంతా ఆ ప్రభుత్వాలే భరిస్తున్నాయి. ఇక జపాన్, చైనా వంటి దేశాలు ప్రైవేట్ బీమా సంస్థలపై ఆధారపడి ఉన్నాయి. భారత్‌లో స్వాతంత్ర్యానంతరం ప్రజారోగ్యానికి సంబంధించి మూడు జాతీయ విధానపత్రాలు బయటకువచ్చాయి. మొదటిది 1983, రెండోది 2002, మూడోది 2017లో ప్రకటించారు. ఈ విధానాల వల్ల కొంతప్రయోజనం చేకూరిందనే చెప్పొచ్చు. ప్రభుత్వరంగంలో ఎన్నో వైద్యవిద్యాసంస్థలకు శ్రీకారం చుట్టారు. దేశంలో అత్యున్నత వైద్య సేవలు అందిస్తున్న సంస్థలుగా పేరుగడించిన ఎయిమ్స్ లాంటివి అలా వెలుగులోకి వచ్చినవే.కానీ నాలుగు దశాబ్దాల కాలంగా ఈ క్రియాశీలక బాధ్యతను పాలకులు విస్మరించారనే చెప్పొచ్చు. లాభార్జనే ధ్యేయంగా నడిచే ప్రైవేట్ వైద్యసంస్థలకు ఈ బాధ్యతను ధారాదత్తం చేశారు.దీంతో ప్రైవేట్ రంగంలో వైద్యం ఒక వ్యాపారంగా రూపాంతరం చెందింది. గత రెండు, మూడు దశాబ్దాలుగా ఊహించని రీతిలో ప్రైవేట్‌రంగంలో విద్యావ్యాపారం పెరిగిపోయింది. సామాన్యులకు అందుకోలేనంతగా ప్రైవేట్ వైద్యం చేరుకున్నదనే చెప్పొచ్చు. భారత్‌లో ఆరోగ్యసంరక్షణ మీద ప్రభుత్వ వ్యయం స్థూలదేశీయోత్పత్తిలో (జీడీపీ) కేవలం 1.3శాతమే. గ్రామాల్లో 14.1శాతం, పట్టణాల్లో 19శాతం మాత్రమే ఏదోఒక ఆరోగ్యబీమా సదుపాయం ఉందని జాతీయ సర్వే కార్యాలయం నిగ్గుతేల్చింది. నాలుగేళ్ల క్రితం అధికారిక లెక్కల ప్రకారమే ప్రజలు తమ వైద్యం ఖర్చులో 63శాతాన్ని సొంతంగానే భరిస్తున్నారు. ఇతర దేశాలతో పోలిస్తే ఈ వ్యయం జపాన్, న్యూజిలాండ్‌లలో 13శాతం,ఆస్ట్రేలియాలో 18శాతం, అమెరికాలో 11శాతం మించడం లేదని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రమాణాల మేరకు జనాభాలో ప్రతి వెయ్యి మందికి ఒక వైద్యుడుఉండాలి. భారత్‌లో పదహారు వందల యాభైఐదు మందికి ఒక వైద్యుడు ఉన్నట్లు లెక్కలు తెలుతున్నాయి. సిబ్బంది కొరత కూడా తీవ్రంగానే ఉంది.ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా భారత్‌లో వైద్యరంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి. దేశంలోని మధ్య, దిగువతరగతి వర్గాల ప్రజలను వ్యాధుల నుంచి తద్వారా పేదరికం నుంచి కాపాడగలిగినవారవుతారు.

# దేశ సార్వభౌమత్వ పరిరక్షణ సమిష్టి బాధ్యత

**ప్రజాస్వామ్యం పరిహాసప్రాయంగా మారితే ఆ తప్పు రాజ్యాంగానిదా? ప్రజలదా? పాలకులదా? ఎవరిది? రాజ్యాంగం వలన ఏర్పడిన వ్యవస్థలు విధ్వంసమైతే ప్రజాస్వామ్య మనుగడ సాగించలేదు. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు.ప్రజలనిర్ణయమే శిరోధార్యం. ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలంటే మనకోసం మనం రూపొందించు కున్న నియమాలను పాటించాలి. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగంలో సవరణలు అవసరమే. మెజారిటీ, మైనారిటీ అనే బేధం లేకుండా అందరికీ రాజ్యాంగ పరిధిలో సమాన హక్కులు, అవకాశాలు లభించాలి. భారత గణతంత్ర దినోత్సవం భారతీయ పౌరుల్లో దేశం పట్ల దేశభక్తి భావాన్ని కలిగించాలి. దేశం పట్ల తమ బాధ్యతను గుర్తు చేయాలి.**



సుంకవల్లి సత్తిరాజు

భిన్న వైరుధ్యాలు గల భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం ప్రదర్శించి, సమైక్యతావాదంతో సార్వభౌమత్వ పరిరక్షణకు కట్టుబడి సౌభ్రాతృత్వంతో మెలగడం ప్రపంచానికి ఆదర్శణీయం. ఇలాంటి ఏకత్వం మరే దేశంలోనూ లేదు. అనేకమైన చట్టబద్ధమైన వ్యవస్థలు, అనాదిగా భారతీయ సమాజంలో వేళ్లానుకున్న విలువలు, భారతీయులను సమైక్యంగా ఉంచగలుగుతున్నాయి. విలువలతో వికసించిన దేశం, విద్యలతో విరాజిల్లిన దేశం, ఆదర్శాలతో అలరించిన దేశం, సిరులతో తులతూగిన దేశం భారతదేశం. ఇది కాదనలేని సత్యం. ఇది ఒక కర్మభూమి, ధర్మభూమి. మహోన్నతమైన ఆదర్శాలను మేళవించుకుని, విశిష్టమైన సిద్ధాంతాలను రంగరించుకుని, త్యాగాల పునాదులపై నిర్మితమైన సుందరమైన భారతావనిలో కోట్లాదిమంది భారతీయులు ప్రజాస్వామ్య ఛత్రం కింద పదిలంగా మనగలగడం ఒకవరం. పరాయి పాలకుల దుర్నీతికి బలై, శతాబ్దాల పరపీడన లోమగ్గి, స్వతంత్ర భావాలతో, స్వేచ్ఛా విహంగాల్లా జీవించాలని తపించి, ఎన్నో అవమానాలను భరించి,అలుపెరగని పోరాటాలతో, వెన్ను చూపని ధైర్య స్థైర్యాలతో, ఎంతోమంది వీరుల రక్త తర్పణంతో పునీతమై, మొక్కవోని త్యాగాలతో, సుదీర్ఘ నిరీక్షణ అనంతరం ఎట్టకేలకు భరతధాత్రి తెల్లజాతి కరకు దాస్య శృంఖలాల నుండి విముక్తి పొంది, స్వేచ్ఛా గీతిక ఆలపించింది. మనదేశాన్ని మనం పాలించుకోవడం చేతకాదని ఎద్దేవా చేసిన తెల్లదొరల అవహేళనల నుండి రగిలిన పౌరుషాగ్ని దేశ పాలన ఎలా సాగాలో భారతీయ మేధావుల మస్తిష్కాలను తీవ్రమైన ఆలోచనలకు ప్రేరేపించింది. ఒక మార్గాన్ని చూపించింది. తీవ్రమైన మేధోమథనం, రాజనీతిజ్ఞుల పట్టుదల కారణంగా రాజ్యాంగ సభ ఏర్పడింది.మన కోసం మనల్ని మనం పాలించుకోవడం కోసం,దేశ సమగ్రత, సమైక్యత, సార్వభౌమత్వ పరిరక్షణకోసం పటిష్టమైన నియమ నిబంధనలతో కూడిన ఒక బృహత్తరమైన కార్యాచరణకు రూపకల్పన జరిగింది. దివ్యమైన దేశం కోసం భవ్యమైన రూపం ఏర్పడింది. అదే కోటాను కోట్లమంది ఆశలకు, ఆశయాలకు ప్రతిరూపం. అదే భారత రాజ్యాంగం. ప్రజల కోసం,ప్రజాశ్రేయస్సు కోసం,దేశ ప్రగతికోసం, దేశ పరిరక్షణ కోసం అనేక వ్యవస్థలు పురుడుపోసుకున్నాయి. ఇవన్నీ రాజ్యాంగ పరిధిలో పనిచేసే యంత్రాంగాలు. ఒక కుటుంబం సక్రమంగా నడవాలంటే ఆ కుటుంబానికి ఒక పెద్ద అవసరం. కుటుంబ శ్రేయస్సు కోసం కొన్ని నియమాలు అవసరం. ఒక దేశాన్ని నడిపించడానికి ఎంతటి బృహత్తరమైన యంత్రాంగం అవసరమో వేరే చెప్పనక్కర్లేదు. భిన్న సంస్కృతులతో, విభిన్నమైన భౌగోళిక వ్యత్యాసాలతో, భిన్నమైన భాషలతో, పలు మతాలతో, కూడిన సువిశాలమైన దేశాన్ని కాపాడడం కోసం ఒక మార్గ నిర్దేశకత్వం అవసరం. అలాంటి అవసరమే భారత రాజ్యాంగ రచనకు దారితీసింది. ప్రజాజీవితం సజావుగా సాగడానికి, ప్రజాస్వామ్యవ్యవస్థలో ప్రభుత్వాలు చట్టబద్ధంగా వ్యవహరించడానికి పటిష్టమైన ఏర్పాటుజరిగింది. అనేక నియమ నిబంధనలతో కూడిన ఒక పటిష్టమైన ఏర్పాటు రాజ్యాంగ రూపంలో ఏర్పడింది.మనం నిర్దేశించుకున్న నియమనిబంధనలను మనమే పాటించకపోతే మందలించి,శిక్షించి దారిలో పెట్టడానికి ఏర్పడిన చట్టబద్ధమైన వ్యవస్థలు రాజ్యాంగపరిరక్షణ బాధ్యతలు స్వీకరిస్తాయి. జనాభాపరంగా ప్రపంచంలో భారతదేశం అతిపెద్దదేశాల్లో ఒకటి. ఎన్నో రకాల వైరుధ్యాలు అగుపించే సువిశాలమైన భారతదేశాన్ని సమైక్యంగా ఉంచుతూ, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు నెలకొల్పబడిన రాజ్యాంగ పరిషత్ ముఖ్యఉద్దేశ్యం భారతదేశానికొక పటిష్టమైన రాజ్యాంగాన్ని రూపొందించడమే.రాజ్యాంగ పరిషత్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ స్వాతంత్ర్యానికి పూర్వంనుంచే పురుడుపోసుకుంది. దేశాన్ని పాలించడానికి ఒకపటిష్టమైన రాజ్యాంగం అవసరమని ఎంతోమంది మేధావులు సూచించిన ఫలితంగానే 1946 డిసెంబరు 6వ తేదీన రాజ్యాంగ సభ ఏర్పడింది. రాజ్యాంగ రచన కోసం ఎంతోమంది ప్రముఖులు అవిశ్రాంతంగా కృషిచేశారు.





నేడు గణతంత్ర దినోత్సవం

వీరిలో అంబేద్కర్‌పాత్ర అత్యంత కీలకమైనది. బ్రిటన్, అమెరికా, రష్యా, కెనడా,ఐర్లాండ్, జర్మనీలాంటి సుమారు 60 దేశాలకుపైగా రాజ్యాంగాలను పరిశీలించి, తీవ్ర కసరత్తు జరిపిన రాజ్యాంగసభ ఆయా దేశాల రాజ్యాంగాలలోని కొన్ని ముఖ్యమైన అంశాలను మన రాజ్యాంగంలో చేర్చడం జరిగింది. భారత ప్రజల విశాల ప్రయోజనాల కోసం జరిగిన సుదీర్ఘ కసరత్తు ఫలితమే భారత రాజ్యాంగ ఆవిర్భావం. 1947 ఆగస్టు 15వ తేదీన భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించింది.స్వాతంత్ర్యానంతరం ఎన్నో కుల, మత, ప్రాంత, భాష,సంస్కృతులకు సంబంధించి భిన్నవాదనలు, విభిన్న వైరుధ్యాలు గల భారతదేశాన్ని ఏకతాటిపై నడిపించడానికి ఒక శక్తివంతమైన రాజ్యాంగం తయారు చేయబడింది. పలువురు భారతీయ మేధావులు సభ్యులుగా గల రాజ్యాంగ రచనలో కీలకపాత్ర వహించిన అంబేద్కర్‌చరిత్రలో సువర్ణాధ్యాయం లిఖించుకున్నాడు. ఆయన ఆలోచనలకు ప్రతిరూపమే భారత రాజ్యాంగం. 165 రోజుల సమావేశాల్లో విస్తృత మేధోమథనం జరిపి, రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజుల నిర్విరామకృషి తర్వాత, 114 రోజులు శ్రమించి, చేతిరాతతో 22అంగుళాల పొడవు, 11 అంగుళాల వెడల్పు కలిగిన అతిపెద్ద భారత లిఖిత రాజ్యాంగం 1949 నవంబర్ 26వ తేదీన ఆమోదం పొంది, 1950 జనవరి 26 నుండి అమల్లోకి వచ్చింది. సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా భారతదేశం ఆవిష్కరించబడింది. హిందీ, ఆంగ్లభాషల్లో రాయబడ్డ భారత రాజ్యాంగ లిఖిత ప్రతులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సురక్షితంగా ఉంచబడ్డాయి. భారత రాజ్యాంగంలో కార్యనిర్వాహక వ్యవస్థ, శాసన వ్యవస్థ, న్యాయవ్యవస్థ భారతదేశాన్ని ముందుకు నడిపించడానికి ఏర్పాటు చేయబడ్డ పటిష్టమైన యంత్రాంగాలు. ఇందులో ఏవ్యవస్థ పనిచేయకపోయినా ప్రజలకు తీరని అన్యాయం జరుగుతుంది. ప్రజాస్వామ్యమనుగడే ప్రశ్నార్థకమవుతుంది. భారత ప్రజాస్వామ్యమనుగడకు ఈ మూడువ్యవస్థలు మూడుస్తంభాల వంటివి. 'మీడియా' నాలుగోస్తంభం లాంటిది.భారత పౌరులకు రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులు ఇవ్వబడ్డాయి. దేశం పట్ల ప్రజలకున్న బాధ్యతలను గుర్తుచేసి, కార్యోన్ముఖులను చేయడానికి 1976 సంవత్సరంలో ప్రాథమికబాధ్యతలు కూడా ఇవ్వబడ్డాయి. భారతదేశంలోని పౌరులకు ద్వంద్వ పౌరసత్వంఉండదు.సమానత్వం, స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, మతస్వేచ్ఛ,దోపిడీకి వ్యతిరేకమైన హక్కులు, విద్యా, సాంస్కృతిక హక్కులు, రాజ్యాంగపరమైన పరిహారపు హక్కులతో పాటు, ప్రాథమికవిధులు కూడా పౌరులకు ఇవ్వబడ్డాయి. భారత దేశ సార్వభౌమత్వ పరిరక్షణకు, సమైక్యతకు పాటుపడాలని దేశ భద్రత విషయంలో ప్రతీఒక్కరూ తమవంతు బాధ్యతను విస్మరించరాదని, శాంతి, సామరస్యాలను కాపాడుతూ శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవాలని, భారతదేశానికి సిరిసంపదలైన నదులు, సరస్సులను కాపాడుతూ,వన్యప్రాణి సంరక్షణకు కృషి చేయాలని, పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి కర్తవ్యమని రాజ్యాంగం నిర్దేశిస్తుంది. జాతీయ పతాకాన్ని, జాతీయ గీతాన్ని గౌరవించడమంటే దేశాన్ని గౌరవించడమేనన్న భావన ప్రతీపౌరుని ప్రాథమిక విధి. మన రాజ్యాంగంప్రతీవిషయంలో దేశక్షేమాన్ని, ప్రజల బాగోగులను దృష్టిలో ఉంచుకొని పకడ్బందీగా చట్టబద్ధమైన వ్యవస్థలు రూపొందించినా, రాజ్యాంగాన్ని అమలుపరచడంలో విఫలమైతే ప్రజాస్వామ్యమే ప్రమాదంలో పడుతుంది. ఇప్పటికే మన రాజ్యాంగానికి ఎన్నో సవరణలు జరిగాయి.కాలానుగుణంగా సవరణలు తప్పని సరి.అయితే రాజకీయ కారణాలతో రాజ్యాంగ మౌలిక సూత్రాలకు విఘాతం కలిగించడం తగదు. కేంద్ర,రాష్ట్రాల మధ్య సంబంధాలు సజావుగా ఉండకపోతే ఫెడరల్ స్ఫూర్తి దెబ్బతింటుంది. ప్రజాస్వామ్య ప్రక్రియ పరిహాసప్రాయంగా మారుతుంది. ఎన్నికల్లో అంగబలం, అర్థబలంతోపాటు మద్యం ఏరులై ప్రవహించడం ప్రజాస్వామ్యాన్ని పరిహసించడమే.కుల,మత, ప్రాంతాలు, భాషా విబేధాలు ఓటర్లను శాసిస్తున్నాయి. ఇలాంటి అస్తవ్యస్త పరిస్థితులకు ఎన్నికల సంఘం అడ్డుకట్ట వేయాలి. అప్పుడే ప్రజాస్వామ్యం మనుగడసాగిస్తుంది. రాజ్యాంగం పరిరక్షించబడుతుంది. ప్రజాస్వామ్యం పరిహాసప్రాయంగా మారితే ఆ తప్పు రాజ్యాంగానిదా? ప్రజలదా? పాలకులదా? ఎవరిది? రాజ్యాంగం వలన ఏర్పడిన వ్యవస్థలు విధ్వంసమైతే ప్రజాస్వామ్య మనుగడ సాగించలేదు. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు.ప్రజలనిర్ణయమే శిరోధార్యం. ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలంటే మనకోసం మనం రూపొందించుకున్న నియమాలను పాటించాలి. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగంలో సవరణలు అవసరమే. మెజారిటీ, మైనారిటీ అనే బేధం లేకుండా అందరికీ రాజ్యాంగ పరిధిలో సమాన హక్కులు, అవకాశాలు లభించాలి. భారత గణతంత్ర దినోత్సవం భారతీయ పౌరుల్లో దేశం పట్ల దేశభక్తి భావాన్ని కలిగించాలి. దేశం పట్ల తమ బాధ్యతను గుర్తు చేయాలి. ●

దున్నేటప్పుడు దూడల్లోను, మేసేటప్పుడు ఎద్దుల్లోను అన్న లోకోక్తి మానవుల పట్ల అక్షరాలా నిజం.




యార్లగడ్డ రంగనాయకుల చౌదరి

ప్రపంచంలో ప్రతి మనిషీ ఏదో ఒక విధంగా పనికి వస్తాడు. ప్రతి జీవితానికి ఓ అర్థం, పరమార్థం విధిగా ఉంటాయి.



నథానియల్ హాథోర్న్

## ప్రజావాక్కు



### సమీక్షలు, ఆదేశాలతో సరి?

రోడ్లపై సమీక్షలో ముఖ్యమంత్రిగారు యధావిధిగా ఫిర్యాదు వచ్చిన 60రోజుల్లోమరమ్మత్తులు చేయమనిఆదేశాలు ఇచ్చారు. గత మూడున్నర సంవత్సరాలుగా ఇలా ఆదేశాలు ఇవ్వడం, పత్రికల్లో పతాక శీర్షికలతో వార్త రావడం ప్రజలు చదువుకుని తరించడం జరుగుతూనేఉన్నాయి.రోడ్ల మరమ్మత్తులు మాత్రం అరకొర చేసి చేతులు దులుపుకుంటున్నారు. గడపగడపకు వస్తున్న ఎమ్మెల్యేలనడిగితే ఎదురు కేసులు పెడుతున్నారు. పత్రికల్లోవస్తేవాటికీ వక్రభాష్యాలుచెబుతున్నారు. అధికారులను అడిగితే ప్రతిపాదనలు పంపించామంటారు. అసలు పరిస్థితి ఏమిటంటే బిల్లులు చెల్లించకపోవడంతో టెండర్లు పిలిచినా గుత్తేదారులు ముందుకు రావడంలేదు.నిధులన్నీ దారి మళ్లుతున్నాయి.ఎటుపోతున్నాయో కాగ్‌వారు అడిగినా చెప్పడం లేదు. ఈ ఆదేశాలు ఇవ్వడం చూస్తుంటే నా తప్పేమీ లేదన్నట్లుగా ఇస్తున్నారుకోవాలి. స్థూలంగా చెప్పాలంటే రోడ్ల మరమ్మత్తులు వినాయకుని పెళ్లి సామెతను గుర్తుకు తెస్తున్నాయి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### కాంపోనెంట్ నిధులకు చట్టబద్ధత

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ కంపోనెంట్ నిధుల వినియోగానికి చట్టబద్ధత పదేళ్లపాటు కల్పిస్తూ ఆర్డినెన్స్ తీసుకురావడం హర్షణీయం. ఉప ప్రణాళికా నిధులకు 2013లో కల్పించిన చట్టబద్ధత ముగిసినందున అత్యవసర ప్రాతిపదికన ఆర్డినెన్స్ తీసుకురావడం ద్వారాచట్టం నిర్వీర్యం కాకుండా జాగ్రత్త పడినట్లయింది.శాసనసభ సమావేశాల్లోఅందుకు తగిన చట్టాన్ని ప్రవేశపెట్టి,ఆమోదం పొందేవరకూ ఈఆర్డినెన్స్ అమలులో ఉంటుంది. కేంద్రం బడ్జెట్ కేటాయింపుల్లో ప్రణాళిక, ఉపప్రణాళిక తరహా విభజనలకు మంగళం పాడినప్పటి నుండి కంపోనెంట్ నిధులుగా వ్యవహరిస్తున్నారు. ఏపేరుతో వ్యవహరించినా బలహీనవర్గాలకు జనాభా దామాషా పద్ధతిలో కేటాయింపులుండాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### మధ్యాహ్నభోజన నాణ్యత పెరగాలి

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నభోజన పథకం అమల్లో పలు అవకతవకలు జరుగుతున్నట్లు విజిలెన్స్ తనిఖీల్లో వెల్లడయింది.భోజనం నాసిరకంగా ఉండటంతో చాలా మంది విద్యార్థులు ఇంటి నుంచి భోజనం తీసుకు వస్తున్నట్లు గుర్తించారు. సమస్యకు మరో కోణం ధరలు పెరిగినా ప్రభుత్వం నిర్వాహకులకు ఆమేరకు పెంచకపోవడం, బిల్లులు చెల్లించకపోవడం ప్రధాన కారణాలు.

-ఎన్.రామయ్య, కృష్ణాజిల్లా

### ప్రజాధనం దుర్వినియోగం

అధికారంలోకి వచ్చిన నాటినుంచి రాష్ట్రప్రభుత్వం లెక్కలేనంత మంది సలహాదారులను నియమించి వారికి కేబినెట్ హోదా, భారీ పారితోషికాలు చెల్లించడం జరుగుతున్నది. ఈ నియామకాలనున్యాయస్థానం తప్పుపట్టినా, ఇంకా నియమిస్తూనే ఉన్నారు. అసలు ఎంతమంది సలహాదారులను నియమించారో వారి విధులేమిటో పాలకులకే తెలియని పరిస్థితి! వారు సలహాలు ఇచ్చిందిలేదు. పాలకులు పాటించిందిలేదు. ఈవిధంగా ప్రజాధనందుర్వినియోగం చేయడం పాలకులకుతగదు. కొంతమంది సలహాదారులు రాజ్యాంగేతర శక్తులుగా ప్రతివిషయంలో ప్రత్యక్షంగా జోక్యంచేసుకుంటున్నారు. ఇది చాలాప్రమాదకర పోకడ. రాష్ట్ర గవర్నర్ ఈ విషయంలో ప్రేక్షకపాత్ర వహించడం వారి రాజ్యాంగ పరిరక్షణ బాధ్యత ఉల్లంఘననగానే భావించాలి. ఇప్పటికైనా ఆర్థికభారందృష్ట్యా ఈసలహాదారులందరినీతక్షణం తొలగించాలి.ప్రజలు అధికారంఇచ్చారుఅని నైతిక, రాజ్యాంగ నిబంధనలకువిరుద్ధంగా పాలించాలనుకుంటే భంగపాటు తప్పదు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### సరిహద్దుల్లో అప్రమత్తత అవసరం

చైనా, పాకిస్తాన్‌ల ఇటీవలి కవ్వింపుపోకడలను దృష్టిలో ఉంచుకొని సరిహద్దులలో మరింత నిఘానుఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయం. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఇటీవల పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ సమావేశంలో ప్రసంగిస్తూ ఏ సమయంలోనైనా దాడికి సిద్ధంగా ఉండాలని వారికి పిలుపు ఇచ్చారు. నిజానికి ఇప్పటివరకు ఏ దేశాధ్యక్షుడు కూడా ఇటువంటి బహిరంగ పిలుపు ఇవ్వలేదు. చైనా సైతం ఇప్పటివరకు పరోక్ష హెచ్చరికలు పంపినా తాజా ప్రకటన చూస్తుంటే ఈ కవ్వింపు ధోరణి తారాస్థాయికి చేరినట్లనిపిస్తోంది. భారత్‌ను వీలు చూసుకుని దెబ్బ కొట్టాలన్నది ఆయన ఆంతర్యం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఎపిలో కాంగ్రెస్ పుంజుకునేనా!

కొన్ని దశాబ్దాలపాటు ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్‌పార్టీ ఒక వెలుగు వెలిగింది. పటిష్ట పునాదులతో తిరుగులేని శక్తిలా ఉండేది.తెలుగుదేశం ఆవిర్భావంతో కాంగ్రెస్ పార్టీకి కష్టాలు మొదలయ్యాయి. ఓటములూ మొదలయ్యాయి. అయినా కూడాకాంగ్రెస్ పార్టీ తన పట్టును కోల్పోలేదు. ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి గట్టిపోటీనిస్తుండేది.అలాంటిది ఎపి శాసనసభలో ఆపార్టీకి ఇప్పుడు ప్రాతినిధ్యమే లేకుండాపోయింది. ఎప్పుడూ ఇలానే ఉంటుందని చెప్పలేం. ఎప్పుడు ఏమి జరుగుతుందో ఎవరికి తెలియదు.

-మిథునం, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అవినీతిని అంతమొందించలేరా?




పూసాల సత్యనారాయణ

అవినీతి అధికారులు భవనాలనే భోగి మంటలు పెడుతుంటే అగ్ని జ్వాలలు చెలరేగి అమాయకమైన మనుషులు సజీవ దహనం అవుతున్నారు. వరుస అగ్ని ప్రమాదాలతో భాగ్యనగరం చిగురుటాకులా వణికిపోతుంది. కూకట్‌పల్లిలో ఓ భవనం కుప్పకూలి ఇద్దరు కార్మికులు శిథిలాల కిందపడి అక్కడికక్కడే మృతి చెందారు. భవన స్లాబ్ నిర్మాణ సమయంలో సెంట్రింగు పనులు సరిగా చేయకపోవడం నాణ్యత డొల్లతనం వలన ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. కట్టిన అక్రమ నిర్మాణాలు అధికారులు ముందుగానే అడ్డుకొని ఉంటే ప్రాణాలు గాలిలో కలిసేవి కావు కదా. ఇటువంటివి పునరావృతం కాకూడదని ఉన్నతాధికారులు ఆదేశించి రెండు వారాలు తిరుగకముందే సికింద్రాబాద్‌లోని డెక్కన్ స్టోర్స్ దుకాణంలో షార్ట్ సర్క్యూట్‌తో భగ్గుమన్న మంటలతో బిల్డింగ్ దగ్ధమైంది. దట్టమైన పొగతో స్థానికులు ఉక్కిరిబిక్కిరిఅయ్యారు. ఇద్దరి వ్యక్తుల ఆచూకీ కూడా తెలియరావడం లేదు. ఇళ్ల మధ్య గోదాములకు, పరిశ్రమలకు, నిబంధనలకు విరుద్ధంగా అనుమతి ఇచ్చింది ఎవరు? అవినీతి అధికారులు కాదా! అగ్నికి ఆజ్యం పోసి వలస కార్మికులను సజీవ దహనం చేస్తున్నది ఎవరు? వీరంతా ఉగ్రవాదులను మించిన నేరస్తులు కాదా! కనురెప్పలు కాటేస్తే దిక్కెవ్వరు? దొంగలు దొంగలు కలిసి ఊర్లు పంచుకుంటున్న చందంగా ఉంది. ఈ తతంగమంతా. శతాబ్దాలుగా నడుస్తూనే ఉంది. ప్రభుత్వ కళ్లకు కంటివెలుగు కరువైందా! కఠిన చర్యలు ఎక్కడున్నాయి. అవినీతి అంతం చూస్తామని సవాలు విసిరిన మంత్రుల ప్రతిజ్ఞ ఏమైనట్టు? ఈ వరుస అగ్ని ప్రమాదాలకు కారకులెవరు? అంటే అవినీతి అధికారులని ఘంటాపథంగా చెప్పవచ్చు. నివాసాల మధ్య వ్యాపార కేంద్రాలు నెలకొల్పి అమాయక ప్రజలను బలి చేస్తున్నారు. నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం గమనించవలసిన విషయం. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడే హడావుడి చేసే అధికార యంత్రాంగం రెండు,మూడు రోజులు కనిపించి మళ్లీ వదిలివేయడం పరిపాటిగా మారింది. గ్రేటర్ అధికారుల లెక్కప్రకారం 30వేల వాణిజ్య భవనాలున్నాయి.ఇందులో ఫైర్ సేఫ్టీ ఉన్నవి 2500 మాత్రమే. 27వేలకుపైగా భవనాల్లో అధికారికంగా అగ్నిమాపక ఏర్పాట్లు లేవని తేలింది.వీటి సంఖ్య మరింత పెరుగుతూనే ఉంది.వెయ్యి చదరపు మీటర్లు నిర్ణీత అంతస్తులు దాటిన భవనాల్లో ఫైర్ సేఫ్టీ తప్పనిసరి. అధికారుల అవినీతి, నిప్పురగిల్చి శవాలను గుట్టలుగా పోగు చేస్తున్నారు. ఇది కరోనా కన్నా అతి ప్రమాదకరమైనది. దీనిని కూకటివేళ్లతో పెకిలించినప్పుడు మాత్రమే ఇటువంటివి పునరావృతం కావు. ఆ రోజులు రావాలంటే ప్రజలలో చైతన్యం రావాలి. ఓటు నోటుకు అమ్ముడుపోవద్దు. అప్పుడే పాలకుల భరతం పట్టవచ్చు. పెరుగుతున్న ధరలతో బతికిబట్ట కట్టే పరిస్థితి లేదు.ఇల్లు లేకుండా ప్రభుత్వం మరుగుదొడ్లు కట్టుకోమంటుంది. డబుల్ బెడ్‌రూమ్ పథకం చిరునామా లేకుండాపోయింది.ప్రభుత్వ ఉద్యోగులకు నెలసరి జీతాలు అందే పరిస్థితిలేదు. పట్టభద్రులైన నిరుద్యోగులు ఉద్యమాల బాటపడుతున్నారు. వృద్ధులు, ఒంటరి మహిళలు, అంగ వికలురులు, పింఛన్లు అందక బతుకీడుస్తున్నారు.ఒక చోట ఆకలి చావులు, పనికిరాని మరోచోట కోట్లు కుమ్మరించే ఖర్చులు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సమావేశాలలో తనసత్తా చాటి తెలంగాణ రాష్ట్రానికి 21 వేల కోట్ల రూపాయల పెట్టుబడి వరదలా పారేలా కృషి చేసింది రాష్ట్రఐటిశాఖ. అలుపెరుగని కృషితో దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక సమావేశాల్లో తెలంగాణ పేరు మార్మోగింది. అదే స్ఫూర్తితో మతాలకు అతీతంగా మానవీయ విలువలకు పెద్దపీట వేసి అవినీతికి ఆకలి చావులకు కళ్లెం వేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.అప్పుడే దేశం అభివృద్ధి అన్ని కోణాలలో చిగురులు తొడుగుతుంది. ఆ మంచిరోజులు వస్తాయని ఆశిద్దాం.●

# ప్రాణాలు తీస్తున్న 'గన్' కల్చర్

రావుశ్రీ

ఇటీవలకాలంలో అమెరికాలో గన్ కల్చర్ పెరిగి వేల సంఖ్యలో అమాయక ప్రజల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. గతసంవత్సరం 2022ల తుపాకీ కాల్పుల వలన మరణించిన వారి సంఖ్య దాదాపు 42వేల మంది. ఈ 2023లో ఈ 25 రోజుల్లో సుమారు 36 సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఇది గర్హించదగ్గ విషయం. ముఖ్యంగా అమెరికా దేశం అమెరికన్లదే అనే భావన మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పాలనలో బాగా ప్రాచుర్యం పొందింది. పలువురి బుర్రలో బూజు పట్టినట్లు అతుక్కుని ఉంది. దీంతో కొంత మంది విచక్షణారహితంగా కాల్పులు జరిపి పలువురి విదేశీయుల ప్రాణాలు తరచూ తీసివేయడం జరుగుతుంది. ఇతర దేశాల ప్రజలు తమ దేశంలోకి విద్య, ఉపాధి కోసం వచ్చి స్థిరపడి, వారి అవకాశాలు దోచుకుని పోతున్నారు అని భావిస్తున్నారు. అందుచేతనే నలుగురు కూడుకున్న బహిరంగ ప్రదేశాల్లో, పాఠశాలల్లో, సినిమా, షాపింగ్ మాల్స్‌లో కాల్పులకు తెగబడుతున్నారు. ఈ దుష్ట సంస్కృతి పోవాలి. ముఖ్యంగా అమెరికన్ ప్రజల్లో వారి ఆలోచనల్లో మార్పు రావాలి. విదేశీయులపై విద్వేషభావం పోవాలి. అసలు అమెరికా దేశం ఏర్పాటే వలసవాదులపై ఆధారపడి ఉంది అనే చారిత్రాత్మక ఆధారాలు మరువరాదు.అనేక దేశాల నుంచి ముఖ్యంగా మెక్సికో, చైనా, ఆసియా, భారత్, ఇతర యూరోపియన్ దేశాల నుంచి వలస వెళ్లినవారి వలనే అనేక మంది మేధావులు అమెరికా వెళ్లి స్థిరపడటం వలనే ఈ రోజు అమెరికా అనేక రంగాల్లో అభివృద్ధి సాధించింది అనే వాస్తవాన్ని గ్రహించాలి. ఆర్థిక,రాజకీయ, క్రీడలు వంటి అనేక రంగాల్లో అమెరికా అభివృద్ధి సాధించుటకు వలసవాదులే అనే విషయం మరువరాదు. అయితే గత అమెరికా పాలకులు ప్రపంచ దేశాలు అన్నీ తమఆధీనంలో నడవాలి అనే సంకుచిత ధోరణితో ఇతర దేశాలపై వివిధ రకాల దాడులు, ఆంక్షలు విధించారు. అనేక దేశాల మధ్య చిచ్చు రేపినారు. ఆ మంటల్లో సేదతీరారు. క్యూబా, వియత్నాం, ఇరాన్, ఇరాక్ ఇలా అనేక దేశాలపై దండయాత్ర చేశారు. తాజాగా రష్యా, ఉక్రెయిన్ యుద్ధం వెనుక ఉన్న దేశం కూడా అమెరికాయే అని జగమెరిగిన సత్యం. మరోవైపు తైవాన్ వైపు చేరి, చైనాను రెచ్చగొట్టే పరిస్థితి మనం చూస్తూనే ఉన్నాం. ఇలా ప్రపంచ దేశాలు అన్నియు తన కనుసన్నల్లో నడవాలి అనే దురాలోచనే నేటి ఈ అనాగరిక



కాల్పులకు పలువురు తెగబడటానికి కారణం. అందుకే పెద్దలు అంటారు. 'తల్లి చేలో మేస్తే పిల్ల గట్టున మేస్తదా' అని. పాలకులు ఇతర దేశాలపై విషం కక్కుతుంటే, ఆ దేశ ప్రజల ఆలోచనలు కూడా విషపు ఆలోచనలు. విద్వేష భావం కలిగి ఉంటారు అనే వాస్తవాన్ని ఇకనైనా పాలకులు గ్రహించాలి. అప్పుడు మాత్రమే ఈ గన్ కల్చర్ తగ్గుతుంది అని గ్రహించాలి. ఇతర దేశాల పౌరులతో, వారి స్వదేశీ పిల్లలు, పెద్దలకు కూడా ప్రమాదం పొంచి ఉంది అని మరువరాదు. ముఖ్యంగా తుపాకులు విచ్చలవిడిగా అందుబాటులో ఉండే విధానానికి స్వస్తి పలకాలి. పౌరుల్లో శాంతి, సహనంవంటి మంచిలక్షణాలు పెంచే విధంగా ప్రయత్నాలుముమ్మరం చేయాలి.చిన్నపిల్లల నుండి మానవతా విలువలు బోధించాలి. అసూయ, ద్వేషాలు పటాపంచలు చేయాలి. శారీరక మానసిక ఆరోగ్యంపై దృష్టిసారించాలి. హింసా, అశ్లీల మాధ్యమాల్లో పిల్లల నుంచి పెద్దలవరకూ దూరంగా ఉండే ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. మద్యం,మత్తులపై నిఘా పెంచాలి. అప్పుడు మాత్రమే హింసాప్రవృత్తి విడనాడే స్వభావంవస్తుంది. ప్రభుత్వాల విధానాలు లోకసౌభాగ్యం కోసం పాటుపడే విధంగాఉండాలి.అంతేకానీ, ఇతర దేశాలు అన్నీ మేము చెప్పినట్లు నడవాలి అనే భావన తొలగించుకోవడం ద్వారానే అమెరికాలో హింసా ప్రవృత్తి తగ్గుతుంది అని గ్రహించాలి. అధికారుల్లో కూడా వివక్షత భావం పోవాలి. రెండు సంవత్సరాల క్రితం 'జార్జ్‌ఫ్లాయిడ్' మరణానికి కారణం జాతి వివక్షతే అని తేటతెల్లమైంది. చెప్పేది ఒకటి చేసేది మరొకటి అనే విధానానికి స్వస్తి చెప్పినప్పుడే అమెరికా మరింత తేజోవంతంగా వెలుగొందుతుంది.లేకపోతే ఇప్పటికే అమెరికాఅంటే చాలా దేశాల్లో వ్యతిరేక భావాలు కలిగి ఉన్నాయి. చైనా, ఉత్తర కొరియా, రష్యా వంటి అనేక దేశాలు అమెరికా విధానాల పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ధనం,బలం ఉందని నేనే పెద్దన్న అనే నియంతృత్వ భావనలు విడనాడితేనే ఆ దేశ భవిష్యత్తు బాగుంటుందనిపాలకులు గ్రహించాలి.ముఖ్యంగా ఆ దేశ ప్రజల్లో, పిల్లల్లో శాంతి, ఓర్పు, సహనం అవగాహన కల్పించాలి. సామాజిక మాధ్యమాల్లో హింసాప్రవృత్తి విడనాడే విధా నాలు అమలు చేయాలి. తుపాకీ లైసెన్స్ మంజూరు కఠినతరం చేయాలి.ఎక్కడబడితే అక్కడ, ఎవరికిపడితే వారికి తుపాకీ అందే విధానాన్ని రద్దు చేయాలి. చట్టాల్లో మార్పులు చేర్పులు చేయాలి. ఇతర దేశాల ప్రజలకు భద్రత, సౌకర్యాలు కల్పించాలి. ముఖ్యంగా నేడు అధికారంలో ఉన్న జోబైడెన్ ప్రభుత్వం ఈ పెరుగుతున్న గన్‌కల్చర్‌కి చెక్ పెట్టాలి. ●

# క్రైస్తవులకు అండగా సిఎం జగన్మోహన్‌రెడ్డి

## ప్రభుత్వ సామాజిక న్యాయ సలహాదారు జుపూడి ప్రభాకర్‌రావు

విజయవాడ, జనవరి 25, ప్రభాతవార్త : క్రైస్తవులకు అండగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఉన్నారని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సామాజిక న్యాయ సలహాదారు జుపూడి ప్రభాకర్‌రావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రమా ఫంక్షన్‌హాల్లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అనేక దేశాలు బైబిల్‌ను అనుసరిస్తున్నాయని, బైబిల్ అనేకమార్లు చదవడం వలన మేదస్సు పెరుగుతుందన్నారు.




పాస్టర్లకు గౌరవ వేతనాలు, చర్చి కట్టుకోడానికి సహాయం చేస్తున్నారని అన్నారు. మన దేశ రాజ్యాంగం ఎటువంటి మత విశ్వాసాలను పాటించదని, ఎవరి విశ్వాసాలు వారికి వుంటాయని అన్నారు. అనంతరం లిడ్‌క్యాప్ చైర్మన్ కాకుమాను రాజశేఖర్ మాట్లాడుతూ నేడు క్రిస్టియానిటీ అనేక సవాళ్లను ఎదుర్కుంటోందని, మీ సమస్యల పరిష్కారానికి మేము అండగా వుంటామని అన్నారు. లిడ్‌క్యాప్ డైరెక్టర్ కోనేరు సత్యప్రియ మాట్లాడుతూ ఆర్గనైజేషన్ త్యాగం, బాధ్యత కలిగి వుండాలన్నారు. ఈ సందర్భగా కమిటీ గౌరవాధ్యక్షులుగా జుపూడి ప్రభాకర్‌ను, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పోతుల సురేష్, గౌరవ సలహాదారుడిగా ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమ నిర్వాహకులు ఏపి క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు డేవిడ్ మనోహర్ బిషప్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేదర సురేష్ కుమార్, ప్రభుకుమార్, నాగమోహన్, పలు చోట్ల నుండి పెద్ద సంఖ్యలో క్రిస్టియన్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కుపై అవగాహన కల్గించేలా ప్రచారం

విజయవాడ, జనవరి 25, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ ఓటర్ల దినోత్సవం సందర్భంగా యువతకు ప్రజలకు అవగాహన కల్పించే దిశలో 10 ఏళ్ల బాలుడు ఓటర్ల నమోదుపై యువతకు అవగాహన కల్పిస్తూ ప్లేకార్డుతో ప్రచారం చేస్తున్నాడు. 18 సంవత్సరా వయస్సున్న ప్రజలు కొత్త ఓటర్లుగా నమోదు చేసుకోవాలని, తక్కువ ఆశక్తి చూపుతున్నారని, 20 నుండి 25 శాతానికి



తగ్గిపోయిందని, ఆ సమస్యను సమర్ధ వంతంగా పరిష్కరించేందుకు దేశవ్యాప్తంగా 8.5 లక్షల పోలింగ్ కేంద్రాల్లో ప్రతి సంవత్సరం జనవరి 1 నాటికి 18ఏళ్ల వయస్సు వచ్చే అర్హత గల ప్రజలు ఓటర్లుగా నమోదు కావడానికి భారత ఎన్నికల కమీషన్ ప్రయత్నాలు చేపట్టిందని, నమోదు చేసుకున్న అర్హత గల ప్రతి ఓటరుకు జనవరి 25న ఎన్నికల ఫొటో గుర్తింపు కారుడ అందచేయాలని, ఈ చొరవ యువత సాధికారతకు బాధ్యతలను నిర్వర్తించడానికి స్పూర్తినిస్తుందని, ప్రతి ఎన్నికల్లో తప్పక ఓటు వేయాలని పాఠకులు, విద్యార్థులు, సిబ్బంది చేత 'ఓటర్ల ప్రతిజ్ఞ' చేయించాలన్న కరపత్రాన్ని పంచుతూ ప్రచారం సాగిస్తున్నాడు.

# ప్రజలకు మేలుచేయటమే లక్ష్యం

## 2024లో శాసనసభకు పోటీ చేస్తా: తాతా సుబ్రహ్మణ్యం

విజయవాడ, జనవరి 25, ప్రభాతవార్త : వజ్రం లాంటి ఆంధ్రప్రదేశ్‌ను మసిపూసి మబ్బుల్లో పెట్టడం అవమానకరంగా ఉందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ని రెండు రాష్ట్రాలుగా కాకుండా నాలుగైదు



రాష్ట్రాలుగా కావాలని అప్పుడే అడగకుండా ఎందుకు మౌనంగా ఉన్నారని రాజకీయ పార్టీలకు ప్రజలకు ఎన్నికల వ్యూహకర్త తాతా సుబ్రహ్మణ్యం ప్రశ్నించారు. ఆ క్రమంలో బుధవారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి రాజధాని ప్రాంతంగా ఎంతో అభివృద్ధి చెందుతుంది. అభివృద్ధి పనులు రాష్ట్ర ప్రజలకు చెందుతుంది. అంతేగాని ఆ ప్రాంతాన్ని ద్వేషించడం, ఆ ప్రాంతాన్ని ఒక రాజకీయ పార్టీకి ఒక వర్గానికి అంటగట్టడం చాలా దారుణం, సమయాన్ని సంపదను పొదుపు చేయాల్సిన సమయంలో ఏ ప్రాంతాన్ని అభివృద్ధి చేయకుండా మూడు రాజధానుల ముసుగులో ప్రాంతాలను విడగొట్టడం చాలా బాధాకరంగా వుందన్నారు. రాజకీయ ఎన్నికల వ్యూహ కర్తగా విజయవాడ పశ్చిమ నియోజవర్గ అభ్యర్థిగా 2024లో శాసనసభకు పోటీ చేస్తానని తెలిపారు. అలాగే 175 నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థులకు దశ దిశ నిర్దేశిస్తానని ప్రజలకు మేలు చేయడం నా ధర్మమని అన్నారు.

# మామిడి పంటపైనే కోటి ఆశలు!

## తేనె మంచుతో మాడిపోతున్న పూత..

## మంగు తీవ్రత ఉంటుందని అన్నదాతల ఆందోళన..

చాట్రాయి,జనవరి25,ప్రభాతవార్త: మామిడి రైతులకు ఈ ఏడాది కూడా గడ్డుకాల పరిస్థితి కనపడుతోంది. పూత వచ్చినా నిలవటం లేదని పలువురు రైతులు అనేక ఇబ్బందులు పడుతుండగా ఈ ఏడాది కూడా కాలం కలిసివచ్చే అవకాశాలు కనపడటం లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మామిడి పంటకోసం ఏడాదిపాటు రైతులు ఎదురుచూపులు



చూసినప్పటికీ చివరికీ చిల్లిగవ్వ రాకపోగా నష్టాలను చవిచూడటం పరిపాటిగా మారింది. చాట్రాయి మండలంలో ఏడాదికి ఏడాది మామిడి సాగు తగ్గుముఖం పడుతుండగా ఈఏడాది పదివేల ఎకరాలలో మామిడి సాగు ఉంది. కాని దీనిలో పూతలు ఎక్కువ శాతం పూయగా పిందెదశకు వచ్చే సరికి తెగుళ్లు వస్తుండటంతో రైతుల ఇబ్బందులు వర్ణణాతీతంగా మారాయి. మామిడి పంటను పండించేందుకు నానారకాలుగా వేలాదిరూపాయిలు ఖర్చుచేసి పురుగుమందులు పిచికారి చేసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోట్లాదిదరూపాయిలు లావాదేవీలు జరిగే పంటలపై ప్రభుత్వం కూడా ప్రత్యేక శ్రద్ద తీసుకోకపోవటంపై రైతులు మండి పడుతున్నారు. ఇటీవల గత పదిహేను రోజుల నుండి తెనెమంచు విపరీతంగా పడుతుండటంతో రైతులు తెగుళ్ల ఎక్కువగా ఉన్నాయని, అంతేకాకుండా మంగు కూడా విపరీతంగా వస్తుందని బోరున విలపిస్తున్నారు. మామిడి పంటపై రైతులు కష్టాలను గట్టెంక్కించేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.మామిడి మర్కెట్ మొదలైనప్పటికీ దిగేబడి మాత్రం నామమాత్రంగానే ఉందని పలువురు రైతులు తెలియచేస్తున్నారు.

# సూఫీయిజం సెక్యులర్ భావాలకు నాంది :ఎబిఎస్‌టిఎ దర్బార్ ఫౌండర్ నిజాంబ వెల్లడి

వేమూరు, జనవరి 25, ప్రభాతవార్త: వేమూరు మండలం జంపని ఎబిఎస్‌టి దర్బార్‌లో నఖీబుల్ ఔలియా, నిరతాన్నదాత, సూఫీ ఆధ్యాత్మిక శిఖరం, శాంతి ప్రదాత హజరత్ ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీబాబా (ర.అ) జెండా మహోత్సవాన్ని ఎబిఎస్‌టిఎ దర్బార్ ఫౌండర్ అతా ముహమ్మద్ నిజాముద్దీన్ నిజామిషా ఖాదరీ అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వమానవ కళ్యాణానికి నిదర్శనంగా ఉన్న ఈ ఆధ్యాత్మిక దార్మిక దర్బార్‌లో ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి కులమతాలకతీతంగా పాల్గొన్న అతావుల్లా బాబా వలి అల్లా వారి ఆశీస్సులతో భక్తులకు లంగర్ షరీఫ్ (అన్నదానం) ఘనంగా నిర్వహించారు. సూఫీ అతావుల్లా బాబా వారి సత్యమేవ జయతే మానవసేవే - మాధవ సేవకు సూర్తిగా తీసుకొని వారు చూపిన బాటలో నడుస్తూ ప్రేమతత్వం, ఆధ్యాత్మిక చింతన, లౌకికతత్వం, పునాదులపై సూఫీయిజాన్ని ప్రచారం చేస్తూ పరమత సహనం పాటిస్తూ సెక్యులరిజాన్ని కాపాడటం కోసం పాటు పడాలని నిజాంబ అన్నారు. ప్రవాస భారతీయుడు (ఎన్నారై) జానీబాషా యుఎస్‌ఎ తదితరులు పాల్గొన్నారు.



# విజయవాడ వార్త





పశువుల అంబులెన్స్‌లను ప్రారంభించిన అనంతరం సిబ్బందితో మాట్లాడుతున్న సిఎం జగన్

# పశువులకు అంబులెన్స్ వైద్య సేవలు మరింత విస్తృతం

**గుంటూరు, జనవరి 25, ప్రభాతవార్త ప్రతినిధి:** డాక్టర్ వైఎస్సార్ సంచార పశు ఆరోగ్య సేవ పథకం కింద రెండవ దశలో రూ.111.62 కోట్ల వ్యయంతో 165 పశు అంబులెన్స్ వాహనాలను జెండా ఊపి సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. బుధవారం తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర పశుసంవర్ధక, డెయిరీ, మత్స్యశాఖ మంత్రి సిదిరి అప్పలరాజు, ఎపి అగ్రిమిషన్ వైస్‌చైర్మన్ ఎంవిఎస్ నాగిరెడ్డి,

**రాష్ట్రవ్యాప్తంగా దాదాపు రూ.240.69 కోట్ల వ్యయంతో 340 పశువుల అంబులెన్స్‌లు**

**-2వదశగా క్యాంపు కార్యాలయం నుంచి జెండా ఊపి ప్రారంభించిన సిఎం వైఎస్ జగన్**






డాక్టర్ వైఎస్సార్ సంచార పశు ఆరోగ్యసేవ అంబులెన్స్ వాహనాలను జెండా ఊపి ప్రారంభించిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డి.

బాపట్ల ఎంపి నందిగం సురేష్, ఎమ్మెల్సీలు తలశిల రఘురామ్, లేళ్ల అప్పిరెడ్డి, పశుసంవర్ధకశాఖ స్పెషల్ సిఎస్ పూనం మాలకొండయ్య, పశుసంవర్ధకశాఖ డైరెక్టర్ అమరేంద్రకుమార్, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యేలు మద్దాళి గిరిధరరావు, మహమ్మద్ ముస్తఫా, జెసి జి.రాజకుమారి, తెనాలి సబ్‌కలెక్టర్ నిధి మీనా, గుంటూరు నగరపాలక సంస్థ మేయర్ కావటి మనోహర్‌నాయుడు, డ్వామా పీడీ యుగంధర్‌కుమార్, పశుసంవర్ధకశాఖ జెడి వెంకటేశ్వర్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# తెగుళ్లతో మిర్చి, మామిడి పంటలకు తీరని నష్టం: రైతుల ఆవేదన

ఎ కొండూరు, జనవరి 25, ప్రభాతవార్త :మిర్చి పంట సాగు చేసిన రైతులకు పంటల తెగుళ్లపై సలహాలు, సూచనలు ఇచ్చే ఉద్యానవన అధికారి పంటలకు తెగుళ్ల సోకి పంట దిగుబడి తగ్గిపోయి, మిర్చి పంటపై పెట్టిన పెట్టుబడులు రాని పరిస్థితిలో ఉద్యానవన అధికారి ఎ కొండూరు మండలం చీమలపాడు రైతు భరోసా కేంద్రం (ఆర్.బి.కె) వద్ద బుధవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం పట్ల సన్న, చిన్నకారు కౌలు రైతులు తీవ్రంగా ఆక్షేపించారు. ఈ మండలంలో సుమారు 4వేల ఎకరాల్లో రైతులు, కౌలు రైతులు



మిర్చిపంటను సాగుచేయగా, ఆ మిర్చి పంటకు నల్ల తామర, ఆకుముడత లాంటి తెగుళ్ల సోకి పూత దశలో మిర్చి పంట దెబ్బతిని ఎకరానికి రూ.1 లక్ష చొప్పున పెట్టుబడులు పెట్టామని తీరా పంట దిగుబడి లేక ఆర్థికంగా నష్టపోయి పీకల లోతు అప్పుల్లో కూరుకుపోయి, ఇక ఆత్మహత్యేలే శరణ్యమని పలువురు కౌలు రైతులు, సన్న, చిన్నకారు రైతులు ఆందోళన చెందుతున్నారు. గత ప్రభుత్వంలో మిర్చిపంట సాగు చేసిన రైతులకు సబ్సిడీపై స్పింక్లర్లు, ఇంకా ఇతర వ్యవసాయ పనిముట్లు, నీటిపైప్‌లు, సరఫరా చేశారని, అలాగే జింక్, బోరాన్ వ్యవసాయ శాఖ అధికారులు ఉచితంగా పంపిణీ చేశారు. కాని నేడు ఆ పరిస్థితి లేకపోవడం వల్ల మిర్చి పంట సాగు చేసిన రైతుల పరిస్థితి ముందు చూస్తే నుయ్యి, వెనుక చూస్తే గొయ్యి అన్న చందంగా ఉందని వీరు ఆవేదన చెందుతున్నారు. ఇకనైనా ఈ మెట్ట మండలానికి ఉద్యానవన పంటలకు సలహాలు సూచనలు ఇచ్చే రెగ్యులర్ హార్టి కల్చర్ ఆఫీసర్‌ను నియమించాలని, ఇన్‌చార్జ్ హెచ్‌వో వల్ల ఆయన అందుబాటులో లేకపోవడం, సలహాలు సూచనలు ఇచ్చే నాథుడే లేక ప్రతి ఏడాది వివిధ రకాల తెగుళ్ల వల్ల మిర్చి, మామిడి పంటలు దెబ్బతిన్నడంతో పాటు దీనివల్ల వడ్డీలకు తెచ్చి మిరి్చ, మామిడి పంటలపై పెట్టే పెట్టుబడులు చేతికి రాక ప్రతి ఏడాది అప్పులు అలాగే ఉండి వడ్డీలపై, వడ్డీ డబ్బులు చెల్లిస్తూ తీరని వ్యధకు గురవుతున్నామని, ఇకనైనా ఈ మిర్చి, మామిడి రైతులపై కనికరించి ఆదుకోవాలని ఈ మెట్ట మండల ప్రాంత సన్న,చిన్నకారు కౌలు రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



బుధవారం కనకదుర్గమ్మ ఆలయం దిగువన జనసేన పార్టీ వారాహి వాహనం పూజల అనంతరం అభిమానులకు, ప్రజలకు అభివాదం చేస్తున్న పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్

# 27న ఎఎంటికె దర్బార్‌లో హజరత్ తాజుద్దీన్ బాబా జయంతి వేడుకలు



ఎ కొండూరు, జనవరి 25, ప్రభాతవార్త : ఆలేనబిఔలాదే అలీతాజుల్ ఔలియా తాజ్ మిల్లత్ వద్దీనే షహీన్ షాహే హప్తె అఖీం హైదరే సందాని ఖందీలే నూరాని సాహబె ఎస్‌రారుల్ మానివ సయ్యదిన వసనదన గౌసన వగియాసన అల్‌మౌలాయి అల్‌దర్జాయివ సయ్యది వముర్షది వసఖి.. హుజూరు హజరత్ సయ్యద్ మొహమ్మద్ బాబా తాజుద్దీన్ తాజుల్ ఔలియా (ర.అ) నాగపూర్ షరీఫ్ మతాత్ము వారి జన్మదినోత్సవం సందర్భంగా ఈ నెల 27న శుక్రవారం మహాదివ్య అన్నసమారాధన ఎఎంటికె దర్బార్, బాబే బాగ్దాద్ షరీఫ్, చీమలపాడు షరీఫ్‌లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు పీఠాధిపతి ముహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ బుధవారం దర్బార్ ప్రెస్‌మీట్‌లో తెలిపారు. నఖీబుల్ ఔలియా నిరతాన్నదాత హజరత్ సూఫీ ఖ్వాజా మొహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ బాబా భక్తులు కులమతాలకతీతంగా పాల్గొని ఈ ఆధ్యాత్మిక, దార్మిక కార్యక్రమాన్ని జయప్రదం చేసి బాబా వారి ఆశీస్సులు పొంది మహాదివ్య అన్న ప్రసాదాన్ని స్వీకరించి తరించాలని పీఠాధిపతి ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ భారతదేశంలో వివిధ రాష్ట్రాల్లో ఉన్న బాబా వారి భక్తులకు విజ్ఞప్తి చేశారు. విశ్వమానవ కళ్యాణానికి ఈ దర్బార్ వేదికగా విరాజిల్లుతుంది.

# చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేస్తాం: దేవినేని ఉమా

చాట్రాయి,జనవరి25,ప్రభాతవార్త: చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి మెట్టప్రాంత రైతులను ఆదుకుంటామని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు.బుధవారం చాట్రాయి మండలం, చీపురుగూడెం గ్రామంలో బొట్టు లక్ష్మణరావు కోళ్లఫారం ప్రారంబోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన విలేకర్లతో



మాట్లాడుతూ మెట్టప్రాంత రైతులను జగన్‌రెడ్డి మోసం చేశారని రాబోయేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమని ఎత్తిపోతలపథకంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తామని చెప్పారు. జగన్‌రెడ్డి పాలనపై ప్రజలు విసికిపోయారని ఎప్పుడు ఎన్నికలు వస్తాయా జగన్‌రెడ్డిని ఓడిద్దామనే ఆలోచనలో ప్రజలు ఉన్నారని చెప్పారు. వైస్సార్‌కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిననాటి నుండి ప్రతిపక్షాలపై కక్షసాధింపు చర్యలు చేయటం తప్ప అభివృద్ధి మచ్చుకైనా కానరావటం లేదని విమర్శించారు. రివర్స్‌టెండరింగ్ పేరుతో పట్టిసీమ, పోలవరం ప్రాజెక్టులను కూడా పనులు చేయకుండా నీరుగార్చారని ముఖ్యంగా రైతులు, యువత దీనిపై ఆలోచనలో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గ తెదెపా ఇన్‌చార్జి ముద్దరబోయిన వేంకటేశ్వరరావు,మోరంపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హాక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి

**బాపట్ల, జనవరి25, ప్రభాతవార్త :** ఓటు హాక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలోని స్పందన సమావేశంపు మందిరంలో 13 జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత స్థానిక మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఓటర్ల ధినోత్సవ ర్యాలిని జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ మున్సిపల్ ఉన్నత పాఠశాల నుంచి అంబేద్కర్ సెంటర్




అంబేద్కర్ విగ్రహం సెంటర్‌లో ఓటర్ల ధినోత్సవం సందర్భంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయిస్తున్న జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

వరకు సాగింది. ర్యాలీ అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి ఒక్కరూ ఓటు హాక్కును వినియోగించుకోవాలన్నారు. కుల, మత రాజకీయాలకు అతీతంగా ఓటు హాక్కును వినియోగించుకుని మంచి పాలకులను ఎన్నుకోవాలన్నారు. ఎన్నికలుజరిగే రోజు ఓటు హాక్కును వినియోగించుకోకపోతే పాలకులను ప్రశ్నించే హాక్కు ఉండదన్నారు. ఎన్నికల గుర్తింపు కార్డు తీసుకున్న ప్రతి ఒక్కరూ ఓటు హాక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎక్కువ సార్లు ఓటు హాక్కును వినియోగించుకున్న సీనియర్ సిటిజన్స్‌ను జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, జెసి శ్రీనివాస్‌లు సన్మానించారు. జిల్లాలో కొత్తగా ఓటు హాక్కుపొందిన ఓటర్లకు ఇపికె కార్డులను పంపిణి చేశారు. అనంతరం జాతీయ ఓటర్ల ధినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వృకృత్వ ముగ్గులు పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసారు. ముందుగా జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా బాపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి అబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి లక్ష్మిశివజ్యోతి, కలెక్టరేట్ ఎన్నికల సూపర్నిండెంట్ సుశీల, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమమే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న వైకాపా

**బాపట్లరూరల్, జనవరి24, ప్రభాతవార్త :** దివ్యాంగుల సంక్షేమమే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను వైసిపి ప్రభుత్వం అమలు చేస్తుందని మాజి డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి అన్నారు. మండల పరిదిలోని వెదుళ్ళపల్లి పంచాయితి రామయ్య కాలనీలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని



నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న కోనా రఘుపతిని దివ్యాంగులు విభాగంఅ ధ్యక్షులు చల్లా రామయ్య దుశ్శాలువాలు, గజమాలతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఈసందర్బంగా కోనా రఘుపతి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించి కరపత్రాలను అందించారు. అదే విధంగా త్వరలో కాలనీలలో నివస్తున్న నిరుపేద కుటుంబాలకు ఇళ్ళ పట్టాలను మంజూరు చేసి కాలనీలలో వసతులు అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. అనంతరం అర్హులైన దివ్యాంగులకు ట్రైసైకిళ్ళను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు కోకి రాఘవరెడ్డి, ఎంపిపి చిన్నపోతుల హారిబాబు, మార్కెట్‌యార్డు కమిటి చైర్మన్ గవిని కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు వడ్డిముక్కల డేవిడ్, వెదుళ్ళపల్లి గ్రామ సర్పంచ్ కుంచాల గోవిందమ్మ, ఎంపిటీసి కుంచాల రేవతి, మర్రి వెంకటకృష్ణ, నాయకులు గుంచి ఏడుకొండలు, శ్రీనివాసరావు, ముసలారెడ్డి, జీవన్, తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ ట్రాక్టర్ డ్రైవర్ మృతి

**కొల్లూరు, జనవరి 25, ప్రభాతవార్త:** ట్రాక్టర్ ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన కొల్లూరు మండలంలో చోటు చేసుకుంది. బుధవారం పోలీస్‌లు తెలిపిన వివరాల మేరకు చెరుకుపల్లి మండల వాకావారిపాలెం గ్రామానికి చెందిన అర్జునరావు(62) బలుసులపాలెంలో కోతమిషన్ ట్రాక్టర్‌పై డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. మంగళవారం ట్రాక్టర్‌లో దుంగలు వేసుకుని దోనేపూడి ఇటుక బట్టీల్లోకి వేసుకుని వస్తుండగా మగ్గాల మాలపల్లి వద్ద స్పీడ్ బ్రేకర్ వద్ద బ్రేక్ వేయగా దుంగలు అన్ని అతనిమీద పడటంతో చుట్టుప్రక్కల వారు వచ్చి దుంగలలో ఉన్న డ్రైవర్‌ను బయటకుతీసి ట్రాక్టర్ యజమానికి ఫోన్ చేయగా చెరుకుపల్లిలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. అక్కడనుంచి గుంటూరులోని ప్రైవేటు ఆసుపత్రికి తీసుకుని వెళ్ళారు. అక్కడ చికిత్స చేస్తుండగా మృతిచెందాడు. మృతునికి భార్య గాయత్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ రామయ్య తెలిపారు.

## కొల్లూరు వివేక ఉన్నతపాఠశాలకు రెండవ స్థానం

**కొల్లూరు, జనవరి 25, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొల్లూరులోని వివేక ఉన్నతపాఠశాల టీమ్ క్రికెట్ టోర్నమెంట్‌లో రెండవ స్థానంలో నిలిచినట్లు వివేక ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కరరావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ అవుతు రామిరెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను కొల్లిపర జూనియర్ కళాశాలలో 23, 24 తేదీలలో నిర్వహించారన్నారు. టోర్నమెంట్‌లో కొల్లూరు, కొల్లిపర మండలాల నుంచివచ్చిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల టీమ్‌లు పాల్గొన్నాయన్నారు. ఫైనల్స్‌లో కొల్లూరు వివేక, కొల్లిపర హోలీక్రాస్‌లు పోటీపడగా కొల్లూరు వివేక రన్నర్‌గా నిలిచిందన్నారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు గుప్తా వెంకటరత్నం మాట్లాడుతూ క్రీడల ద్వారా క్రమశిక్షణ, మానసిక ఉల్లాసం, పోటీతత్వం అలవడుతుందన్నారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడలలో ప్రావీణ్యం సంపాదించాలన్నారు. రన్నర్‌గా నిలిచిన టీమ్‌ను, పిఇటిలను, ఉపాధ్యాయులు అభినందించారు.



## మంగళగిరి రూరల్ ఎస్సై విజయకుమార్‌రెడ్డిని సస్పెండ్ చేయాలి

**-మంగళగిరి దళిత సంఘాల నాయకులు**

**తాడేపల్లి, జనవరి 25, ప్రభాతవార్త :** డిసెంబర్ 31 రాత్ర నిడమర్రు రావిచెట్టు సెంటర్ వద్ద నూతన సంవత్సర వేడుకల్లో ఉన్న మాదిగ యువకలపై కేసు పెట్టి చిత్రహింసలు పెట్టిన ఎస్సై పై చర్యలు తీసుకోవాలి. మాదిగ యువకులను నోటిలో గుడ్డలు కుక్కి అరికాళ్ళపై విచక్షనా రహితంగా కొట్టారు. వాళ్ళపై మావోయిస్టు టెర్రరిస్ట్ లా ట్రీట్ చేస్తారా...అవినీతి ఆరోపణలు వచ్చాయి. విచారణ జరిపి విజయకుమార్‌రెడ్డి పై చర్యలు తీసుకోవాలి. దళిత నాయకులు పచ్చల శ్యామ్‌బాబు, ఈపూరి ఆదాం, మల్లవరపు సుధారాణి, కట్టెపోగు బాబురావు, కొదమల కుమార్, బేతపూడి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.








# ఎవరేన్ని అడ్డంకులు సృష్టించినా యువగళం అగదు

**బాపట్ల, జనవరి25, ప్రభాతవార్త :** వైసిపి ప్రభుత్వంలో రా ష్ట్రంలోని ప్రజలు అన్ని రకాలుగా ఇబ్బ ందులు పడుతున్నారని బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈ నెల 27 నుంచి చెపడుతున్న యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని కర్లపాలెం మండలం ఐలాండ్ సెంటర్ వద్ద నుంచి బాపట్ల పార్టీ కార్యాలయం వరకు వేగేశన నరేంద్రవర్మ భారీ పాదయాత్రను బుధవారం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వలన బాదలు పడుతున్న ప్రజలకు ధైర్యం చెబుతూ టిడిపిని ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా నారా లోకేష్ యువగళం చేపడుతున్నారన్నారు. నారా లోకేష్ చేపడుతున్న యువగళంకు సంఘీభావం తెలుపుతూ వైసిపి ప్రభుత్వ వైఖరితో ఇబ్బ ందులు పడుతున్న అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలబడి భరోసా కల్పించడానికే యువగళం పాదయాత్ర అని అన్నారు. కుప్పం నుంచి ఇచ్చాపురం వరకు 4000 కిలోమీటర్ల పాదయాత్ర 400 రోజుల పాటు కొనసాగుతుందన్నారు. లోకేష్ పాదయాత్రకు భయపడి ఈ ప్రభుత్వం పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకుని నిబంధనల పేరుతో అపాలని చూస్తున్నారన్నారు. నాటి టిడిపి ప్రభుత్వం ఇదేవిధంగా చేస్తేఈ ముఖ్యమంత్రి పాదయాత్ర చేసేవాడా అన్నారు. యువగళంకు సంఘీబావంగా బాపట్ల నియోజకవర్గంలో చేపట్టిన ఈ మహాపాదయాత్రలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనటం సంతోషదాయకమనానఁ్రు. ప్రభుత్వ వ్యతిరేకతకు ఇదే నిదర్శనమన్నారు. పాదయాత్ర సాగిన దారంతా మహిళలు హారతులు పడుతూ పూలు చల్లుతూ యువకులు కేరింతలు కొడుతూ కొలాహాలంగా పాల్గొన్నారు. ప్రజలకు అండగా నిలబడటానికి మన వద్దకే వస్తున్న లోకేష్ కు మన అశీస్సులు అందించి మద్దతుగా నిలవాలన్నారు. బాపట్లలో ప్రసిద్ధి గాంచిన శ్రీ భావన్నారాయణ స్వామి దేవాలయం వద్ద పార్టీ నాయకులతో కలిసి 108కొబ్బరికాయలు కొట్టి మొక్కు చెల్లించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



యువగళం పాదయాత్రకు సంఘీబావంగా ఇలాండ్ సెంటర్‌లో మహాపాదయాత్ర నిర్వహిస్తున్న వేగేశన నరేంద్రవర్మ, నాయకులు, కార్యకర్తలు

## ఎస్టీల జీవితాలు, ఆర్ధిక వ్యవస్థలో మార్పు రావాలంటే విద్యతోనే సాధ్యం

**బాపట్ల, జనవరి25, ప్రభాతవార్త :** ఎస్టీల జీవితాలు, ఆర్ధిక వ్యవస్థలో మార్పు రావాలంటే విద్యతోనే సాధ్యమని ఏపి ఎస్టీ కమీషన్ చైర్మన్ కుంభా రవిబాబు అన్నారు. బాపట్ల జిల్లా వచ్చిన ఆయన బుధవారం స్థానిక ఇంటిగ్రెటెడ్ గిరిజన బాలికల సంక్షేమ వసతి గృహాన్ని పరిశీలించారు. దాదపుగా గంట సేపు విద్యార్థిలతో నే ఉండి వసతి గృహంలో అందుతున్న భోజనం, వసతి సదుపాయాల పై విద్యార్థినీలకు అడిగి తెలుసుకున్నారు. గిరిజన సంక్షేమ అధికారులు, సిబ్బ ందిని విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలపై అగ్రహం వ్యక్తం చేశారు. వసతి గృహంలో విద్యనభ్యసించడానికి పేద విద్యార్థినీలకు అనుకూలమైన పరిస్థితులపై ఆయన అరా తీసారు. విద్యార్థినీల సంఖ్య తక్కువగా ఉండటానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. 323 సీట్లసామర్ద్యం ఉన్న వసతి గృహంలో కేవలం 125 మంది విద్యార్థినులు ఉండటమేమిటన్నారు. అధికారులను వివరాలు అడగ్గా సమాచారం లేదనటం, దస్త్రాలు అందుబాటులో లేవని చెప్పడంతో ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పదో తరగతి విద్యార్ ్థినీలతో ఆంగ్ల పాత్యపుస్తకాలను చదివించారు. విదా ్యర్థినీలు సక్రమంగా చదవకపోవడంతో అదికారులు ఎంచేస్తున్నారన్నారు. విద్యాప్రమాణాలు సక్రమంగా పాటించకపోతే విద్యార్థినీల భవిష్యత్ ప్రశ్నార్ధకంగా మారే అవకాశం ఉందని ఆయన అవేధన వ్యక్తం చేశారు. గత ఏడాది పదో తరగతి ఉతీర్ణత దస్త్రాని ఆయన పరిశీలించారు. 122 మందికి గానూ 74 మంది మాత్రమే ఉత్తీర్ణులు కావడం ఏమిటన్నారు. ఉత్తీర్ణత శాతం 56 శాతానికి మించకపోవడం అధికారుల పర్యవేక్షణ లోపనే కారణమన్నారు. విద్యార్థినీలకు వండిపెట్టె అల్పాహారం భోజనం మెనూ చార్జ్ లేపోవడం పై సిబ్బందిన మందలించారు. జగన్న విద్యాకానుక కిట్లు విద్యార్థినీలకు అందాయా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఉన్నత లక్ష్యంతో వసతి గృహాలను నడుపుతుంటే అధికారులు, సిబ్బ ంది సక్రమంగా పట్టించుకోరా అంటూ నిలదీసారు. నాల్గవ తరగతి ఉద్యోగి డి. ధనలక్ష్మిని ఇన్చార్జ్ వసతిగృహ సంక్షేమ అధికారిని(వార్డెన్)గా నిబంధనలకు ఉల్లంగించి ఎలా నియమించారని డి టి. డబ్ల్యూఓను ప్రశించారు. తక్షణమే రాష్ట్ర ఉన్నతాధికారులతో చైర్మన్ ఫోన్‌లో మాట్లాడి నాల్గవతరగతి ఉద్యోగిని తొలగించి హెచ్‌డబూ ్యుఓను నియమించాలని సూచించారు. గిరిజన వసతి గృహాలలో విద్యాప్రమాణాలు దిగజారడానికి అధికారుల పర్యవేక్షణ లోపమన్నారు. వసతి గృహాలను నిరంతరం పర్యవేక్షిస్తూ అధికారులు నిబద్ధతతో పనిచేయాలని హెచ్చరించారు. సమాజానికి దూరంగా అణిచివేతకు గురవుతున్న ఎస్టీల బతుకులు మార్చడానికి రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. ఎస్టీలకు ఎ సమస్య వచ్చిన పరిష్కరించడానికి ఎస్టీ కమీషన్ నిరంతరం పనిచేస్తుందన్నారు. ఎస్టీల అత్మగౌరవాన్ని పరిరక్షించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యంపొందిన 200 విశ్వవిద్యాలయాలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి విదేశీ విద్యను ఉచితంగా అందిస్తుందన్నారు. ఈ కార య్రక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి షేక్ సైదాదస్తగిరి, వసతి గృహా సంక్షేమ అధికారులు, తదితరులుపాల్గొన్నారు.



వసతి గృహంలో పరిసిదతులను, సదుపాయాలను విద్యార్థులనుఅడిగి తెలుసుకుంటున్న ఎస్టీ కమీషన్ చైర్మన్ కుంభా రవిబాబు

## నాన్ పొలిటికల్ జేఏసి ఆధ్వర్యంలో ప్రెస్‌క్లబ్ కార్యవర్గ సభ్యులకు సత్కారం

**తాడేపల్లి, జనవరి 25, ప్రభాతవార్త :** నాన్ పొలిటికల్ జేఏసి అధ్యక్షులు అప్పికట్ల శ్రీహరి నాయుడు ఆధ్వర్యంలో ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గ సభ్యుల అభినందన సత్కార కార్యక్రమం నిర్వహించారు. నగరంలోని ఐబిఎన్ భవన్ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో నాన్ పొలిటికల్ జేఏసి అధ్యక్షులు అప్పికట్ల శ్రీహరి నాయుడు ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులకు దుశ్శాలువాలు కప్పి డైరీ, పెన్నులను అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో శ్రీహరి నాయుడు మాట్లాడుతూ...మంగళగిరి జర్నలిస్టు మిత్రులతో తనకు గత కొన్నేళ్ళ నుంచే పరిచయాలు ఉన్నాయని గుర్తుచేశారు. నగరంలోని జర్నలిస్టులకు ఎమ్మెల్యే ఆళ ్ళ రామకృష్ణారెడ్డి చొరవతో ఐబిఎన్ భవన్ ప్రెస్‌క్లబ్ నిర్మించడం ఎంతైనా అభినందనీయమన్నారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన ప్రెస్‌క్లబ్ కార్యవర్గ సభ్యులను సత్కరించుకోవడం తన కెంతో ఆనందంగా ఉందని, భవిష్యత్తులో జర్నలిస్టులకు తనవంతు సహాయ సహకారాలు తప్పకుండా అందిస్తామన్నారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఐ. వెంకటేశ్వరరెడ్డి, ప్రధాన కార్యదర్శి బి. దయాకర్ లు మాట్లాడుతూ నాన్ పొలిటికల్ జేఏసి అధ్యక్షులు అన్నింట్లో శ్రీహరి నాయుడు జర్నలిస్టుల కృషిని గుర్తించి అభినందన సత్కారం నిర్వహించడం ఎంతైనా అభినందనీయమన్నారు. కుటుంబాలకు తమ వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ప్రెస్‌క్లబ్ గౌరవాధ్యక్షులు వానపల్లి బ్రహ్మానాయుడు మాట్లాడుతూ..నేడు సమాజంలో జర్నలిస్టుల విలువలు తగ్గిపోతున్నాయని అన్నారు. జర్నలిస్టులు సేవా దృక్పథంతో సమాజానికి తమవంతు సహాయం సహకారాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ గౌరవాధ్యక్షులు ఎం. సిరిబాబు, గౌరవ సలహాదారు ఎస్. కృష్ణప్రసాద్, బి. శ్రీనివాసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌లు డి. అన్వేష్, కె. అభిరామ్ కృష్ణారెడ్డి, కోశాధికారి ఎన్. నాగరాజు, ఉపాధ్యక్షులు బి. సాంబశివరావు, ఎం. కృష్ణ, ఎం. మస్తాన్‌రావు, బి. శ్రీనివాసరావు, సెక్రటరీ ఎస్‌కె సుభాని, పి. రమేష్, జాయింట్ సెక్రటరీలు ఎస్. విజయ్ భాష్కర్, జె. వడివేలు, సీహెచ్ కళ్యాణ్, టి. శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ బి. సాంబశివరావు, సిహెచ్ సాయిచంద్‌లతో పాటు పలువురు జర్నలిస్టులు పాలొ ్గన్నారు. అనంతరం జర్నలిస్టులకు సత్కారం నిర్వహించిన నాన్ పొలిటికల్ జేఏసి అధ్యక్షులు అప్పికట్ల శ్రీహరి నాయుడుకు ప్రెస్‌క్లబ్ కార్యవర్గ సభ్యులు దుశ్శాలువా కప్పి సత్కరించారు.



## ఎస్‌ఆర్‌ఎం మెగా రక్తదాన శిబిరం

**-220యూనిట్ల రక్తం అందించిన ఉద్యోగులు, విద్యార్థులు**

**మంగళగిరి, జనవరి 25, ప్రభాతవార్త :** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏపి ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీలో బుధవారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. గుంటూరు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి బ్లడ్ బ్యాంక్ వారి సౌజన్యంతో యూనివర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్, మెడికల్, స్టూడెంట్స్ అఫైర్స్ విభాగాలు రక్తదాన శిభిరాన్ని ఏర్పాటుచేశాయి. గుంటూరు రవాణా శాఖ డిప్యూటీ కమీషనర్



షేక్ కరీమ్, గుంటూరు జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్ ప్రభావతిలు ముఖ్యఅతిధులుగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర ్భంగా వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ ఆరోరా అధ్యక్షతన జరిగిన శిబిర ప్రారంభదశలో డిటిసీ షేక్ కరీమ్ మాట్లాడారు. రక్తదానం చేసేందుకు ముందుకొచ్చిన ఉద్యోగులు, విద్యార్థులను అభినందించారు. కార్యక్రమం నిర్వహణకు సంపూర్ణ సహకారం అందించిన యూనివర్సిటీ వైస్ చాన ్సలర్ మనోన్ కె. ఆరోరాకు కృతజ్ఞతలు తెలిపారు. పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేసి ప్రభుత్వ ఆస్పత్రికి సహకారం అందించిన ఏపి ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ పనితీరు ప్రశంసనీయమని జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి కొనియాడారు. ఈ సందర్భంగా వైస్ చాన ్సలర్ మనోజ్‌కుమార్ అరోరాను దుశ్శాలువాతో గౌరవించి జ్ఞాపికను ప్రధానం చేశారు. రక్తదాన శిబిరంలో మొత్తం 220మంది రక్తదానం చేశారనీ, ఇందులో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొనడం విశేషమని యూనివర్సిటీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సీహెచ్ లక్ష్మీరాజ్యం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రొ వైస్‌చాన్సలర్ ఆచార్య డి. నారాయణరావు, రిజిస్ట్రార్ ఆర్ ప్రేమ్‌కుమార్, డైరెక్టర్లు మనీష్‌కుమార్, అనూప్‌సింగ్ సూర్యవంశీ, అనిల్ నిగమ్, రేవతి బాలకృష్ణ పాల్గొన్నారు.

## నూతన ఓటర్ల నమోదులో ఏపి ఎస్‌ఆర్‌ఎం ఫస్ట్-ప్రశంసాపత్రాన్ని అందజేసిన కలెక్టర్, ఐజి

**మంగళగిరి, జనవరి 25, ప్రభాతవార్త :** నూతన ఓటర్లుగా ఎక్కువమందిని నమోదుచేసిన ఏపి ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీని గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాలరెడ్డి అభినందించారు. ఉత్తమ నూతన ఓటర్ల నమోదు విద్యా సంస్థగా ఎంపికచేసి ప్రశంసాపత్రాన్ని, జ్ఞాపికను అందజేశారు. 13వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మధ్యాహ్నం గుంటూరు కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో గుంటూరు రేంజ్ ఐజి త్రివిక్రమవర్మలు కలసి యూనివర్సిటీ స్టూడెంట్స్ అఫైర్ ్స డైరెక్టర్ అనిల్ నిగమ్ ప్రశాంసాపత్రాన్ని, జ్ఞాపికను ప్రధానం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం సమర్థవంతమైన నాయకులను ఎన్నుకునేందుకు ఓటు వజ్రాయుధమని దీని ్ని సద్వినియోగం చేసుకునేందుకు యువత ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఎక్కువమంది యువతను ఓటర్లుగా నమోదుచేసే విషయంలో రెవిన్యూ యంత్రాంగానికి సహకారం అందించిన యూనివర్సిటీ యాజమాన్యాన్ని ఐజి త్రివిక్రమవర ్మ అభినందించారు.



## బొగ్గారపు బ్రహ్మానందంకు సత్కారం



**నరసరావుపేట, జనవరి 25 ప్రభాతవార్త :** విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో విశ్వజనని ఫౌండేషన్ ఛైర్మన్ బొగ్గారపు బ్రహ్మానందంకు బుధవారం సత్కారం జరిగింది. పరసపరిమళ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఛైర్మన్ పరిమళ మాట్లాడుతూ కళాకారులకు సామాజిక సేవా రంగంలో విశిష్ఠ సేవలు అందించిన వారికి పురస్కారాలు అందజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమానికి అతిథులుగా సినిమా రంగానికి చెందిన ఓంకార్, క్రాంతి హాజరయ్యారని తెలిపారు. సేవా రంగంలో బొగ్గారపు బ్రహ్మానందంకు అవార్డును అందజేశారు. అవార్డు గ్రహీత బ్రహ్మానందం మాట్లాడుతూ కార్యక్రమ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. సామాజిక సేవలో తనవంతు బాధ్యతగా నిర్వహిస్తున్న కార్యక్రమాలకు సహకారం అందిస్తున్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తనకు సత్కారం నిర్వహించడంతో సమాజ సేవలో తనకు మరింత బాధ్యత పెరిగిందని బొగ్గారపు బ్రహ్మానందం ఈ సందర్భంగా తెలియజేశారు.

## నారా లోకేష్‌ను కలిసిన టిడిపి సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య



**నరసరావుపేట, జనవరి 25 ప్రభాతవార్త :** యువగళం పేరుతో రాష్ట్రంలో పాదయాత్ర చేయనున్న తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను ఆ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పాదయాత్ర విజయవంతం కావాలని ఈ సందర్భంగా కొల్లి బ్రహ్మయ్య ఆకాంక్షించారు. అదే విధంగా పల్నాడు జిల్లాలో ప్రసిద్ధిచెందిన శ్రీకృష్ణపరమాత్ముని ఇస్కాన్ దేవాలయం నుండి ప్రత్యేక ఫోటోను ఈ సందర్భంగా నారా లోకేష్‌కు కొల్లి బ్రహ్మయ్య అందజేశారు. నారా లోకేష్ పాదయాత్రతో రాష్ట్ర రాజకీయాలు మలుపుతిరగనున్నట్లు తెలిపారు. లోకేష్ పాదయాత్ర సూపర్ హిట్ చేసేందుకు అన్నివర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా, రాష్ట్ర భవిష్యత్తే లక్ష్యంగా, యువతకు ఉపాధి కల్పనే ధ్యేయంగా పాదయాత్ర జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని సమస్యలకు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ద్వారానే పరిష్కారం లభిస్తుందని ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య తెలియజేశారు.

## రాష్ట్ర భవిష్యత్తు కోసమే లోకేష్ పాదయాత్ర

**నరసరావుపేట టౌన్, జనవరి 25 ప్రభాతవార్త :** రాష్ట్ర భవిష్యత్తు కోసమే తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రాష్ట్రంలో పాదయాత్ర చేస్తున్నారని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు.



స్థానిక 29వ వార్డులో డాక్టర్ అరవింద్ బాబు బుధవారం పర్యటించి స్థానికులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే కాలంలో యువత బాగుండాలని తెలుగుదేశం పార్టీ కోరుకుంటుందన్నారు. నారా లోకేష్ పాదయాత్రతో రాష్ట్ర రాజకీయాలు పూర్తిగా మారిపోతాయన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ప్రజా వ్యతిరేక పాలన నడుస్తుందన్నారు. ఏ వర్గానికి వైకాపా ప్రభుత్వం న్యాయం చేయలేదన్నారు. ధరలు పెరిగిపోవడంతో ప్రజలు విలవిలలాడుతున్నారన్నారు. ప్రజల బాధలు, సమస్యలు ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ప్రజల అవసరాలను, సంక్షేమాన్ని గాలికి వదిలేసి వైకాపా నాయకులు స్వార్థ రాజకీయాలు చేస్తున్నారని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వనమా పవన్ తదితరులు పాల్గొన్నారు.

## 26న కొండవీడు ఇ.యన్.టి.హాస్పటల్‌లో ఉచిత వైద్య శిబిరం

**నరసరావుపేట, జనవరి 25 ప్రభాతవార్త :** 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కొండవీడు ఇ.యన్.టి. హాస్పటల్‌లో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత ఓపి చూస్తామని హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి తెలియజేశారు.



గత 23 సంవత్సరాల నుండి ఆగస్టు 15, అక్టోబర్ 2, జనవరి 26 తేదీలలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు. మూడు నెలల పసి పిల్లలకు ప్రత్యేక వినికిడి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పసి పిల్లలను పేరు పెట్టి పిలిస్తే వారు అటువైపు చూడకుంటే వారికి వినికిడి లోపం ఉందని గుర్తించాలన్నారు. వినపడకపోతే మాటలు కూడా రావన్నారు. తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ కృష్ణనాయుడు, డాక్టర్ వర్షిణి సేవలందిస్తారని తెలిపారు. సమావేశంలో సిఇఓ మస్తాన్‌రెడ్డి, ఆర్డియాలజిస్ట్ రవికుమార్, మేనేజర్ మహేష్, అశోక్, ఫార్మసిస్ట్ స్వామి, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## యూనివర్శిటీ అంతర్ కళాశాలల పోటీలలో కృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ



**నరసరావుపేట టౌన్, జనవరి 25 ప్రభాతవార్త :** యూనివర్శిటీ అంతర్ కళాశాలల పోటీలలో కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభ చూపారు. వివరాలను ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు బుధవారం తెలియజేశారు. క్రాస్ కంట్రీ పోటీలలో తృతీయ స్థానంలో నిలిచారు. బాపట్ల జిల్లా కాజీపాలెంలో జరిగిన ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులను ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లుతో పాటు పి.డి.ఆదిబాబు, అహ్మద్, బాల కోటేశ్వరరావులు అభినందించారు.

## గోగులపాడులో దంపతుల బలవన్మరణం

**రొంపిచర్ల, జనవరి 25 ప్రభాతవార్త :** మండలంలోని గోగులపాడు గ్రామంలో దంపతులు బలవన్మరణానికి పాల్పడిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులకు స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కుటుంబ కలహాల కారణంగానే వారు బలవన్మరణానికి పాల్పడ్డారని తెలిపారు. ఏలూరు వెంకటేశ్వర్లు (68), వీరమ్మ (60) ఆత్మహత్యకు పాల్పడ్డారు. సంఘటనా స్థలాన్ని గ్రామీణ సి.ఐ. భక్తవత్సలరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు పరిశీలించి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా వాగ్దేవి కళాశాల 11వ వార్షికోత్సవ వేడుకలు

**నరసరావుపేట, జనవరి 25 ప్రభాతవార్త :** వాగ్దేవి కళాశాల 11వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ హాజరయ్యారు. కార్యక్రమాలను ప్రిన్సిపాల్ ఓగూరి నాగేశ్వరరావు, డైరెక్టర్లు రాయల శ్రీనివాసరావు, రామకోటేశ్వరరావు, కపల వాయి రాజేంద్రప్రసాద్, అచ్యుతరావులు పర్యవేక్షించారు.



విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ ఎల్.శివశంకర్ మాట్లాడుతూ వాగ్దేవి కళాశాల విద్యార్థుల క్రమశిక్షణను ప్రత్యేకంగా అభినందించారు. తల్లిదండ్రులు, అధ్యాపకుల ఆశయాలను, వారి కలలను నిజం చేసే బాధ్యత విద్యార్థుల దేనని తెలిపారు. విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలలో రాణించాలన్నారు. అదే విధంగా ఆటలకు మంచి ప్రాధాన్యతను ఇవ్వాలని కలెక్టర్ ఎల్.శివశంకర్ సూచించారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలలో ఆటల పోటీలకు సంబంధించి 120కి పైగా బహుమతులను కళాశాల విద్యార్థులు సాధించడం పట్ల కలెక్టర్ శివశంకర్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.

# పల్నాడు జిల్లా వార్త



**పెదకూరపాడు, గురజాల, మాచర్ల, చిలకలూరిపేట, నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,**

## జాతీయ ఓటర్ల దినోత్సవం

**నరసరావుపేట, జనవరి 25 ప్రభాతవార్త :** జాతీయ ఓటర్ల దినోత్సవం స్థానిక భువనచంద్ర టౌన్‌హాల్లో బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్




పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్రతో పాటు పలువురు అధికారులకు సన్మాన పత్రాలను, అవార్డులను కలెక్టర్ ఎల్.శివశంకర్ అందజేశారు. ఎన్నికల నిర్వహణ, విధుల్లో సమర్ధవంతంగా పని చేసిన బూత్‌లెవల్ అధికారులు, అసిస్టెంట్ ఎన్నికల అధికారులను సన్మానించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వారికి ప్రశంసాపత్రాలను అందించారు. ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు ఎంతో విలువైందని తెలిపారు. దేశం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్ళాలంటే ఓటుహక్కును సక్రమంగా వినియోగించుకోవాలని కలెక్టర్ ఎల్.శివశంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, పులిచింతల ప్రాజెక్ట్ అధికారి వసంతబాబు, జిల్లా అధికారులు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు పై విమర్శలకు ఖండన

**నరసరావుపేట, జనవరి 25 ప్రభాతవార్త :** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు పై మాజీ జిల్లా అధ్యక్షులు స్వర్ణ సైదారావు చేసిన విమర్శలను ఆ పార్టీ నాయకులు ఖండించారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నాయకులు సుధాకర్‌బాబు, రంగిశెట్టి రామకృష్ణ, శశికుమార్, హనుమంతరావు, సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. ఎటువంటి విమర్శలు చేసినా సహించబోమన్నారు. భారతీయ జనతాపార్టీ క్రమశిక్షణ కలిగిన పార్టీ అని తెలిపారు. అనవసరమైన వ్యాఖ్యలు చేస్తే రాష్ట్రశాఖ న్యాయ పరమైన చర్యలు తీసుకుంటుందని వారు అన్నారు. వైకాపా ప్రభుత్వానికి మద్దతుగా పని చేయాల్సిన అవసరం బిజెపికి లేదని తెలిపారు. పార్టీ పదవుల్లో ఏళ్ళ తరబడి కొనసాగడానికి బిజెపి రాజరికపు వ్యవస్థ కాదన్నారు. అమరా సైదారావును జిల్లా అధ్యక్ష పదవి నుండి తొలగించగానే ఇటువంటి విమర్శలు చేయడం శోచనీయమని బిజెపి నాయకులు పేర్కొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

### 58 మందికి న్యూరో వైద్య పరీక్షలు



**పిడుగురాళ్ళ, జనవరి 25 ప్రభాతవార్త:** పట్టణంలోని డాక్టర్ అంజిరెడ్డి మల్టి స్పెషాలిటీ వైద్యశాలలో ప్రతి బుధవారం నిర్వహించే ఉచిత న్యూరో సర్జరీ వైద్య శిబిరంలో భాగంగా లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యాన వైద్య శిభిరం నిర్వహించారు. ఎంఎస్ జనరల న్యూరో సర్జన్ డాక్టర్ గుమ్మడి విద్యా సాగర్ మెదడు, వెన్నెముక, నరాల బలహీనత, న్యూరో, ఎండోస్కోపి, మెడ నొప్పి, తిమ్మిర్లు తదితర సమస్యలతో వచ్చిన 65 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు జరిపారు. అలాగే ప్రతి శుక్రవారం కార్డియాలజీ విభాగంలో ఉచిత వైద్య శిభిరాన్ని అంతర్జాతీయ కార్డియాలజిస్ట్ డాక్టర్ కోట శబరిగిరీష్ ఆధ్వర్యాన నిర్వహించనున్నారు. ఆరోగ్యశ్రీ కార్డుదారులకు ఉచిత సర్జలీలు చేయనున్నారు. మరిన్ని వివరాలకు సెల్: 7386041722ను సంప్రదించాలన్నారు.

## యూటీఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక





**పిడుగురాళ్ళ, జనవరి 25 ప్రభాతవార్త:** పిడుగురాళ్ళ పట్టణంలో బుధవారం యూటీఎఫ్ మండల నూతన కమిటిని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షునిగా ప్రసాదరావు, అధ్యక్షునిగా సాంబశివరావు, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసరావు, సహాధ్యక్షులుగా ఫిరోజ్‌బాషా, రత్నకుమారి, కోశాధికారిగా బాజి, ఆడిట్ కమిటి కన్వీనర్‌గా సుబ్బారావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కమిటికి సీనీయర్ యూటీఎఫ్ నేతలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివశంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి విజయసారధి, కోశాధికారి జేవీడీ నాయక్, ఆడిట్ కమిటి కన్వీనర్ జమాల్, శ్రీనివాసరావు, సాంబశివరావు పాల్గొన్నారు.

## కిడ్స్ పాఠశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం



**మాచర్ల, జనవరి 25 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని కిడ్స్ పాఠశాలలో బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ రామకృష్ణశాస్త్రి నేతృత్వంలో విద్యార్థులకు మాక్ ఎలక్షన్ జరిపారు. ఈ కార్యక్రమాన్ని ఎంఈవో వేముల నాగయ్య పర్యవేక్షించారు. విద్యార్థులకు ఎలక్షన్ పట్ల అవగాహన, ఓటు ప్రాముఖ్యత, ఓటు వేసే విధానం తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కేసీపీ సీనియర్ జనరల్ మేనేజర్ బీవీపీఎస్ చౌదరి, జాయింట్ సెక్రటరీ రమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మాజీ హోంగార్డు రమేష్‌కు గాయాలు

**మాచర్ల క్రైం, జనవరి 25:** రోడ్డు ప్రమాదంలో మాజీ హోంగార్డు గాయాలపాలైన సంఘటన మాచర్ల మండలం విజయపురిసౌత్ ఎస్ఐ టర్నింగ్ వద్ద బుధవారం జరిగింది. మాజీ హోంగార్డు ఆదిరాల రమేష్ ద్విచక్ర వాహనంపై సాగర్ నుంచి మాచర్లకు వస్తుండగా ఎస్ టర్నింగ్ వద్ద బైకు అదుపుతప్పి కింద పడింది. ఈ సంఘటనలో రమేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అటుగా వస్తున్న వాహనదారులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అంబులెన్స్‌లో రమేష్‌ను మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం రమేష్‌ను గుంటూరులోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## 30న వినుకొండకు సీఎం జగన్ రాక



**వినుకొండ, జనవరి25, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ నెల 30వ తారీఖున వినుకొండకు రానున్నారు. జగనన్న చేదోడు పథకం అందజేత సభను నిర్వహించనున్నారు. బుధవారం ఈ మేరకు సీఎం సభ ఏర్పాటు స్థల పరిశీలను జిల్లా కలెక్టర్ శివశంకర్, జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడులు పరిశీలించారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి

**నూజెండ్ల, జనవరి25, ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి రైతు మృతి చెందిన సంఘటన మండలలోని కమ్మవారిపాలెం సమీపంలోని ఆంజనేయస్వామి దేవాలయం వద్ద చోటు చేసుకుంది. దాట్లవారిపాలెంకు చెందిన రైతు మక్కెళ్ళ వెంకటేశ్వర్లు (32) తన పొలానికి విద్యుత్ మోటారు వేసి వస్తున్న క్రమంలో పక్కనే ఉన్న మొక్కజొన్న పొలం సోలార్ ఫెన్సింగ్‌కు తగలడంతో విద్యుత్ సరఫరా జరిగి అక్కడికక్కడే కుప్పకూలిపడిపోయాడు. ఎంత సేపటికి ఇంటికి రాకపోవడంతో బంధువులు పొలం వద్దకు వెళ్ళగా అపస్మారక స్థితిలో ఉన్న వెంకటేశ్వర్లును నూజెండ్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైదు ్యలు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు ఎ నిర్ధారించారు. మృతునికి భార్య, 5 నెలల బాబు ఉన్నారు.

## వెన్నెల నేత్రాలయంకు జాతీయ స్థాయి గుర్తింపు




**వినుకొండ, జనవరి25, ప్రభాతవార్త:** నాణ్యతా ప్రమాణాలతో అత్యుత్తమ కంటి వైద్య సేవలు అందిస్తున్న వెన్నెల నేత్రాలయంకు జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. ఢిల్లీకి చెందిన నేషనల్ అక్రిడేషన్ బోర్డు ఫర్ హాస్పిటల్ అండ్ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ (ఎన్ఏబిహెచ్) సంస్థకు చెందిన వైద్య బృందం పలు దఫాలుగా వెన్నెల నేత్రాలయంను సందర్శించి రోగులపై ప్రత్యేక శ్రద్ధ, మెరుగైన వైద్యం, నర్సింగ్ కేర్, నాణత్యా ప్రమాణాలు పాటించడం వంటి పలు అంశాలను పరిశీలించి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు గుర్తించారు. ఈ మేరకు హాస్పిటల్ అధినేత డాక్టర్ దస్తగిరికి ఎన్ఏబిహెచ్ అక్రిడేషన్ను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు పుర ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## తెలుగుయువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా షేక్ జానీ



**వినుకొండ, జనవరి25, ప్రభాతవార్త:** తెదేపా తెలుగుయువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా పట్టణానికి చెందిన షేక్ జానీ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకు, ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబుకు, పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులుకు జానీ కృతజ్ఞతలు చెప్పారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను శక్తి వంచన లేకుండా నిర్వర్తించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా తెలుగుయువత నాయకులు, తెదేపా నాయకులు జానీకి అభినందనలు తెలిపారు.

## విద్యావాలంటీర్లకు రూ.1.98వేలు చెక్కు అందజేత

**దాచేపల్లి, జనవరి 25, ప్రభాతవార్త:** మండలంలోని పెదగార్లపాడు జెడ్పీ పాఠశాలలో చెట్టినాడ్ ఫ్యాక్టరీ సియస్ఆర్ కార్యక్రమాల్లో భాగంగావిద్యావాలంటీర్లకు ఒక లక్ష తొభైఎనిమిది వేల రూపాయల శాలరీలను బుధవారం చెట్టినాడ్ యాజమాన్యం చెక్కు ద్వారా అందజేయడం జరిగింది. చెట్టినాడ్ ఫ్యాక్టరీ నుండి జెపి వర్క్సుసిహెచ్. సీతారాములు చెక్కును జడ్పీ హైస్కూల్ ప్రిన్సిపాల్, పంచాయితీ సెక్రటరీ కొప్పుల రవికి అందజేయడం జరిగింది.



ఈ కార్యాక్రమంలో చెట్టినాడ్ ఫ్యాక్టరీ ఆర్.లక్ష్మణ్, జియం.ఆర్వియస్ఎన్ మూర్తి, సియస్ఓ షేక్.అన్వర్, మేనేజర్ హెచ్ఆర్, పెదగార్లపాడు సర్పంచ్ కె.వరలక్ష్మీ, పి.శివ, తదితరులుపాల్గోన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

**మాచర్ల, జనవరి 25 ప్రభాతవార్త:**

నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తామని ప్రభుత్వ విప్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని 9వ వార్డులో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్నప్పటికీ ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలని శ్రమిస్తుందన్నారు. రైతులకు రైతు భరోసా, మహిళలకు వైఎస్ఆర్ చేయూత, విద్యార్థులకు అమ్మఒడి, అర్హులకు నివేశిత కల్పించిన ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు. పేదల అభ్యున్నతి కోసమే ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పేద ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్ధేశ్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న నవరత్నాలు అందిరికీ అందేలా కృషి చేస్తున్నామన్నారు. ఇచ్చిన హామీలన్నింటినీ పూర్తిస్థాయిలో అమలు పరిచామని, ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరాలన్నదే తమ లక్ష్యమన్నారు. వార్డుకు చేరుకున్న ఎమ్మెల్యే పీఆర్కేకు పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బోయ రఘురామిరెడ్డి, మాజీ ఛైర్మన్ కిషోర్, అబ్దుల్ జలీల్, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతా

### మార్కెట్‌యార్డు ఛైర్మన్ వెంకటేశ్వరరెడ్డి

**మాచర్ల, జనవరి 25 ప్రభాతవార్త:** ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తనపై నమ్మకం ఉంచి మార్కెట్‌యార్డు ఛైర్మన్ పదవిని కట్టబెట్టారు.. ఎమ్మెల్యే పీఆర్కే తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని మార్కెట్‌యార్డు ఛైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని చక్రధర్ డిగ్రీ కళాశాలలో వెంకటేశ్వరరెడ్డిని రెడ్డి జన సేవా సమితి ఆధ్వర్యాన దుశ్శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యసాయ సలహా మండలి ఛైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, రెడ్డి జన సేవా సమితి అధ్యక్షుడు వెన్నం వెంకటరెడ్డి, గౌరవాధ్యక్షుడు కోలా నరసింహారెడ్డి, సీహెచ్ వెంకటేశ్వరరెడ్డి, శీలం మల్లారెడ్డి, నాగిరెడ్డి, మహేశ్వరరెడ్డి, చెంచిరెడ్డి, పొట్లపాటి వెంకటరెడ్డి, గిరివర్ధనరెడ్డి, శొంఠిరెడ్డి నాగిరెడ్డి, రఘురామిరెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లిలో గ్రామంలో జరిగే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**కారంపూడి, జనవరి 25 ప్రభాతవార్త:**

మండలంలోని చింతపల్లి గ్రామంలో ఈనెల 27వ తేదీ నుంచి జరుగు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈనెల 27వ తేదీ నుంచి నాలుగు రోజులపాటు చింతపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, నవరత్నాలు గురించి గ్రామంలో ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు పంగులూరి రామకృష్ణయ్య, గ్రామ సర్పంచ్ శ్రీనివాసరావు, సూరె చెంచారావు, అమరయ్య, చిరుమామిళ్ల నరసింహారావు, సూరె మోషయ్య, భాస్కరరెడ్డి, షేక్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.



# వెంకీ మూవీ టైటిల్ 'సైంధవ్'

విక్టరీ వెంకటేష్ తన ల్యాండ్ మార్క్ 75వ చిత్రం కోసం హిట్‌తో విజయాలను అందించిన టాలెంటెడ్ దర్శకుడు శైలేశ్ కొలనుతోచేతులు కలిపారు. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్ పై వెంకట్ బోయనపల్లి ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తమ గత చిత్రాలతో బ్లాక్‌బస్టర్‌లను అందించిన స్టార్, దర్శకుడు, నిర్మాత నుంచి దేశవ్యాప్తంగా ఆకట్టుకునేలా రూపొందిస్తున్న



ఈచిత్రంపై సహజంగానే అంచనాలు భారీగా ఉన్నాయి.. కాగా మేకర్స్ బుధవారం టైటిల్ పోస్టర్, గ్లింప్స్ ద్వారా ఈ ప్రాజెక్టును అధికారికంగా అనౌన్స్‌చేశారు. ఈ చిత్రానికి సైంధవ్ అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారుచేశారు. వెంకటేష్ పవర్‌ఫుల్ లుక్‌లో చేతిలో తుపాకీ పట్టుకుని టెర్రిఫిక్‌గా కన్పించారు. బ్యాగ్రౌండ్‌లో ఒక కారు, పేలుడును చూడవచ్చు. టైటిల్ పోస్టర్‌లో సైంధవ్ యాక్షన్‌లో ఎక్కువగా ఉంటుందని వెంకటేష్ ఇంటెన్స్ పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది.. వెంకటేష్ ఒక మెడిసిన్ వయాల్ ఉన్న కూల్‌బాక్స్‌తో చంద్రప్రస్థ అనే ఓడరేవు ప్రాంతంలోకి ఎంటరై, అక్కడ కంటైనర్ నుంచి తుపాకీని బయటకు తీస్తాడు.. చివరగా గూండాల గ్యాంగ్‌ను ఉద్దేశించి, నేనిక్కడే ఉంటారా. ఎక్కడికి వెళ్లను. రమ్మను.. అంటూ హెచ్చరించటం గ్లింప్స్‌లో ప్రజెంట్ చేశారు. ఈచిత్రం వెంకటేష్ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్ చిత్రంగా రూపొందుతోంది.. ఇతర వివరాలను త్వరలో ప్రకటించనున్నారు. సైంధవ్ చ్త్రిరాన్ని అన్ని దక్షిణాది భాషలతోపాటు హిందీలో కూడ విడుదల కానుంది.

# అప్పటి భావాలకు..ప్రతిరూపం..

## నాటు..నాటు ..నా బాల్యం, నా గ్రామం, నా కుటుంబం

ఆర్ఆర్ఆర్.. ఫిల్మ్ఇండస్ట్రీలో పరిచయం అక్కర్లేని మూవీ టైటిల్.. ఈచిత్రంలో నాటు.నాటు సాంగ్ ఆస్కార్‌కి బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరీకి నామినేట్ అయిన విషయం తెలిసిందే.. చాలా ఏళ్ల తర్వాత ఒక ఇండియన్ సినిమా ఆస్కార్‌కు నామినేట్ అవ్వటంతో ఇండియన్ మూవీ లవర్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈచిత్రంలోని నాటు నాటు.. పాటుదేశ వ్యాప్తంగా మార్మోగు తోంది.. పాటలోని సాహిత్యం. డాన్స్, సంగీతం,, గానం..ఇలా అన్నీ అద్భుతంగా ఒనగూరాయి.. ఇదిలా ఉండగా ఈపాటకు సాహిత్యం అందించిన చంద్రబోస్ స్పందించారు.. నాటు నాటు ఆస్కార్‌కు నామినేట్ అవ్వటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ అవకాశం ఇచ్చిన కీరవాణిగారికి , రాజమౌళిగారికి కృతజ్ఞతలు అని తెలిపారు. చిన్న పల్లెటూరు నుంచి వచ్చిన నాలాంటి రచయితకు ఇది గొప్ప విజయం అన్నారు. ఈ పాట రాయటానికి చాలా సమయం పట్టిందన్నారు.. పాటలోనేను



ఉపయోగించిన ప్రతి పదం కూడ నా బాల్యం, నా గ్రామం, నా కుటుంబం నుంచి నేర్చుకున్నదే అన్నారు. నా మనసులోని అప్పటి భావాలకు అక్షర రూపం ఇచ్చానన్నారు. షార్ట్‌లో చోటు దక్కించుకున్న సమయంలోనే ఆనందంగా కల్గిందన్నారు. అవతార్ లాంటి సినిమాలోని పాటతో నాటు..నాటు పోటీ పడటం గొప్పవిషయంగా చెప్పారు.. నాటు నాటు. పాటకు కీరవాణి స్వరాలు అందించారని, ప్రేమ్‌దీక్షిత్ మాస్టర్ కొరియోగ్రఫీ అందించారని తెలిపారు.. రాహుల్ సిప్లిగంజ్ గాత్రం అందించారని పేర్కొన్నారు. రాజమౌళి ఈ పాటను అత్యంత విభిన్నమైన నేపథ్యంలో తెరకెక్కించటంతో పాటకు మరింత ఆకర్షణగా నిలిచిందనటంలో సందేహం లేదన్నారు.

# స్టార్‌భామ స్టన్నింగ్ లుక్

బాలీవుడ్ స్టార్‌భామ, టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లి సతీమణి అనుష్క శర్మ.. రోజురోజుకీ తన గ్లామర్‌డోస్‌ను పెంచేస్తున్నారు.. రబ్‌నే బనాతే జోడీ మూవీతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ బ్యూటీ. వివాహం అనంతరం తల్లి అయ్యాక మరింత అందంగా కన్పిస్తోందని అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. ఇదిలా ఉండగా ఆమె తన అభిమానులకు ఎప్పటికపుడు లేటెస్ట్ ఫొటోలను పోస్ట్ చేస్తూ పంచుకుంటున్నారు. 63 మిలియన్ల ఫాలోవర్స్‌ను సొంతం చేసుకున్నారామె. లేటెస్ట్‌గా కొన్ని ఫొటోలను ఆమె షేర్ చేశారు. పసుపు రంగులో షాట్ టాప్ విత్ జీన్స్‌తో ట్రెండీ లుక్ కన్పించారామె.. వాతావరణం కూల్‌గా ఉన్నా లోపల అంతా హిట్‌గా ఉందని చెప్పారామె.. ప్రస్తుతం ఈ ఫొటో వైరల్‌అయి



అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. లక్షల్లో లైకులు వేలల్లో కామెంట్లు వచ్చిపడుతున్నాయి.. కెరీర్ పరంగా చూస్తే తాజాగా బాంబే వెల్వెట్ అనే మూవీతో బిజీగా ఉన్నారామె.



# సక్సెస్ సెలబ్రేషన్స్ డేట్ ఫిక్స్

మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన తాజా చిత్రం వాల్తేరు వీరయ్య.. బాబీ దర్శకత్వం వహించారు. అవుట్‌అండ్ అవుట్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా విడుదలై సంచలన విజయం అందుకుంది.. ఈచిత్రంలో రవితేజ పవర్‌ఫుల్ పాత్రలో కన్పించిన సంగతి విదితమే. మైత్రీ మూవీ మేకర్స్ పై నిర్మించారు. ఈచిత్రం ఇపుడు మెగాబ్లాక్‌బస్టర్‌గా నిలిచింది.. బాక్సాఫీసు వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తోంది.. ఈచిత్రం బ్లాక్ బస్టర్ విజయం సాధించటంతో యూనిట్ సక్సెస్ సెలబ్రేషన్స్‌ను ప్రారంభించనున్నారు. 'వీరయ్య విజయ విహారం' పేరుతో ఈనెల 28న వరంగల్ జిల్లాలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ హన్మకొండలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.. ఈచిత్రంలో శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటించింది.. కేథరిన్ థ్రెస్సా మరోపాత్రలో కన్పించారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించిన సంగతి తెలిసిందే.




# 'ఋషి వనంలోన..'

## 'శాకుంతలం' నుంచి రొమాంటిక్ సాంగ్

స్టార్ హీరోయిన్ సమంత నటించిన తాజా పాన్‌ఇండియా మూవీ శాకుంతలం.. ఫిబ్రవరి 17న ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, హిందీ, తమిళ, కన్నడ,మలయాళ భాషల్లో విడుదల కానున్న సంగతి తెలిసిందే. కాళిదాసు రచించిన శాకుంతలం ఆధారంగా ఎపిక్ ఫిల్మ్ మేకర్ గుణశేఖర్ రూపొందించిన పౌరాణిక ప్రేమకావ్యం శాకుంతలం.. ప్రతిఫ్రేమ్‌ను అత్యద్భుతంగా తెరకెక్కించే గుణశేఖర్ మరోసారి దీన్ని విజువల్ వండర్‌తో పాన్‌ఇండియా ప్రేక్షకులను మెస్మరైజ్ చేయటానికి సిద్ధమవుతున్నారు.. ఈమూవీ ప్రమోషన్స్ పెద్దఎత్తున సాగుతున్నాయి. అందులో భాగంఆ విడుదలైన మూవీ ట్రైలర్..మల్లికా మల్లికా.. సాంగ్ సోషల్‌మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేసింది.. ఈ నేపథ్యంలో బుధవారం యూనిట్ ఈచిత్రం నుంచి ఋషి వనంలోన.. పాటను విడుదల చేసింది.. మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందిస్తున్నారు.. దుష్యంతుడు, శకుంతల మధ్య ఉండే ప్రేమను తెలియజేసే ఈ పాట అందరి హృదయాలను ఆకట్టుకుంటోంది..ఈ పాటలో కన్పించే ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్ విజువల్స్ ప్రేక్షకులను మైమరపింపజేస్తుంది.. ఈ ఇన్‌టెన్స్ క్యాచీ సాంగ్‌ను సిద్ శ్రీరామ్, చిన్మయి ఎంతోశ్రావ్యంగా ఆలపించారు. శ్రీమణి పాటను రాశారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ దిల్‌రాజుసమర్పణలో గుణ టీం వర్క్స్ బ్యానపై నీలిమ గుణ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.

# రా ఏజెంట్ పాత్రలో

షారూక్‌ఖాన్. ఇపుడు తన అభిమానులకు పఠాన్ రూపంలో ఒక బంపర్ ఆఫర్ వచ్చింది.. సిద్ధార్థ్ ఆనంద్ డైరెక్షన్‌లో దీపికా పడుకొనే హీరోయిన్‌గా తెరకెక్కించిన చిత్రం పఠాన్ ఇపుడు ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన సంగతి విదితమే. ఈ మూవీలో జాన్‌అబ్రహం ప్రధాన పాత్రలో



నటించారు. ఈ మూవీని యష్‌రాజ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఆదిత్య చోప్రా నిర్మించారు.. తెలుగుతో పాటు హిందీ, తమిళ భాషల్లో విడుదలైంది.. ఈసినిమా ఆద్యంతం ఆకట్టుకునే సాగిందని అంటున్నారు. ఇందులో ఆయన ఒక రా ఏజెంట్ పాత్రలో కన్పించారు. విడుదలైన అనంతరం ప్రేక్షకులకు విపరీతంగా నచ్చేసింది.. బాలీవుడ్‌తోపాటు ప్రేక్షకులందరూ ఇపుడు ఈసినిమా గురించే మాట్లాడుకుంటున్నారు.. మంచి పాజిటివ్ రివ్యూలు రావటంతో వసూళ్ల భారీస్థాయిలో ఉండవచ్చని అంటున్నారు.

# పోస్ట్‌ప్రొడక్షన్‌లో 'అగ్నినక్షత్రం'

లక్ష్మీప్రసన్న పిక్చర్స్, మంచు ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై కలెక్షన్ కింగ్ మోహన్ బాబు , మంచు లక్ష్మి సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం అగ్నినక్షత్రం.. షూటింగ్ పూర్తిచేసుకున్న ఈచిత్రం ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోంది.. ఫస్ట్‌టైమ్ డాక్టర్ మోహన్‌బాబు , ఎవర్ చార్మింగన మంచు లక్ష్మి ప్రసన్న కలసి తెర పంచుకుంటున్న ఈచిత్రంలో విలక్షణ నటుడు



సముద్ర ఖని కీలకపాత్రలో నటిస్తున్నారు. మలయాళంలో ఎన్నో విభిన్న పాత్రలు పోషించిన మలయాళ నటుడు సిద్ధిక్, ప్రముఖ యువ హీరో విశ్వంత్, చైత్రశుక్లతోపాటు భారీ తారాగణం కీలకపాత్రలు పోషించారు..వంశీ కృష్ణ మళ్ల దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రానికి అచ్చు రాజామణి సంగీతం అందిస్తున్నారు. శరవేగంగా పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈసినిమా ఒక సీట్ ఎడ్జ్ థ్రిల్లర్ అని, ఇంట్రెస్టింగ్ ఫైట్స్‌తో ఆకట్టుకుంటుందని దర్శకుడు వంశీకృష్ణ తెలిపారు.

# నాని 'దసరా' టీజర్ రిలీజ్ డేట్

నాచురల్‌స్టార్ నాని మోస్ట్ అవైటెడ్ మాస్ యాక్షన్ మూవీ 'దసరా'.. మార్చి 30న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ విడుదలకు సిద్ధమవుతోంది.. నాని కెరీర్‌లో తొలి పాన్‌ఇండియా చిత్రమిది..నూతన దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్నారు. ఈసినిమా ప్రొడక్షన్ పనులు ఇప్పటికే పూర్తికాగా, పోస్ట్‌ప్రొడక్షన్ పనులు కూడ శరవేగంగా జరుగుతున్నాయి... తాజాగా మేకర్స్ బిగ్ అనౌన్స్‌మెంట్‌తో వచ్చారు. జనవరి 30న విడుదల కానున్న ఈసినిమా టీజర్‌కు సంబంధించిన అనౌన్స్‌మెంట్ ఇది.. అనౌన్స్‌మెంట్ వీడియోలో మధ్య వయస్కుడైన గ్రామస్థుడు బీడీ వెలిగించి, అగ్గిపుల్లను విసిరినపుడు మంటలు చెలరేగుతాయి.. ఆ మంటల్లో టీజర్ తేదీని రివీల్ చేయటం చాలా





ఆసక్తికరంగా ఉంది.. కీర్తిసురేష్ హీరోయిన్‌గా నటిస్తోంది.. దీక్షిత్‌శెట్టి కీలకపాత్రలో కన్పించనున్నారు.. శ్రీలక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈచిత్రాన్ని భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. సముద్రఖని, సాయికుమార్, జరీనా వహాబ్ నటిస్తున్నారు. ఈచిత్రం తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.

# సుకుమార్ ఇంట్రెస్టింగ్ పోస్ట్



ఆర్ఆర్ఆర్ మూవీతో హాలీవుడ్‌లోనూ రాజమౌళి పేరు మార్మోగుతోంది.. టాలీవుడ్‌కు చెందిన మరో దర్శకుడు సుకుమార్ మరోసారి రాజమౌళిపై ఆసక్తికరమైన పోస్ట్‌పెట్టారు. ఇపుడది వైరల్‌గా మారింది.. తాను ఎపుడు తన టీంతో డిస్కస్ చేసే టేబుల్ మీట్ వద్ద ప్రిన్సిపాల్ సీట్‌ను ఎపుడూ ఖాళీగానే వదిలేస్తూ ఉంటామని, అయితే అది ఎందుకు అనేది ఇపుడు అర్థమైందన్నారు. ఆ కుర్చీకి అర్హులు రాజమౌళి గారు మాత్రమే అని అది ఇపుడే కాదు. భవిష్యత్‌లో కూడ అది మీకు మాత్రమే చెందుతుంది అని సుకుమార్ తన ఉన్నత మనసుని చాటుకుని ..నాటు నాటు సాంగ్ ఆస్కార్‌కు వెళ్లిన సందర్భంగా యూనిట్‌కు కంగ్రాట్స్ తెలిపారు. సుకుమార్ పెట్టిన ఈ పోస్ట్ ఇపుడు ఆసక్తిగా మారింది.

# వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా..

ప్రముఖ దర్శకుడు మణిరత్నం దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం పొన్నియిన్ సెల్వన్... హిస్టారికల్ యాక్షన్ అడ్వంచరీగా రూపొందింది.. విక్రమ్, ఐశ్వర్యరాయ్ బచ్చన్, జయం రవి, కార్తీ, త్రిష, జయరామ్, ఐశ్వర్య లక్ష్మి, శోబిత దూళిపాళ్ల, ప్రభు, ఆర్.శరత్‌కుమార్, విక్రమ్ ప్రభు, ప్రకాష్‌రాజ్ తదితరులు నటించారు. ఈచిత్రం థియేటర్లలో విడుదల అయ్యి బాక్సాఫీసు




వద్ద భారీ వసూళ్లను రాబట్టుకోవటమే కాకుండా గొప్ప సెన్సేషన్‌ను క్రియేట్ చేసింది. ఈచిత్రం ఇపుడు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌కు రెడీ అవుతోంది.. త్వరలో జెమినీ టీవిలో వరల్డ్ టెలివిజన్ , ప్రీమియర్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది.. మద్రాసు టాకీస్, లైకా ప్రొడక్షన్స్ పతాకంపై భారీస్థాయిలో నిర్మించారు.. ఏఆర్ రెహమాన్ సంగీతం అందించారు.

# తూర్పు లద్దాఖ్‌లో 26 గస్తీ పాయింట్లు కోల్పోయాం



## కేంద్రానికి లేహ్ ఎస్‌పి నివేదిక - బఫర్‌జోన్ల పేరుతో ఆక్రమణకు చైనా యత్నం

**న్యూఢిల్లీ, జనవరి 25:** తూర్పు లద్దాఖ్‌లోని మొత్తం 65 గస్తీ పాయింట్లలో 26 కోల్పోయామని అక్కడి సీనియర్ అధికారి ఒకరు ప్రభుత్వానికి గత వారం నివేదిక అందించారు. ఈ విషయాన్ని జాతీయ మీడియా సంస్థలు వెల్లడించాయి. ప్రస్తుతం తూర్పు లద్దాఖ్ కారాకోరం పాస్ నుంచి చుమూర్ వరకు మొత్తం 65 పెట్రోలింగ్ పాయింట్లు ఉన్నాయి. వాటిలో భారత సాయుధ బలగాలు క్రమం తప్పకుండా గస్తీ నిర్వహించాలి. కానీ, 26 చోట్లకు మన బలగాలు వెళ్లలేకపోతున్నాయ్ఞు అని లేహ్ ఎస్పి పిడి నిత్య కేంద్రానికి పంపిన నివేదికలో పేర్కొన్నారు. ఈ నివేదికను ఆమె గతవారం ఢిల్లీలో జరిగిన పోలీస్ అధికారుల సదస్సులో కేంద్రానికి సమర్పించారు. ఆ సదస్సులో ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్‌షా, ఎన్ఎస్ఎ అజిత్ దోబాల్ కూడా పాల్గొన్నారు. భారత్ గస్తీ నిర్వహించలేకపోతున్న భూభాగాలను కలిపేసుకునేందుకు చైనా యత్నిస్తోందని ఆ నివేదికలో హెచ్చరించారు. ఆ ప్రాంతాల్లో బఫర్‌జోన్లను సృష్టించి సరిహద్దులను వెనక్కి నెడుతోందని పేర్కొన్నారు. అంగుళం తర్వాత అంగుళం ఆక్రమించే ఈ వ్యూహాన్ని సలామీ స్లైసింగ్ అంటారని నివేదికలో పేర్కొన్నారు. బఫర్ జోన్లలోని ఎత్తైన శిఖరాల్లో కెమెరాలు అమర్చి భారత దళాల కదలికల్ని పసిగడుతోంది. బఫర్‌జోన్‌లోకి మన బలగాలు ప్రవేశించగానే చైనా బలగాలు అభ్యంతరం చెబుతున్నాయి. ఆ ప్రదేశాలు తమ భూభాగాలని వాదిస్తున్నాయి. ఆ తర్వాత మరింత బఫర్‌జోన్ ఏర్పాటుకు యత్నిస్తున్నాయని నివేదిక పేర్కొన్నది. చైనా ఏకపక్షంగా సరిహద్దులను మార్చేందుకు యత్నిస్తోందని నెలరోజుల క్రితమే భారత్ ఆరోపించిన నేపథ్యంలో ఈ నివేదిక వెల్లడి కావడం గమనార్హం. గతేడాది డిసెంబర్ 9న భారత్..చైనా బలగాలు ఘర్షణ పడ్డాయి. గల్వాన్ ఘటన తర్వాత రెండు దేశాల బలగాల మధ్య జరిగిన పెద్ద ఘర్షణ ఇదే.

# భారత్ - ఈజిప్టు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం

## అయిదు ఒప్పందాలపై ప్రతినిధుల స్థాయిలో సంతకాలు



**న్యూఢిల్లీ, జనవరి 25:** రాజకీయ, భద్రత, రక్షణ, ఎనర్జి, ఆర్థిక రంగాలకు సంబంధించిన అంశాలపై ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం కోసం ద్వైపాక్షిక సంబంధాలను మరింతగా పెంపొందించే దిశగా బుధవారం భారత్-ఈజిప్టు దేశాలు అంగీకరించాయి. గురువారం జరిగే గణతంత్ర దినోత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరవుతున్న ఈజిప్టు ప్రెసిడెంట్ అబ్దెల్ ఫతాహ్ ఎల్-సిసిని ప్రధాని నరేంద్రమోడీ స్వాగతించారు. ఉభయ దేశాల మధ్య ఉగ్రవాద దళాలు సైబర్ స్పేస్‌ను దుర్వినియోగం ద్వారా అంతకంతకు ముప్పు పెరుగుతున్నదని, ఉగ్రమూకలను, వారి కార్యకలాపాలను అంతమొందించేందుకు పరస్పర సహకారాన్ని మరింతగా దృఢపరుచుకునేందుకు ఇరుపక్షాలు అంగీకరించాయని ప్రధాని మోడీ అన్నారు. ప్రధాని మోడీ, ఈజిప్టు ప్రెసిడెంట్ ఎల్‌సిసి నేతృత్వంలో ప్రతినిధుల స్థాయిలో చర్చలు జరుగుతున్నాయి. ఈ చర్చల్లో రాజకీయ-భద్రత సహకారం, ఆర్థిక కార్యకలాపాలు, శాస్త్రీయ భాగస్వామ్యం, సాంస్కృతి రంగం, ముఖాముఖి సంబంధాలు, అలాగే ప్రాంతీయ, ప్రపంచ అభివృద్ధి అంశాలు వంటివి ఎజెండాలో ఉన్నాయి. వీటిపై విస్తృతస్థాయిలో చర్చలు జరుగుతాయి. ఈజిప్టు-భారత్ మధ్య ఉన్న యేళ్లనాటి బంధానికి ప్రతీకగా ఈసారి భారత్‌లో నిర్వహిస్తున్న జి-20 సదస్సుకు ఈజిప్టును ప్రత్యేక అతిథిగా భారత్ ఆహ్వానించిందని ప్రధాని మోడీ తెలిపారు. తమ ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం కింద రాజకీయ, భద్రత, ఆర్థిక, శాస్త్ర సాంకేతిక అంశాల్లో సుదీర్ఘకాలం కొనసాగేలా సహకార వ్యవస్థను నెలకొల్పనున్నామని ప్రధాని మోడీ అన్నారు. ప్రత్యేకంగా రక్షణ, భద్రత రంగాల్లో ఇండో-ఈజిప్టు మధ్య సహకారం అపరిమితంగా ఉంటుందని ప్రధాని మోడీ ఈ సందర్భంగా ప్రకటించారు. తమ దేశానికి భారత్ నుంచి పర్యాటకులు ఎక్కువగా రావాలని కోరుకుంటున్నామని ఆ దేశ ప్రెసిడెంట్ ఎల్‌సిసి అన్నారు. తమ రెండు దేశాల మధ్య ప్రాచీనకాలం నాటి నాగరికతలు ఉన్నాయన్నారు. ఇదిలా ఉండగా, ప్రతినిధుల స్థాయి చర్చల సందర్భంగా ఉభయ దేశాల ప్రతినిధి బృందాలు సాంస్కృతిక, యువజన వ్యవహారాల్లో సహకారం, సైబర్ సెక్యూరిటీ, ఐటి, పౌర ప్రసారాలకు సంబంధించి ఐదు ఒప్పందాలపై సంతకాలు చేశాయి. సామాన్యుల జీవితాల్లో మెరుగుదలకు తోడ్పడేలా చిన్న, మధ్యతరహా పరిశ్రమల మధ్య డిజిటల్ సంబంధాలు పెంపొందేలా ఓ శాశ్వతమైన ఏర్పాటుకు నాంది పలకాలని తాను ప్రధానమంత్రి మోడీకి విజ్ఞప్తి చేస్తున్నానని ఈజిప్టు ప్రెసిడెంట్ ఎల్‌సిసి అన్నారు. ప్రస్తుత చర్చల్లో రక్షణ రంగంలో సహకారంపై చర్చలు కొనసాగుతున్నాయని, అందుకు ఉదాహరణే తమ సంయుక్త సైనిక విన్యాసాలని ఆయన అన్నారు. అలాగే ఇక్కడి హైదరాబాద్ హౌస్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రసార భారతి, ఈజిప్టుకు చెందిన నేషనల్ మీడియా అథారిటీ మధ్య ఒప్పందంపై ప్రతినిధుల స్థాయిలో సంతకాలు జరిగాయి. తమ దేశాన్ని సందర్శించాల్సిందిగా ప్రెసిడెంట్ ఎల్-సిసి ప్రధాని మోడీని ఈజిప్టుకు ఆహ్వానించారు. అలాగే తమ రెండు దేశాల మధ్య వైమానిక అనుసంధానం దిశగా చొరవ చూపాలని కోరారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 102

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,82,206

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జనవరి25:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 102 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,82,206కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,49,547మంది కోలుకోగా 1922 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,737కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1. 19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,37,075కి చేరగా, 79,88,545 మంది వరకు కోలుకున్నారు.

# 30 మంది సిబిఐ అధికారులకు రాష్ట్రపతి సేవాపతకాలు

## రాష్ట్రపతి చేతులమీదుగా అందుకోనున్న అధికారులు



**న్యూఢిల్లీ, జనవరి 25:** గణతంత్రదినోత్సవం సందర్భంగా కేంద్ర దర్యాప్తుసంస్థ సిబిఐలోని 30 మంది అధికారులు అందుకోనున్నారు. అందులోనూ చిన్నారులపై లైంగికనేరాలు, మహంత్ నరేంద్రగిరి హత్యకేసు, లాలూప్రసాద్ యాదవ్‌కేసులను దర్యాప్తుచేసిన అధికారులకు పోలీస్ పతకాలు లభిస్తున్నాయి. సిబిఐలోని ఆరురు అధికారులకు రాష్ట్రపతి పోలీస్ మెడల్ లభిస్తోంది. 24 మందికి పోలీస్ మెడల్ లభిస్తోంది. వారికి మెరిట్‌సర్వీసెస్ కింద ఈపతకాలు లభిస్తున్నాయి. ఆన్‌లైన్ చిన్నారుల లైంగిక నేరాలు, పోర్నోగ్రఫీ వంటి వాటిపై దర్యాప్తుచేసిన జాయింట్ డైరెక్టర్ విప్లవ్ కుమార్‌చౌదరికి రాష్ట్రపతి పతకం లభించింది. మరో జాయింట్ డైరెక్టర్‌శరద్ అగర్వాల్‌కు సైతం రాష్ట్రపతి పోలీస్ పతకం లభించింది. ఆర్‌జెడి సుప్రీమో లాలూప్రసాద్‌యాదవ్; జార్ఖండ్‌జడ్జి ఉత్తమ్ ఆనంద్ హత్యకేసు, రెండేళ్ల చిన్నారి మృతికేసులు పర్యవేక్షించారు. డిఐజి గగన్‌దీప్ గంభీర్ నేషనల్ హైవే అథారిటీ అవినీతికేసులు పర్యవేక్షించారు. అగస్టా వెస్ట్‌ల్యాండ్ హెలికాప్టర్ల కొనుగోళ్లు, విజయ్‌మాల్యాకేసులు పర్యవేక్షించారు. జస్టిస్ ఎస్ఎన్ శుక్లాపై నమోదయిన కేసును కూడా ఈయనే పర్యవేక్షించారు. ఇక అదనపు ఎస్‌పిలు సత్య నారాయన్‌జాట్, తంగలియన్ మ3ఆంగ్, హెడ్‌కానిస్టేబుళ్లు అదూరామ్, గౌతమ్ చంద్రదాస్‌లు కూడా రాష్ట్రపతి విశిష్టసేవాపతకాలను అందు కుంటున్నారు.

# బిజెపి ఓటమి అనివార్యమే త్రిపుర మాజీ సిఎం సంచలన వ్యాఖ్యలు

**అగర్తలా, జనవరి 25:** త్రిపురలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. త్రిపురలోని జియానియా ప్రాంతంలో నిర్వహించిన సమావేశంలో త్రిపుర మాజీ సిఎం మాణిక్ సర్కార్ బిజెపి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. బిజెపి ఓటమి అనివార్యమేనని, ఈ ఎన్నికల్లో కాషాయ పార్టీని ఓడించేందుకు ఓటర్లు తమ తమ ప్రజాస్వామిక హక్కును జాగ్రత్తగా వినియోగించుకోవాలని కోరారు. గత అయిదేళ్ల పాలనలో బిజెపి ప్రతిపక్షాలను సమావేశాలు సైతం పెట్టించుకునేందుకు అనుమతించలేదన్నారు. ప్రతికూల పరిస్థితుల్లో యుద్ధానికి సిద్ధంగా ఉన్న వ్యక్తులు మాత్రమే చరిత్ర సృష్టిస్తారని మాణిక్ వ్యాఖ్యానించారు. గత 58 నెలల పాలనలో అరాచకత్వంతో వ్యవహరించిన బిజెపి ఈ సారి త్రిపురలో అధికారంలోకి రాదన్నారు. ప్రజావ్యతిరేక విధానాలు, అవినీతి చర్యల్ని అవలంభిస్తోందంటూ మండిపడ్డారు. రాష్ట్రంలో మరోసారి అధికారంలోకి రావాలని బిజెపి ప్రయత్నిస్తోందని ఇప్పటికే ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్రంలో పర్యటించారన్నారు. కానీ బిజెపి పాలనా వైఫల్యాలకు గాను ఆ పార్టీని ఓడించాలని డిసైడ్ అయ్యారన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాలంటే బిజెపిని గద్దె దించేయాలంటూ ప్రభుత్వ ఉద్యోగులు, యువత, మైనారిటీలు, గిరిజనులు, అన్నివర్గాల ప్రజలు నినదిస్తున్నారని మాణిక్ సర్కార్ వ్యాఖ్యానించారు. జిరానియా సబ్‌డివిజన్‌లో సిపిఐ సంస్థాగత కార్యక్రమాలను రహస్యంగా నిర్వహించుకోవాల్సి వచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఇక్కడ బిజెపి శ్రేణులు సిపిఐ పని ఇక అయిపోయిందని భావించాయని, కానీ ఈ రోజు జరిగిన సమావేశం వారి అంచనా తప్పని రుజువు చేసిందన్నారు. ప్రతికూల పరిస్థితుల్లో యుద్ధానికి సిద్ధంగా ఉన్న వ్యక్తులు మాత్రమే చరిత్ర సృష్టిస్తారని మాజీ సిఎం అన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ హక్కులను హైజాక్ చేసినందుకు బిజెపి ప్రభుత్వాన్ని పారద్రోలాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జితేంద్ర చౌధురి పిలుపునిచ్చారు. త్రిపురలో మొత్తం 60 అసెంబ్లీ సీట్లు ఉండగా ఫిబ్రవరి 16న ఎన్నికలు జరగనున్నాయి. మార్చి 2న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

# పాక్‌కు ఆర్థిక సాయానికి ఐఎంఎఫ్ నో..

## భారీగా పడిపోయిన విదేశీ మారక నిల్వలు

**ఇస్లామాబాద్, జనవరి 25:** పాకిస్థాన్‌కు మరోసారి ఆర్థిక సాయం అందించేందుకు అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ(ఐఎంఎఫ్) నిరాకరించింది. తమ ఆర్థిక పరిస్థితిని సమీక్షించేందుకు సహాయక బృందాన్ని పంపాలని పాకిస్థాన్ చేసిన విజ్ఞప్తిని ఐఎంఎఫ్ తిరస్కరించింది. ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న పాకిస్థాన్‌కు ఐఎంఎఫ్ సహాయపడుతుందని ఎంతో ఆశించారు. పాకిస్థాన్ కేంద్ర బ్యాంక్ వద్ద విదేశీ మారక నిల్వలు కనిష్ఠస్థాయికి అంటే 4.343 బిలియన్ డాలర్లకు తగ్గిపోయాయి. ఆ దేశానికి అవసరమైన నిత్యావసరాలను దిగుమతి చేసుకోవడానికి ఈ నిధులు కేవలం రెండు వారాలకు మాత్రమే సరిపోతాయి.


VIJAYAWADA MUNICIPAL CORPORATION
'E' Procurement Notice No.53/VMC/CDB/2022-23, Dt.25-01-2023
1. Improvement of Footpaths at M.G.Road (4 works) Est. Rs.763.00Lakhs(14 Days)
Download/ Receipt of tenders for S.L.No.1 30.01.2023 to 13.02.2023
All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of
Further details and any corrigendum can be seen@www.tender.apeprocurement.gov.in.
Sd/-
For COMMISSIONER
AE


# రవిశంకర్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ఎమర్జెన్సీ ల్యాండింగ్

**బెంగళూరు, జనవరి 25:** ఆర్ట్ ఆఫ్ లివింగ్ గురు శ్రీశ్రీ రవిశంకర్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ఎమర్జెన్సీ ల్యాండింగ్ అయింది. బెంగళూరు నుంచి తిరుపూర్ వెళుతుండగా సత్యమంగళం అటవీ ప్రాంతంలో చాపర్ అత్యవసరంగా దిగింది. దట్టమైన పొగమంచు కారణంగా మార్గం కనిపించకపోవడంతో చాపర్‌ను పైలట్ కిందికి దించాడు. తమిళనాడులోని ఈరోడ్ జిల్లా కడంపూర్ హిల్స్ గ్రామం ఉగిన్యాంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో హెలికాప్టర్ దిగడంతో స్థానికులు అక్కడ గుమిగూడారు. ఈ హెలికాప్టర్‌లో రవిశంకర్‌తోపాటు మరో నలుగురు ప్రయాణిస్తున్నారు. అందరూ క్షేమంగానే ఉన్నట్లు సమాచారం. వాతావరణం అనుకూలించే వరకు రవిశంకర్ తన సహాయకులతో పాటు అక్కడే వేచి ఉన్నారు.

# వర్సిటీల్లో మోడీ డాక్యుమెంటరీ ప్రదర్శనపై ఉద్రిక్తతలు

## జామియా మిల్లియా, జెఎన్‌యుల్లో విద్యార్థుల నిరసనలు

**న్యూఢిల్లీ, జనవరి 25:** జామియా మిలియా ఇస్లామియా యూనివర్సిటీలో బిబిసి డాక్యుమెంటరీని ప్రదర్శించేందుకుప్రయత్నిస్తున్నారన్న సమాచారం తీవ్ర ఉద్రిక్తతలను రేపింది. ఇప్పటికే కేంద్రం అన్ని సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌లను బిబిసి సీరియల్‌ను ప్రసారంచేయవద్దని ఆదేశించిన సంగతి తెలిసిందే. ప్రధానిమోడీపై చిత్రించిన ఈసీరియల్ చివరకు ప్రపంచదేశాల్లో తీవ్ర చర్చనీయాంశం అయింది. దీనిపై జామియా మిల్లియా విద్యార్థులు ఈ డాక్యుమెంటరీని చూడాలనినిర్ణయించడంతో పోలీసులు రంగప్రవేశంచేయాల్సి వచ్చింది. కొందరు విద్యార్థినాయకులు బ్యానర్లు చేతపట్టి నినాదాలుచేసారు. సీరియల్‌ను నిషేధించడంపై వారుత ఈవ్రనిరసన ప్రకటించారు. వెంటనే పోలీసులు రంగంలోనికి దిగారు. టియర్‌గ్యాస్, వాటర్‌కానన్లు అక్కడికి చేరుకున్నాయి. ఆగ్నేయ ఢిల్లీలోని యూనివర్సిటీ గేట్లను మూసివేసారు. పరీక్షలు రాస్తున్న విద్యార్థులు మాత్రమే లోపలికి అనుమతించారు. ఎలాంటి అనధికారిక గుమికూడటాలను అనుమతించబోమని వర్సిటీ అదికారులు సర్క్యులర్ జారీచేసారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థినాయకులు ఈ నిరసన ప్రదర్శనలకు తావిచ్చారు. ఫేస్‌బుక్‌లో ఈ డాక్యుమెంటరీ ప్రదర్శిస్తామని హెచ్చరించారు. 2002లో గుజరాత్‌ముఖ్యమంత్రిగాపనిచేసిన హయాంలో ప్రధాని మోడీపై ఈ డాక్యుమెంటరీ తీసారు. ప్రభుత్వంలో ఈ డాక్యుమెంటరీ తీవ్ర వివాదాన్ని రేపింది. విపక్షాలు ఈ సెన్సార్‌షిప్ ఏకపక్షం అంటూ తీవ్ర ధుమారంరేపాయి. ఇదేవిధంగా జవహర్‌లాల్ నెహ్రూ వర్సిటీ విద్యార్థులు కూడా ఈ డాక్యుమెంటరీ ప్రదర్శనకు తావీయడంతో తీవ్ర ఉద్రిక్తతలు రేగాయి. ఇంటర్నెట్, విద్యుత్ సదుపాయాలను బంద్‌చేసారు. చీకట్లోనే డాక్యుమెంటరీని ఫోన్ స్క్రీన్‌లపై వాచ్‌చేసారు. వారి ల్యాప్‌టాప్‌లపైనా ఇతరులకు చూపించారు. చివరకు ఒక నిరసన ర్యాలీతో ఆందోళన విరమించారు. జెఎన్‌యు అధికారులు ఇలాటి చర్యలకు పాల్పడిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని ఇలాంటి చర్యలు క్యాంపస్‌లో శాంతి సామరస్యవాతావరణాన్ని దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. గుజరాత్‌లో మూడురోజులపాటు 2002లో జరిగిన అల్లర్లు, హింసలో సుమారు వెయ్యి మందికిపైగా చనిపోయారు. రాష్ట్రపోలీసులు కూడా తీవ్రస్థాయి అభియోగాలను ఎదుర్కొన్నారు. గోద్రాలో యాత్రీకులను తీసుకెళుతున్న రైలు బోగీని దహనంచేయడంద్వారా 59 మంది సజీవదహనం కావడంపై ఉద్రిక్తతలు పతాకస్థాయికి చేరాయి. దీనితో ఆనాడు ప్రతిగా జరిగిన హింసలో వెయ్యిమందికిపైగా చనిపోయారు.

# పంజాబ్‌లో ఇద్దరు మహిళా అధికారులకు

## ఒకేసారి డిజిపిలుగా పదోన్నతి




**చండీగఢ్, జనవరి 25:** పంజాబ్‌లో డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(డిజిపి) స్థాయికి పదోన్నతి పొందిన ఏడుగురు పోలీసు అధికారుల్లో ఇద్దరు మహిళా ఐపిఎస్ అధికారులకు చోటు దక్కింది. గురుప్రీత్‌కౌర్ డియో, శశిప్రభ ద్వివేది అనే ఇద్దరు మహిళా అధికారులకు ఒకేసారి డిజిపిలుగా పదోన్తతులు లభించాయి. ఒక రాష్ట్రంలో ఇద్దరు మహిళా అధికారులకు డిజిపిలుగా ఒకేసారి పదవులు లభించడం ఇదే మొదటిసారి అన్నది గమనార్హం. 1993 బ్యాచ్‌కి చెందిన ఐపిఎస్ అధికారియైన గురుప్రీత్‌కౌర్ డియో..పంజాబ్ మహిళా పోలీస్ విభాగంలో మొదటి ఐపిఎస్ అధికారి కూడా.. గతంలో మహిళల వ్యవహారాలతోపాటు అదనపు డిజిపి బాధ్యతల్ని కూడా ఆమె నిర్వహించారు. చీఫ్ ఆఫ్ డ్రగ్ స్పెషల్ టాస్క్‌ఫోర్స్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్(క్రైమ్), బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ అడిషనల్ డిజిపిగా ఆమె పని చేశారు. తన పదోన్నతిపై ఆమె స్పందిస్తూ..డిజిపిగా అవకాశం లభించినందుకు ఆనందంగా ఉందన్నారు. 1993 ఐపిఎస్ బ్యాచ్‌కి చెందిన శశిప్రభ ద్వివేది..2021లో పంజాబ్ లోక్‌పాల్ ఎడిజిపిగా నియమితులయ్యారు. శశిప్రభ ద్వివేది గతంలో మానవ అభివృద్ధి వనరుల ఎడిజిపిగా, స్త్రీ, శిశు వ్యవహారాల ఎడిజిపిగా, పంజాబ్ పోలీస్ ఎలెక్షన్ సెల్ అడిషనల్ నోడల్ ఆఫీసర్‌గా కూడా బాధ్యతలు నిర్వహించారు. తన పదోన్నతిపై శశిప్రభ ద్వివేది స్పందిస్తూ నిజాయితీగా విధులు నిర్వర్తించాలని, చట్టాన్ని గౌరవించాలని తనశాఖ ఉద్యోగులకు సూచించారు.

# ప్రపంచదేశాల్లో 67.38 కోట్లకు పెరిగిన కేసులు

## 67.50 లక్షలకు చేరిన మరణాలు

**జెనీవా, జనవరి 25:** ప్రపంచదేశాల్లో కరోనా వేరియంట్లరూపంలో విస్తరిస్తోంది. చిన్న చిన్న దేశాలకు ఈ ఉప వేరియంట్లు మరింతగా ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా బుధవారం నాటికి 67.38 కోట్లమందికి కరోనాసోకి వారిలో 67.50 లక్షలమంది చనిపోయారు. మరో 44,271 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 64.58కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.13 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తోనే సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.44 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.01 లక్షల మంది చనిపోయారు. మరో 6780 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.65 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.30 కోట్లమందికికరోనాసోకి 15.93 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 11.79 కోట్లకుపైగా నమోదుకాగా మరో 35.05 లక్షలమంద ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.21 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.26 లక్షలమంది చనిపోయారు. మరో 17.244 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.65కోట్లకుపైగా నమోదుకాగా మరో 14. లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.76 కోట్లమందికికరోనాసోకి వారిలో 13.46 లక్షలమందిచనిపోయారు. మరో 10,253 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.56 కోట్లకుపైగానమోదుకాగా మరో 6.40 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,474 మందిచనిపోయారు.

# కాంగ్రెస్‌ను వీడిన ఎకే ఆంటోనీ తనయుడు



**న్యూఢిల్లీ, జనవరి 25:** ప్రధాని మోడీపై బిబిసి తీసిన డాక్యుమెంటరీ తీవ్ర వివాదానికి దారి తీసింది. ఈ డాక్యుమెంటరీని వ్యతిరేకిస్తూ పోస్ట్ చేసిన కాంగ్రెస్ సీనియర్ నేత ఏకే ఆంటోనీ తనయుడు అనిల్ బుధవారం పార్టీకి రాజీనామా చేశారు. తాను చేసిన ట్వీట్‌ను వెనక్కి తీసుకోవాలంటూ వచ్చిన ఒత్తిడి నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. బిబిసి డాక్యుమెంటరీకి సంబంధించిన లింకులన్నింటిని బ్లాక్ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఇదివరకే సామాజిక మాధ్యమ సంస్థలకు ఆదేశాలు ఇచ్చింది. దీనిని సెన్సార్‌షిప్ అంటూ విపక్షాలు తప్పుపడుతున్నాయి. నిజాలు ఎప్పటికైనా బయటకు వస్తాయంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా వ్యాఖ్యానించారు. ఈ సమయంలో గాంధీ కుటుంబసన్నిహితుడు ఏకే ఆంటోనీ తనయుడు అనిల్ ఆంటోనీ నుంచి మోడీకి అనూహ్య మద్దతు లభించింది. బిజెపితో అభిప్రాయభేదాలు ఉన్నప్పటికీ, రాజ్యాంగ సంస్థలపై బిబిసి అభిప్రాయాలు వెల్లడించడం మన సార్వభౌమత్వాన్ని అణగదొక్కడం కిందికే వస్తుందంటూ తీవ్రంగా స్పందించారు. 2002 గుజరాత్ అల్లర్ల కేసులో అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న మోడీ ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఆయనకు వ్యతిరేకంగా ఎలాంటి ఆధారాలు లేవంటూ సిట్ ఇచ్చిన క్లీన్‌చిట్‌ను సుప్రీంకోర్టు సమర్థించిన విషయం విదితమే. ఇక అనిల్ చేసిన ట్వీట్‌పై కాంగ్రెస్ నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమయింది. ఈ క్రమంలోనే ఆయన రాజీనామా చేశారు.


27వ వర్ధంతి
26 జనవరి 2023



డాక్టర్ బి.వి. రావు
~ 1935 - 1996 ~

"ప్రతిఫలాపేక్ష లేకుండా తన కర్తవ్యాన్ని నిర్వర్తించిన వాడు జననమరణచక్రం నుండి విముక్తుడై, అనుబంధనాలలో అతీతమైన ఉత్తమ స్థితిని పొందగలడు..."
భగవద్గీత. 2వ అధ్యాయము, 51వ శ్లోకము

లక్షలాది కోళ్ళ పెంపకందారుల కుటుంబాలలో ఆనందం నింపిన కర్మయోగికి ఆయన 27వ వర్ధంతి సందర్భంగా శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము మరియు ఆయన ఆశయాలకు పునరంకితమవుతున్నాము.

V H GROUP
వేంకటేశ్వర హేచరీస్ గ్రూప్
NECC
NATIONAL EGG CO-ORDINATION COMMITTEE

## వైఎస్సార్సీలో బయటపడ్డ విభేదాలు
# సామినేని, వెల్లంపల్లి నడుమ లడాయి



**విజయవాడ,జనవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్సీలో వర్గ విభే దాలు బయట పడుతున్నాయి. విజయవాడలో కార్య కర్తల ముంగిట నువ్వు పోటు గాడివా? మొనగా డివా! లాంటి మాటలతో పరస్పర నిందారో పణలు చేసుకున్నారు. విజయవాడలో కాంగ్రెస్ పార్టీలో కీలకంగా వ్యవహరించిన ఆకుల శ్రీనివాసరావు 2014 ఎన్నికల్లో మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు పోటీ చేసారు.అప్పుడు బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన వెల్లంపల్లి ఆకుల పోటీలో లేకపోతే గెలిచేవాడినే ప్రచారం జరిగింది.దాంతో ఈ ఇద్దరి మధ్య రాజకీయ పొసగులేదు. సుదీర్ఘకాలం కాంగ్రెస్లో ఉన్న ఆకుల శ్రీనివాసరావు ఇటీవల వైకాపాకాంగ్రెస్కు దగ్గర య్యారు. ఆయన కుమార్తె వివాహం త్వరలో జరుగనున్నది.రాజకీయాల మాట ఎలా ఉన్న జగ్గయ్యపేట ఎంఎల్ఏ, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభానుకు బంధుత్వం ఉంది.ఆ చనువుతో భాను ఆకుల శ్రీనును తీసుకుని సీఎం జగన్ వద్దకు వెళ్ళారు.శ్రీనివాస్ తన కూతురు వివాహానికి రావాలని జగన్ కోరారు.అయితే ఇదే అంశంపై సామినేని,వెల్లంపల్లిపై వాగ్వాదం చోటుచేసుకుంది.తనకు తెలియకుండా తనపై పోటీ చేసిన ఆకులను సీఎం వద్దకు తీసుకుని వెళ్ళడమేమిటనేది వెల్లంపల్లి వాదన. ఆకుల శ్రీను తనకు బంధువని, అంతే కాకుండా దివంగత వైఎస్సార్కు దగ్గరని,ఇందులో రాజకీయాల ప్రస్తావన ఎందుకని భాను వాదన,అయితే ఈ అంశంపై వెల్లంపల్లి తీవ్ర మనస్తాపానికి గుర య్యారు.ఆయన విషయాన్ని తీవ్రంగా తీసుకున్నారు.మొదట ఈ ఇద్దరి నాయకుల మధ్య సమన్వయంతో సాగినా తరువాత అదుపు తప్పింది.అయితే అనంతర పరిణా మాల్లో వెల్లంపల్లి.సామినేని ఒకరికొకరు సమాధాన పడినట్లు సమాచారం. అందు బాటులో ఉన్న కథనాలను అనుసరించి సామినేని, వెల్లంపల్లి మంచి సన్నిహితులు.

# కడపలో లోకేష్కు ఘనస్వాగతం

**కడప వైద్యవిభాగం, జనవరి 25, ప్రభాతవార్త:** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్కు కడప విమానాశ్రయంలో టీడీపీ నాయకులు ఎమ్మెల్సీ బీటెక్ రవి, టీడీపీ సభ్యులు శ్రీనివాసరెడ్డి, కమలాపురం పుత్తా నరసింహారెడ్డి, ప్రొద్దుటూరు ఉక్కు ప్రవీణ్కుమార్రెడ్డి, జమ్మలమడుగు భూపేష్రెడ్డి, మైదుకూరు పుట్టా సుధాకర్ యా దవ్, కార్యకర్తలు పెద్దఎత్తున ఘన స్వాగతం పలికారు. అనంతరం విమా నాశ్రయం గేటు వద్ద భారీ గజమాలతో పుత్తా నరసింహారెడ్డి గన స్వాగతం పలికారు. అనంతరం



మదీనా ఇంజినీరింగ్ కాలేజీ వద్దకు రాగానే కడపలో ప్రముఖ డాక్టర్ కృష్ణకిశోర్రెడ్డి ఆధ్వర్యంలో క్రేన్ సహాయంతో భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు. ప్రజలు దారి పొడవునా నీరాజనాలు పలికారు. సర్కిల్ వద్ద ప్రముఖ సీనియర్ టీడీపీ నాయ కులు లక్ష్మిరెడ్డి 49వ డివిజన్ కార్పొరేటర్ ఉమాదేవి, మన్మోహన్రెడ్డి, రఘునాథరెడ్డిల కుటుంబ సభ్యులతో క్రేన్ సహాయంతో భారీ గజమాలతో శాలువా కప్పి గుమ్మడి కాయతో దిష్టి తీసి వీర తిలకం దిద్ది ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి దారి పొడవునా కార్యకర్తలు, అభిమానులు జైజైలు పలుకుతూ మోడమీదపల్లె ఆర్చీ వద్ద పాలెంపల్లె సుబ్బారెడ్డి, రాజశేఖర్రెడ్డిలు కలిసి క్రేన్ సహాయంతో భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు. దేవుని కడప చేరుకున్న లోకేష్కు కడప టీడీపీ నగర అధ్యక్షులు సానపురెడ్డి శివకొండారెడ్డి ఆధ్వర్యంలో భారీ గజమాలతో స్వాగతం పలి కారు. అనంతరం దేవుని కడప ఆలయంలో శ్రీలక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలో అర్చ కులు వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి దేవుని కడప ప్రజలకు అనువాదం చేస్తూ కడప పెద్ద దర్గాకు చేరుకున్నారు. పెద్ద దర్గాలో పూల చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్తనలు నిర్వహించారు. పీఠాధిపతులను కలిసి ఆశీ ర్వాదాలు తీసుకున్నారు. అక్కడి నుంచి నగరంలోని పురవీధుల్లో మరియాపురం రోమ న్ క్యాథలిక్ కేథడ్రల్ చర్చిలో బిషప్ ఫాస్టర్లతో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని ప్రభువు ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు, అభి మానులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# శ్రీవారిసేవలో సుజయానిధి తీర్థస్వామి

**తిరుమల,జనవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని బుధవారం ఉదయం కర్నాటక ములబాగల్ శ్రీపాదరాజమఠం పీఠాధిపతి 1008 సుజయానిధితీర్థస్వామి దర్శించుకున్నారు. శిష్యులతో కలసి వచ్చిన స్వామికి ఆలయం వద్ద చిన్నమర్యాద చేసి స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# రోడ్డు ప్రమాదంలో ఐదుగురు దుర్మరణం

## మరో ఐదుగురికి గాయాలు, ఇద్దరి పరిస్థితి విషమం, కల్రోడ్పల్లి వద్ద డివైడర్ను ఢీకొట్టిన టవేరా, సంఘటనా స్థలికి ఎఎస్పీ కులశేఖర్

**చంద్రగిరి, జనవరి 25 ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో ఐదుగురు దుర్మరణం పాలైన విచారకర దుర్ఘట బుధవారం కల్రోడ్పల్లి వద్ద జరిగింది. మండల పరిధిలోని పూతలపట్టు నాయుడుపేట జాతీయ రహదారి కల్రోడ్పల్లి వద్ద టవేరా వాహనం డివైడర్ను ఢీకొట్టడంతో నలుగురు అక్కడికక్కడే మృతి చెం దగా చికిత్స పొందుతూ మరొకరు సునీల్ మృతి చెందారు. ఈ ప్రమాదంలో మరో నలుగురు గాయాలపాలయ్యారు, వీరిలో మరొకరి పరిస్థితి విషమంగా వున్నట్లు సమాచారం. మహారాష్ట్ర షోలాపూర్ నుండి తిరుమల శ్రీవారి దర్శ నార్థం రిషీకేష్, మయూర్, అజయ్, రోహన్, అంబదాస్, శ్రీనర్లేకర్, అం తర్వు, సునీల్, రాహుల్ 9మంది భక్త బృందం ఈ నెల 23న బయలుదేరి వచ్చారు. తిరుమల శ్రీవారి దర్శనం ముగించుకుని బుధవారం కాణిపాకం వెళుతుండగా అతివేగంతో డివైడర్ను ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో అంతర్ ఆనంత్ తెంబుకర్, మయూర్ మట్టమతి, రిషీకేష్ చందన్, అజయ్ నంగనాద్ లుత్తే, సునీల్మృతి చెందారు. ప్రమాదం జరిగిన తీరును గమనిస్తే హృదయం ద్రవించక మానదనే రీతిన కారు ముందు భాగం ఛిద్రమయ్యింది. ప్రమాదంపై



సమాచారం అందుకున్న ఏఎస్పీ కులశేఖర్, డిఎస్పీ నరసప్ప, సిఐ ఓబులేష్, ఎస్ఐ హిమబిందు సంఘటనా స్థలికి చేరుకుని క్షతగాత్రులను 4 అం బులెన్స్ల ద్వారా తిరుపతికి రుయాకు తరలించారు. పోలీసులు కేసు నమో దు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పోడు పట్టాల కోసం గిరిజనుల ర్యాలీ



రాజవొమ్మంగి తహశీల్దారుకు పోడు అర్జీలను ఇచ్చి, వివరిస్తున్న గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షుడి రామారావు

**రాజవొమ్మంగి, జనవరి 25, ప్రభాతవార్త:** అర్హులై అర్జీలు చేసుకున్న గిరిజనులకు కొండపోడు పట్టాలు ఇవ్వలేదంటూ అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో బుధవారం మూడు పంచా యతీలకు చెందిన గిరిజన భారీ ర్యాలీ తరలివెళ్ళి తహశీల్దారు కార్యాలయం ముందు నిరసన చేసారు. గిరిజనుల ఐక్యత వర్ధల్లాలి, వన్ ఆఫ్ సెవిన్టీ చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయా లంటూ నినాదాలు చేసారు. మండలంలో గల లోదొడ్డి, వంచంగి, మారేడుబాక పంచాయతీలోగల గిరిజనులు పోడు సాగు చేసుకుంటూ హక్కుపత్రాలకు ఇచ్చిన దరఖాస్తులు కన్పించలేదన్నారని గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు తహశీల్ధారు వై.వి. సుబ్ర మణ్యాచారి వివరించారు. మరలా దరఖాస్తులు కన్పించినా ఫలితం లేద న్నారు. సాగు చేయని వారికి పట్టాలు ఇచ్చారని రామారావు అన్నారు. పోడు సాగు పరిశీలన చేయడానికి జిల్లా అటవీశాఖాధికారి అనుమతులు కావాలని తహశీల్ధారు రామారావుకు తెలిపారు. రంపచోడవరం ఐటిడిఏ పిఒకు అర్జీలను పంపుతామన్నారు. అనంతరం రామారావు ప్రభాతవార్తతో మాట్లాడుతూ వన్ఆఫ్ సెవిన్టీ చట్టంపై సుప్రీంకోర్టు విచారణను వెనక్కి తీసుకోవాలని అన్నారు. వన్ఆఫ్ సెవిన్టీ చట్టంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులు పక్షాన పిటీషన్ వేయాలన్నారు. పోరాడి సాదించుకున్న గిరిజన చట్టాలు జీవోలు తీర్పులు పేరుతో కనుమరుగయిపోతున్నాయని, జీవో నెంబరు 3 అలాగే జరిగిందని రామారావు ఆరోపించారు. ఈకార్యక్రమంలో తహశీల్ధారు వై.వి.సుబ్రమణ్యాచారి, గిరిజన సంఘ రాష్ట్ర అద్యక్షులు, లోదొడ్డి సర్పంచ్ లోతా రామారావు, చికిలింత సర్పంచ్ కోండ్ల సూరిబాబు, కొండపల్లి సర్పంచ్ కుంజం జగన్నాథం, గిరిజన సంఘ నేతలు కాళ్ళ రాజబాబు, పెయ్యల పాపారావు, జర్తా రాజబాబు, పొత్తూరి సత్యనా రాయణ, పి.రాంబాబు, పాండవుల సత్యనారాయణ, భారీ ఎత్తున గిరిజనులు పాల్గొన్నారు.

# దొరికిన లడ్డూ కౌంటర్ దొంగలు

## 24గంటల్లో ఛేదించిన తిరుమల పోలీసులు

**తిరుమల,జనవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకొండపై భక్తులకు లడ్డూప్రసాదాలు విక్రయించే 36వనంబర్కౌంటర్లో నగదు చోరీచేసిన కేసులో ఇద్దరు దొంగలను తిరుమల 1టౌన్ పోలీసులు పట్టుకున్నారు. సిసి కెమెరాల్లో రికార్డయిన పుటేజీ ఆధారంగా లడ్డూకౌంటర్లో నగదును చోరీచేసిన పాత నేరస్తులు తిరుపతి దామినేడుకు చెందిన సీతాపతి, అతినికి సహకరించిన చందులను బుధవారంఉదయం అరెస్టుచేశారు. చోరీజరిగిన 24గంటల్లో సిసి కెమెరాల పుటేజీ ఆధారంగా నిందితులను అరెస్టుచేయడంపై తిరుమల అద నపు ఎస్పీ మునిరామయ్య, 1టౌన్ సిఐ పి.జగన్మోహన్రెడ్డి మీడియాకు తెలిపారు. తిరుమల లడ్డూకౌంటర్లలో కొత్తగా విధుల్లో చేరిన కార్పొరేషన్ సిబ్బంది అజాగ్రత్త కారణంగా చోరీ జరిగింది. లడ్డూలు విక్రయించగా వచ్చిన నగదు 2,47,250 రూపాయలు నగదును పాతనేరస్తుడు సులభంగా చోరీ చేసుకెళ్ళిపోయాడు.దీనిపై అందిన ఫిర్యాదుతో తిరుమల 1టౌన్ సిఐ పి. జగ న్మోహన్రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐలు చిన్నికృష్ణ, సుధాకర్ సిబ్బంది తిరు మల లో దర్యాప్తుచేశారు. ఇద్దరూ అర్చకనిలయం సమీపంలో ఉండగా పట్టుకుని,



వారినుంచి చోరీకి గురైన నగదును స్వాధీనం చేసుకున్నారు. కాగా పాతనే రస్తుడు సీతాపతిపై గతంలో తిరుమల,అలిపిరి, తిరుచానూరు పోలీసులు 8వరకు కేసులునమోదు చేయడం,జైలు నుంచి బెయిల్పై బయటకు రావడం తో ఈ చోరీ చేశాడు. 24గంటల్లో కేసు చేధించి నగదురి కవరీచేసిన తిరుమల 1టౌన్ పోలీసులను అదనపు ఎస్పీ మునిరామయ్య అభినందించారు.

# రూ.80లక్షలతో బర్డ్ఆస్పత్రిలో అత్యాధునిక రక్తపరీక్షల కేంద్రం

**తిరుమల,జనవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతిలో ఉన్న బర్డ్ ఆస్పత్రి, పద్మావతి చిన్నపిల్లల ఆస్పత్రికి వచ్చే రోగులకు రక్తపరీక్షలు నిర్వహించేందుకు 80లక్షల రూపాయలతో అత్యాధునిక నూతన కేంద్రీయ రక్తపరీక్షల కేంద్రాన్ని ఏర్పాటుచేసింది.



ఇందులో హిమటాలజీ, సేరాలజీ, కోయాగూలేషన్, బయోకెమిస్ట్రీ వంటి రక్తపరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. ఈ అత్యాధునిక కేంద్రీయ రక్తప రీక్షల కేంద్రాన్ని బుధవారం ఉదయం టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ స్విమ్స్, రుయా, బయట ఆస్పత్రుల నుంచి వచ్చే రోగులకు కూడా తక్కువ ఖర్చుతో రక్తపరీక్షలు నిర్వ హించనున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో పెథలాజికల్, మైక్రో బయాలాజికల్ టెస్టులు కూడా చేయడానికి అవసరమైన అత్యాధునిక పరికరాలు ఏర్పా టుచేయనున్నట్లు చెప్పారు. తిరుపతి బర్డ్ ఆస్పత్రిలో ప్రతిరోజూ 400 ఓపి, 20 సర్జరీలు నిర్వహిస్తున్నా మన్నారు. ప్రతిరోజూ 5 ట్రామా ప్రమాదాలకు గురైన వారు కేసులు, ప్రతినెలా కోలి యోసిస్(గూని ఆపరేషన్లు)5,సెరిబ్రల్ పాలసీ, పోలియో వికలాంగులకు 200నుండి 250వరకు ఆపరేషన్లు చేస్తున్నట్లు ఇఓ వివరించారు. బర్డ్లో అత్యాధునిక పరికరాలతో కూడిన రక్తనిధికేంద్రం పూర్తిస్థాయిలో ఏర్పా టు చేయడం జరిగిందన్నారు. అత్యధికంగా ప్రతిరోజూ 40నుండి 45 యూనిట్ల బ్లడ్ స్విమ్స్, రూయా, మెటర్నటీ బయట ఆస్పత్రులకు అందిస్తున్నట్లు ఇఓ ధర్మారెడ్డి తెలిపారు. అనంతరం పద్మావతి చిన్నపిల్లల హృదయలయంలో ఇటీవల గుండె మార్పిడి చేయించుకున్న రోగిని ఇఓ ధర్మారెడ్డి పలకరించారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఓ సదాభార్గవి, బర్డ్ ఆస్పత్రి ప్రత్యేకఅధికారి డాక్టర్ రెడ్డప్పరెడ్డి, పద్మావతి చిన్నపిల్లల ఆస్పత్రి వైద్యుడు డాక్టర్ శ్రీనాథ్రెడ్డి, ఇఇ కృష్ణారెడ్డి ,వైద్యులు పాల్గొన్నారు.

# మేలుజాతి దేశవాళి గోవుల అభివృద్ధి: టిటిడి ఇఓ ధర్మారెడ్డి

**తిరుమల,జనవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** దేశీయగోవుల పాల ఉత్పత్తిని పెంచేందుకు, మేలుజాతి దేశవాళీ గోవులను జన్యుపరంగా అభివృద్ధి చేసేం దుకు టిటిడి చేపట్టిన పిండ మార్పిడి దోహదపడుతుందని టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. తిరుపతిలోని ఎస్వీ గోశాలలో సంతానోత్పత్తి సామర్థ్యం ఉన్న గోవులకు మేలుజాతి స్వదేశీ గోజాతుల పిండాలను మార్పిడి చేసి,కృత్రిమ గర్భధారణ కలిగించి ,ఆశించిన ఫలితాలు పొందేందుకు పిండమార్పిడి విధానం దోహదపడుతుందన్నారు. దీనివల్ల అంతరించిపోతున్న భారతీ గోజాతుల పరిరక్షణ, అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఇందుకు అవసరమైన సాంకేతిక సహకారాన్ని పశువైద్య వర్సిటీఅందించాలని ఇఓ ధర్మారెడ్డి కోరారు. ఎస్వీపశువైద్యవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వి.పద్మనాభరెడ్డి , టిటిడి జెఇఓ సదాభార్గవి, ఎస్ఎసిఎఓ బాలాజీ, ఎస్వీగోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాథ్రెడ్డి, ఎస్వీపశువైద్యవర్సిటీ డీన్. పిండమార్పిడి ప్రాజెక్టు ఇన్ఛార్జి ఆచార్య వీరబ్రహ్మయ్య, రిజిస్ట్రార్రవి, డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్ ఆచార్య వెంకటనాయుడు పాల్గొన్నారు.

# అమెరికాలో రోడ్డు ప్రమాదం: ఆదోని యువతి మృతి



**ఆదోని, జనవరి 25:** అమెరికాలోని సియాటిల్ నగరంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తెలుగు యువతి ప్రాణాలు కోల్పోయింది. వేగంగా వచ్చిన పోలీస్ కార్ ఢీకొట్టడంతో యువతి తీవ్రగాయాలయ్యాయి. యాక్సి డెంట్ విషయం తెలిసి అంబులెన్స్ సిబ్బంది అక్కడికి చేరుకుని, యువతిని ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందు తూ తుదిశ్వాస వదిలింది. ఈ ప్రమాదంలో చనిపోయిన యువతిని ఆంధ్రప్రదేశ్ లోని కర్నూలుజిల్లా ఆదోనికి చెందిన కందుల జాహ్నవిగా గుర్తించారు. ఈ మేరకు ప్రమాద విషయాన్ని జాహ్నవి కుటుంబసభ్యులకు అధికారులు సమాచారం అంది చారు. సియాటిల్లో ఉంటున్న కందుల జాహ్నవి, సోమవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో థామస్ స్ట్రీట్లో నడుచుకుంటూ వెళుతోంది. ఇంతలో వేగంగా దూసుకొచ్చిన పోలీస్ వాహ నం ఆమెను ఢీకొట్టింది. దీంతో జాహ్నవికి తీవ్ర గాయాలయ్యాయి. అం బులెన్స్లో ఆసుపత్రికి తరలించి, చికిత్స అందిస్తుండగా, జాహ్నవి మరణిం చింది. కాగా ఈ ప్రమాదానికి కారణమైన అధికారి 2019నుంచి విధులు నిర్వహిస్తు న్నాడని సియా టిల్పోలీసులు చెప్పారు. అయితే అతని వివరాలను మాత్రం బయట పెట్టలేదు. యాక్సిడెంట్ ఎలాజరిగిందనే విషయాన్ని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

# గుడిమల్లం, తొండమనాడు దేవాలయాలను సందర్శించిన వల్లభ వెంకట విశ్వనాథం స్వామి

**శ్రీకాళహస్తిరూరల్, జనవరి 25 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి నియో జకవర్గం ఆధ్యాత్మిక నిలయంగా విరాలజిల్లుతుంది. చారిత్రిక,పురావస్తు ప్రాధాన్యత కల్గిన పలు దివ్యక్షేత్రాలు ఈ నియోజకవర్గంలో ఉన్నాయి. శ్రీకాళహస్తి, ఏర్పేడు మండలంలో శైవ, వైష్ణవ ఆలయాలున్నాయి.ఈ నేపథ్యంలో ఈ రెండు ఆల



తొండమనాడు ఆలయంలో స్వామి వల్లభ విశ్వనాథం స్వామి

యాలను పర్యాటక కారిడార్లో అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసు కుంటున్నాయి.ఈ ఆలయాలను బుధవారం ఉత్తరభారత దేశంలోని న్యూఢిల్లి కేం ద్రంగా ఆశ్రమాలను నిర్వహిస్తున్న వల్లభ వెంకట విశ్వనాథం స్వామి తిరుమలేశుని దర్శనానికి వచ్చారు. ఆయనకు శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధు సూధనరెడ్డి సపరిచర్యలు అందించారు. తరువాత తన నియోజకవర్గంలోని చారిత్రా త్మక ఆలయాలను సందర్శించాలని కోరారు. ఆయన అభ్యర్థన మేరకు శ్రీపాద వల్లభ వెంకట విశ్వనాథం స్వామి తన శిష్యబృందంతో వచ్చారు. శ్రీకాళహస్తి మండలంలోని తొండమాన్ పురంలో వెలసిన శ్రీదేవి,భూదేవి సమేత వెం కటేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఆయనకు ఆలయం వద్ద భారీ స్వాగతం ఏర్పాటు చేసారు.ఓ వైపు వైకాపా శ్రేణులు,మరో వైపు గ్రామస్థులు భారీ ఎత్తున స్వాగతం పలికారు. స్వామిని పూల మాలలు, వర్షం కురిపించారు. కాగా ఆలయ మర్యాదలతో వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా స్వామి ఆలయ చరిత్రను అడిగి తెలుసుకున్నారు. ఆలయం అతి పురాతనమైనదని దీనిని తొండమాన్ చక్రవర్తి నిర్మించారని వివరించారు. అంతేకాక ప్రస్తుతం టిటిడి ఈ ఆలయాన్ని అభివృద్ధి పరుస్తున్నారని వివరించారు. ఆలయాల అభివృద్ధి, పారి శుద్ధ్యం, నిర్వహణ చక్కగా ఉందని స్వామి అభినందించారు.

# ఏటి ఉత్సవానికి విస్తృత ఏర్పాట్లు

## పరిశీలించిన చైర్మెన్ అంజూరి తారక శ్రీనివాసులు



సద్యోముక్తి ఉత్సవ ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,జనవరి 25 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసం మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలకు సిద్దమౌతుంది.ఈ మేరకు అధికారులు చకచకా ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. ఈ ఏడాది ఇటు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, మరో వైపు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఉత్సవాలను జనరంజకంగా నిర్వహించుటకు అధికారులను పరుగులు తీయిస్తున్నారు.ఫిబ్రవరి 5న జరిగే ఉత్స వాలకు భారీ ఎత్తున జనం తరలి వస్తారని భావించి చర్యలు తీసుకుంటున్నారు. వేలాది మంది చక్రస్నానానికి హాజరౌతారనే అంచనాలతో ఇక మీదట శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేపట్టారు. ఇక నదిలో ప్రతి ఏడాది సద్యోముక్తి ఉత్సవంలో మహిళా భక్తులు ఉత్సవాల్లో తోపులాట చోటు చేసుకుంటుంది.ఈ సమస్యపై అవగాహన ఉన్న చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తు న్నారు. ఈ నేపథ్యంలో ఇక్కడ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. బుధవారం ఏర్పాట్లను చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇంజనీరింగ్ అధికారులతో కలసి సమీ క్షించారు. మహాశివరాత్రికి ముందు వచ్చే పెద్ద ఉత్సవం ఏటి ఉత్సవం,సద్యోముక్తి ఉత్సవం, త్రిశూల స్నానం అని పిలుస్తారు.ఈ ఉత్సవం మహాశివరాత్రి బ్రహ్మో త్సవాలకు సంకేతం.ఈ రోజు పంచమూర్తుల ఉరేగింపు కన్నుల పండువగా నిర్వ హించటం ఆనవాయితీ.ఈనేపథ్యంలో జరిగే 'ఏటి ఉత్సవానికి' భారీ ఎత్తున ఏర్పా ట్లు చేపట్టారు.ఈ కార్యక్రమంలో చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఇఇ మురళీ ధర్రెడ్డి,ఎఇలు కిషోర్,రాజేశ్వరి,వర్క్ఇన్స్ పెక్టర్ప్రతాప్,సూర్యప్రసాద్ పాల్గొన్నారు.

# ప్రత్యేక హోదా,విభజన హామీల కోసం కేంద్రాన్ని నిలదీస్తాం

## 8 యేళ్లు గడిచినా ఎపి గురించి పట్టించుకోని కేంద్రం
## వైఎస్సార్సీ ఎంపిలు రాజీనామా చేయాలి
## అనంత నుంచి శ్రీకాకుళం వరకు బస్సు యాత్ర : రామకృష్ణ

**అనంతపురం, జనవరి 25 ప్రభాతవార్త బ్యూరో :** .తాము అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్ రాష్టానికి ప్రత్యేక హోదా కల్పిస్తామని, విభజన హామీలు నెరవేరుస్తామని పార్లమెంట్ సాక్షిగా నమ్మబలికి ఓట్లు దండుకున్న బిజెపి నాయకులు అధికారంలోకి వచ్చి 8 ఏళ్లు గడిచినా రాష్ట్రా నికి ఇసుమంతైనా ప్రయోజనం చేకూర్చలేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ కేంద్రంపై విరుచుకు పడ్డారు. ఏపికి ప్రత్యేక హోదా ఇవ్వాలని, విభజన హామీలు అమలు పరచాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర యంలో అనంతపురంజిల్లా నుంచి శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వరకు చేపట్టన బస్సు యాత్రను రామకృష్ణ బుధవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రామకృష్ణ సహ ప్రత్యేక హోదా సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ చలసాని శ్రీనివాస్, సిపిఎం రాష్ట్ర నాయకుడు ఓబులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్, పుట్టపర్తి జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్; స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరు సీతారామరాజు మేనల్లుడు సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరనయ్యారు. ముందుగా జిల్లా పరిషత్



బుధవారం జెండా ఊపి బస్సు యాత్రను ప్రారంభిస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

కార్యాలయం వద్ద భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ మాట్లాడుతూ 8 ఏళ్ల పై చిలుకు అధికారంలో ఉన్నఏ బిజెపి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా ఏపిలో తమని గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు కోరడం సిగ్గుచేటన్నారు. సోము వీర్రాజు సిగ్గు లజ్జ లేకుండా మాట్లాడుతున్నాడని రాష్ట్రానికి ఏమి చేశారని బిజెపికి అధికారం ఇస్తారని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్ర ప్రయోజనాలను చేకూర్చడంలో వైసీపీ ప్రభుత్వ ఘోరంగా విఫలమైందని సిఎం జగన్ రాష్ట్రప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 25 మంది ఎంపిలను గెలి పిస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా సాధిస్తానని చెప్పిన సీఎం జగన్కు నేడు 31 మంది ఎంపిలు ఉన్నా ఏమి చెయ్యలేక పోయారని అంటూ ఘాటుగా విమ ర్శిం చారు. వైసీపీ ఎంపిలందరూ చికెన్ బిర్యాని తిని పాం ర్లమెంట్హౌజ్లో నిద్రపోతున్నారా అంటూ సిపిఐ రామకృష్ణ వ్యంగ్యాస్త్రాలు సాధించారు. రాష్ట్రం నుంచి ఢిల్లీ వెళ్లిన వైసీపీ ఎంపిలు ఒక్కరు కూడా ప్రత్యేక హోదాపై ఎందుకు మాట్లాడటం లేదని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై మాట్లా డటానికి చేతకాని పక్షంలో ఏపికి చెందిన పార్లమెంట్ సభ్యులందరూ రాజీనామా చెయ్యాలని సిపిఐ రామకృష్ణ డిమాండ్ చేశారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదాతోపాటు రాయలసీమ ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని విద్యార్థి యువజన సంఘాలు చేప ట్టిన సమరయాత్రకు సీపీఐ సంపూర్ణ మద్దతు తెలియ జేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు నారాయణ స్వామి, మల్లికార్జున, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జాన్సన్బాబు, శివారెడ్డి, ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు లెనిన్ బాబు, రాజేంద్ర, పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి నాగరాజు, ప్రొఫెసర్ సదాశివానందరెడ్డి, పిడిఎస్యు నాయకుడు రాజశేఖర్, రాష్ట్రప్రధాన కార్యదర్శి భాస్కర్, డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామన్న, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్న, వివిఎస్విఐ రాష్ట్ర కార్యదర్శి నరేష్, బిసిఆర్పిఎస్ జాతీయ అధ్యక్షులు సాకే నరేష్, బిసి ఎస్సీ, ఎస్టీ మైనార్టీ నాయ కులు సురేష్, ఎఐఎస్ఎ రాష్ట్ర అధ్యక్షుడు వేమన్న, ఎఐఎస్బి జిల్లా కార్యదర్శి పృధ్వి, వివిఎస్ఐవి రాష్ట్ర అధ్య క్షుడు రామన్న, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కుళ్లాయ్స్వామి, చిరంజీవి, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్య దర్శిలు ఆనంద్, సంతోష్కుమార్, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి వీరేంద్రప్రసాద్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి, ఎఐఎస్ఎ జిల్లా కార్యదర్శి అబ్దుల్ ఆలం, తదితరులు పాల్గొన్నారు.



గణతంత్ర దినోత్సవాలకు విద్యుత్ దీపాలతో ముస్తాబైన సిఎం జగన్ కార్యాలయం

# గణతంత్ర దినోత్సవాలకు ఏర్పాట్లు సిద్ధం

**విజయవాడ, జనవరి 25, ప్రభాతవార్త ప్రతినిధి :**విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం 73వ గణతంత్ర వేడుకల కోసం సిద్ధమైంది. గవర్నర్ విశ్వ భూషణ్ హరిచందన్, సిఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్కుమార్ మిశ్రాపలువురు హైకోర్టు న్యాయమూర్తులు, మంత్రులు, సిఎస్ డాక్టర్ సమీర్శర్మ, డిజిపి సవాంగ్ తదితరులు ఈ వేడుకలకు హాజరు కాను న్నట్లు సమాచారం ఇందుకు అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు,జిల్లా కలెక్టర్ ఈ ఏర్పాట్లు స్వయంగా పరిశీలిస్తున్నారు,కోవిడ్ను దృష్టిలో పెట్టుకుని... ఈ సారి జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

26వ తేదీ ఉదయం ప్రారంభమయ్యే వేడుకల్లో ప్రదర్శించేందుకు గాను పలు ప్రగతి శకటాలను సిద్ధం చేస్తున్నారు. వ్యవసాయ, పశుసంవర్ధక, ఆరోగ్యశ్రీ, వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, కోవిడ్, గ్రామ-వార్డు సచివాలయాలు, పాఠశాల విద్య, స్త్రీ-శిశు సంక్షేమం, గ్రామీణ పేదరిక నిర్మూలన,గృహనిర్మాణం, సర్వేఅండ్ సెటిల్మెంట్,పరిశ్రమలు, అటవీ, పర్యాటక- సామాజికశాఖల శకటాలను ప్రదర్శించనున్నారు. ఈ వేడుకల్లో చేసే కవాతు (పెరేడ్) కోసం రెండురోజులుగా పోలీస్ ప్రత్యేక బృందాలు రిహార్సల్స్ చేస్తున్నాయి. గణతంత్ర దినోత్సవాల సందర్భంగా విజయవాడ శివారుల్లోని తాడేపల్లిలోని సీఎం నివాసగృహాన్ని విద్యుత్తుదీపాలతో అత్యంత సుందరంగా అలంకరించారు.


గణతంత్ర ఉత్సవాలకు సిద్ధమవుతున్న విజయవాడలోని ఇందిరాగాంధీ క్రీడా మైదానం

# గణతంత్ర రాజ్యంలో అద్భుత ప్రగతి

≫ జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా దేశ, విదేశాల్లో ఉన్న భారతీయులందరికీ ఆమె శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగ ప్రారంభ ముసాయిదాను తయారు చేసిన బిఎన్ రావును, ఆయనకు సహాయపడిన ఇతర నిపుణులను ఈ సందర్భంగా స్మరించుకోవాలని ఆమె అన్నారు. రాజ్యాంగ సభలో అన్ని ప్రాంతాలకూ, అన్ని వర్గాలకూ ప్రాతినిధ్యం లభించిందని, 15మంది మహిళలు కూడా భాగస్వాములయ్యారని ఆమె పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు దేశం రుణపడి ఉంటుందన్నారు. రాజ్యాంగానికి తుదిరూపం ఇవ్వడంలో ఆయన కీలక భూమిక పోషించారని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము గుర్తు చేశారు. భారత్ ప్రపంచంలోనే అతి పురాతన నాగరికతల్లో ఒకటని రాష్ట్రపతి అన్నారు. మన దేశాన్ని ప్రజాస్వామ్యానికి మాతృమూర్తిగా అభివర్ణిస్తారని ఆమె పేర్కొన్నారు. అయితే, మన ఆధునిక గణతంత్రం ఇంకా యువదశలోనే ఉన్నదన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో మనం అనేక సవాళ్లనూ, ప్రతికూల పరిస్థితులనూ ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. మానవజాతి చరిత్రలో మనకు ఒక ప్రత్యేక స్థానం ఉన్నదన్నారు. ఎంతో విభిన్నతతో ఇంత భారీ సంఖ్యగల జనసమూదాయం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక జాతిగా కలిసి ఉండటం అపూర్వమని ఆమె కొనియాడారు. అనేక మతాలు, అనేక భాషలు ఉన్నప్పటికీ మనమంతా భారతీయులుగా ఐక్యంగా ఉన్నామన్నారు. ప్రజాస్వామ్య గణ తంత్ర రాజ్యంగా మనం విజయం సాధించామని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు.

# తల్లిదండ్రులకు ప్రణమిల్లి యాత్రకు లోకేష్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి25:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం' పేరుతో ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టనున్న 400 రోజులు 4000 కి.మీ.ల పాదయాత్రకు హైదరాబాద్ నుంచి బుధవారం బయలుదేరారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసం వద్ద,టిడిపి కార్యాలయం ఎన్టీఆర్ భవన్ వద్ద,ఎన్టీఆర్ ఘాట్ పరిసరాల్లో కోలాహల వాతావరణం నెలకొంది. జూబ్లీహిల్స్‌లోని నారా లోకేశ్ ఇంటి వద్ద నుంచి ఎన్టీఆర్ ఘాట్,శంషాబాద్ ఏయిర్‌పోర్ట్ వరకు తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ నేతృత్వంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు బైక్ ర్యాలీని నిర్వహించారు. తప్పెట్ల మోతలు,టపాసులు,జానపద కోలాటాలతో సందడిగా బైక్ ర్యాలీ జరిపారు. తన నివాసం వద్ద హాజరైన నాయకులు,కార్యకర్తలతో కరచాలనం చేశారు. పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ టిడిపి నాయకులు,కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్టీఆర్ ఘాట్ వద్ద ఎన్టీఆర్‌కు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. పాదయాత్రకు బయలుదేరే ముందు తల్లిదండ్రులు నారా చంద్రబాబునాయుడు,భువనేశ్వరిలకు ప్రణమిల్లి వారి ఆశీర్వాదం పొందారు. అత్తమామలు నందమూరి బాలకృష్ణ,వసుంధరలకు పాదాభివందనం చేసి ఆశీస్సులు పొందారు. లోకేశ్ ధర్మపత్ని నారా బ్రాహ్మణి తిలకం దిద్ది,హారతి ఇచ్చి పాదయాత్రకు సాగనంపారు. తల్లి భువనేశ్వరిని, తండ్రి చంద్రబాబునాయుడు,కుమారుడు దేవాన్ష్‌ను ఆలింగనం చేసుకుని యాత్రకు బయలుదేరిన సందర్భంగా నివాసంలో ఉద్విగ్న వాతావరణం నెలకొంది. ఈ యాత్ర సందర్భంగా అన్ని వర్గాల ప్రజలతో మమేకం కావాలని స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి మార్గాన్వేషణ జరపాలని,బాధిత ప్రజానీకానికి అండగా ఉండాలని,పాదయాత్ర విజయవంతం కావాలని చంద్రబాబు,భువనేశ్వరి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, బక్కని నర్సింహులు, అరవింద్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర పార్టీ సమన్వయకర్త కంభంపాటి రామ్మోహన్‌రావు,టి.జ్యోత్స్న,కాట్రగడ్డ ప్రసూన, జయరామ్,సాయిబాబా, ఏపీ టిడిపి నేత ఎం.ఎ. షరీఫ్, బుద్దా వెంకన్న,దామచర్ల జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీలకు సంపూర్ణ సాధికారత

≫ ఎస్సీలు 16.4శాతం ఉన్నారన్నారు. ఎస్టీలు 5.3 శాతం ఉన్నారని అన్నారు. రెండు కులాలు కలిపి దాదాపు 22 శాతం ఉన్నారన్నారు. మనబడ్జెట్ లక్ష కోట్లు అనుకుంటే దానిలో22 వేల కోట్లు వారి సంక్షేమానికి అభివృద్ధికి ఖర్చుచేయాలన్నారు. అలా ఖర్చు చేయకపోగా, దాదాపు 27 సంక్షేమ పథకాలను ఎత్తేశారని అన్నారు. ఈ మూడేళ్లలో ఎస్సీలకు రూ.16వేల కోట్లు, ఎస్టీలకు రూ.4వేల కోట్లు కోత పెట్టారని విమర్శించారు. మొత్తం దాదాపు రూ.29వేల కోట్లు ఇవ్వలేదని అన్నారు. గతంలో విదేశీ విద్యా పథకంలో చదువుతున్న వారికి సైతం పథకం సొమ్మును నిలిపేశారన్నారు. ఎపి ప్రభుత్వం పబ్లిసిటీ ఖర్చు రూ.15వందల కోట్లు, స్కూళ్లు, ప్రభుత్వ కార్యాలయాలకు వైకాపా పార్టీ రంగులు వేయటానికి పెట్టిన ఖర్చ అక్షరాలా రూ.4,500 కోట్లు అన్నారు. కోర్టులు మొట్టికాయలు వేయటంతో మళ్లీ రంగులు మార్చటానికి పెట్టిన ఖర్చు రూ.2వేల కోట్లు అన్నారు. అలాగే ఇతరత్రా వృధా ఖరుచలు వేల కోట్లు ఉన్నాయని, మొత్తంగా రూ.21,500 కోట్ల ప్రజాధనాన్ని ప్రభుత్వం దుర్వినియోగం చేసిందన్నారు. జనసేన పార్టీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీలకు సంపూర్ణ సాధికారిత అందిస్తామని అన్నారు. జనసేన పార్టీ ఎవరితో పొత్తులో ఉన్నా కచ్చితంగా చెప్పింది చేస్తామన్నారు. మేం బహిరంగంగా భారతీయ జనతా పార్టీతో మిత్రపక్షంగా మెలుగుతున్నామని, అధికార వైకాపా నాయకుడు కేంద్రంతో మంచిగా మెలిగితే మంచిది అన్నట్టు మెసులుతున్నారని అన్నారు.. మేం బిజెపితో పొత్తులో ఉండి, ప్రభుత్వం ఏర్పాటుచేస్తే కచ్చితంగా మేం అనుకున్నవి అనుకున్నట్టు చేసి చూపిస్తామన్నారు.జనసేన పార్టీ పిఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, బడుగు జనుల బాగు కోసం గొప్పకలలుగన్న కాన్షీరామ్ వంటి మహనీయులు వారి అభ్యున్నతి కోసం చివరి వరకు పాటుపడ్డారని, అయితే దేశంలోని దళితులు, గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం తీసుకొచ్చిన ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని నేటి పాలకులు పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు.. ఉప ప్రణాళిక నిధులు కేటాయింపులను కాగితాల్లోనే చూపించి, వ్యయం మాత్రం వేరే ఖర్చులకు పెడుతూ, వైకాపా ప్రభుత్వం పూర్తి ఎస్సీ, ఎస్టీలను మోసం చేస్తోందని అన్నారు. 2013లో తాను శాసన సభాపతిగా ఉన్న సమయంలోనే దేశంలోని అద్భుతమైన ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టానికి ఆమోదం లభించిందన్నారు. శాసన సభలో దాదాపు 8 గంటలకుపైగా చర్చ జరిపి, అర్ధరాత్రి 12 గంటలదాకా దీనిపై పూర్తి స్థాయిలో అందరి అమోదం తీసుకున్న తర్వాతనే చట్టాన్ని ఆమోదించామన్నారు. అయితే ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు చట్టానికి నిధులు కేటాయింపు చూపటం తప్ప, ఖర్చుపెట్టింది పూర్తిగా శూన్యం చేశాయన్నారు. ఎస్సీ, ఎస్టీసబ్‌ప్లాన్ నిధులకు భారీ కేటాయింపులు చేసినట్టు చెబుతున్న వైకాపా ప్రభుత్వం వాటిని పూర్తిగా వేరే పథకాలకు మళ్లిస్తోందన్నారు.

**నోడల్ ఏజన్సీల జాడేది?:** ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టంలో కీలకమైన అంశంగా నిధుల కేటాయింపు, ఖర్చులు, అభివృద్ధిపై పూర్తిస్థాయిలో నిబంధనలు ఉన్నాయని, ఉపాధి హామీ పథకం తరహాలో ప్రత్యేకమై ఆడిట్, నోడల్ ఏజెన్సీలు చట్టం అమలును పర్యవేక్షించాలన్నారు. నిధుల కేటాయింపును అలాగే పనుల కేటాయింపులను చూడాలన్నారు. దీనికోసం ప్రత్యేకమైన వ్యవస్థ చట్టంలో ఉందన్నారు. ప్రస్తుతం ఎక్కడా నోడల్ ఏజెన్సీలజాడ కానీ, అలాగే చట్టం అమలు, నిధులు కేటాయింపులపై సమీక్షలు కానీ జరగటంలేదన్నారు.కచ్చితంగా ప్రభుత్వం చట్టం అమలుపై సోషల్ ఆడిట్ జరిపించాలన్నారు.

**యువతలో ప్రశ్నించే తత్వం పెరగాలి:** యువతలో ప్రశ్నించే తత్వం పెరగాలని అన్నారు. ముఖ్యంగా మనకు రావల్సిన నిధులు మనకు కేటాయించకుండా చేస్తున్న పాలకులను ప్రశ్నించాల్సిన అవసరం ఉందన్నారు. వైకాపా ప్రభుత్వం భయపెట్టే పాలన చేయాలని భావిస్తోందని, ముఖ్యంగా చిన్నచిన్న సోషల్‌మీడియా పోస్టులకు అరెస్టులు, కేసులు పెడుతోందని దుయ్యబట్టారు. ఇలాంటి దమనకాండ సాగిస్తున్న ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన అవసరం ఉందన్నారు. కచ్చితంగా ప్రశ్నించే తత్వం అందరిలో పెరగాలన్నారు. ఈ సమావేశంలో రిటైర్డ్ ఐఎఎస్ అధికారి డి.వరప్రసాద్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెదపూడి విజయ్‌కుమార్, అరకు నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి వంపూరు గంగులయ్య తదితరులు ఉన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల మేధావులు పాల్ దివాకర్, డాక్టర్ సుధాకరరావు, వడ్డాది అప్పలరాజు, ఇమ్మడి విజయ్‌పాల్, డాక్టర్ పాటిబండ్ల ఆనందరావు, మోహన్‌కుమార్ ధర్మ, కుడుముల రామచంద్రయ్య తదితరులు తమ అభిప్రాయాలు, పరిశీలను వెల్లడించారు.

# పాముకాటుకు బలి

≫ అది చూసిన మణికంఠ పామును మెడలో వేసుకుని సెల్ఫీ దిగడానికి సిద్దమై య్యాడు.మొదటి ప్రయత్నంలో పామును మెడలో వేసుకుని కొన్ని ఫోటోలకు ఫోజులు ఇచ్చాడు. అయితే మెడలో ఉన్న పాము కింద పడిపోతుండగా మళ్లీ గట్టిగా పట్టుకునే ప్రయత్నంలో కాటు వేసింది.ఇది గమనించిన స్థానికు లు హుటాహుటిన ఆసుపత్రికి తీసుకుని వెళ్లారు. మార్గమద్యంలోనే పరిస్థితి విషమించి మద్యలోనే ఆ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు.


సంచార పశువైద్యశాలలు

# జిల్లా కేంద్రాల్లో వెటర్నరీ క్లినిక్కులు

≫ అంబులెన్స్‌లో ఉంటుందన్నారు.108 అంబులెన్స్ తరహాలో ఫోన్ చేసిన వెంటనే సంచార పశువైద్యశాల అందుబాటులోకి వస్తుందన్నారు.ఇందులో పశువుల వ్యాధులకు సంబంధించిన అన్ని రకాల టీకాలు, మందులు అందుబాటులో ఉంటాయన్నారు.పశువును వాహనంలోకి ఎక్కించేందుకు హైడ్రాలిక్ సౌకర్యం ఉండేలా ఏర్పాటు చేసామన్నారు. ప్రాథమిక వైద్యసేవలతో పాటుగా పశువులు. గొర్రెలు, మేకలు.పెంపుడు జంతువులు మైనర్ సర్జరీలు చేసేందుకు ఈ వాహనాల్లో సదుపాయాలుంటాయన్నారు.అవసరమైతే హైడ్రాలిక్ లిఫ్ట్ సౌకర్యంతో పశువును వాహనంలోకి ఎక్కించి అవసరమైతే తక్షణం శస్త్రచికిత్సను చేస్తారన్నారు.అత్యవసర పరిస్థితుల్లో పశువులను దగ్గరలోని ఏరియా పశువైద్యశాలకు,వెటర్నరీ పాలి క్లినిక్‌లకు తరలిస్తారన్నారు. వైద్యం అందించిన తరువాత ఆ పశువును తరిగి పాడిరైతు,గొర్రెలు,మేకలు పెంపకం దార్ల ఇంటికి తీసుకుని వెళ్ళడం జరుగుతుందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో పశువులకు అన్ని రకాల వైద్యసేవలు అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.గ్రామాల్లో శాశ్వత ప్రతిపాదికన పశువైద్యశాలలు నిర్మిస్తున్నామన్నారు.పాత వాటిని అభివృద్ది చేస్తున్నామన్నారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో తమ ప్రభుత్వ హయంలో రూ.110 కోట్లు వ్యయంతో రాష్ట్రంలో నూతన పశువైద్యశాలలను ఏర్పాటు చేసామన్నారు. మూగజీవాలు తీవ్ర అనారోగ్యానికి గురైనప్పుడు 1962కి టోల ఫ్రీ నెంబరుకు ఫోన్ చేస్తే ప్రయోజనం ఉంటుందన్నారు. 81 రకాల మందులు,54 పరికరాలు అంబులెన్స్ అనుసంధాన ల్యాబ్‌లో ఉంటాయన్నారు.ఈ కాల్ నెంబరుతో పాటు ఇంటిగ్రెటెడ్ కాల్ నెంబరుగా ఉన్న 155251ని ఉపయోగించుకోవచ్చనన్నారు. కాల్‌సెంటర్‌కు రోజుకు సగటున 1500ల చొప్పున 8 నెలల్లో 3.75లక్షల కాల్స్ వచ్చాయన్నారు,ఈ కాల్స్ ఆధారంగా 6,345 మేజర్,10,859 మేజర్ సర్జరీలు నిర్వహించినట్లు తెలిపారు. పాడిరంగంలోను మంచి లాభాలను అర్జించే దిశలో రైతులకు తమ పశువులకు అందించేందుకు మంచి దాణాను రాయితీపైన అందిస్తున్నామన్నారు. క్వా ఉత్పత్తులకు గిట్టుబాటు దర,మార్కెటింగ్‌పై ప్రభుత్వం దృష్టి పెట్టినట్లు తెలిపారు.పిషింగ్ హర బ్ర్లు అందుబాటులోకి తీసుకుని వస్తున్నారు. ప్రతిపాదిత పిషింగ్ హార్బర్ల్లు చాలా వరకు నిర్మాణ దశను దాటాయన్నారు.మండల స్ధాయిలో సైతం ఆక్వా ఉత్పత్తుల నిల్వకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.వ్యవసాయ.పాడి.పశు సంవర్ధకశాఖా విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మదుసూధన్‌రెడ్డి,మత్స్యశాఖ కమిషనర్ కన్నబాబు,ఏపీ డెయిరీ డెవలప్‌మెంట్ కోపరేటివ్ పెడరేషన్ ఎంబీ బాబు, పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ ఆర్,అమరేంద్రకుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి అనుగుణంగా పాడి,పశుస ంవర్ధక,మత్స్యశాఖలపై అధికారులతో సీఎం జగన్ సమీక్షను నిర్వహించారు.

# హైకోర్టుకు కొత్తగా ఇద్దరు జడ్జిలు

≫తో న్యాయమూర్తుల సంఖ్య 32కు చేరుకుంటుంది...ఏపీ హైకోర్టుకు న్యాయమూర్తులుగా నియమితులైన వెంకట జ్యోతిర్మయి గుంటూరు జిల్లా తెనాలికి చెందిన వారు.2008లో నేరుగా జిల్లాజడ్జి క్యాడర్‌లో ఎంపికయ్యారు.ఫ్యామిలీ,ఎస్సీ,ఎస్టీ,సీబీఐ కోర్టు ల్లో పని చేసారు.వ్యాట్ ట్రిబ్యునల్ చైర్మన్‌గా, విశాఖ,ప్రకాశం జిల్లాలకు ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించారు.ప్రస్తుం తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో పీడీజెగా పనిచేస్తున్నారు.మరో న్యాయాధికారి వెణుతురుమల్లి గోపాల కృష్ణారావు స్వస్థలంకృష్ణాజిల్లా చల్లపల్లి,అవనిగడ్డ బార్‌అసోషియేషన్‌లో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేసారు. 1994లో జూనియర్ సివిల్ జడ్జిగా పదొన్నతి పొందారు.2016లో పదొన్నతిపై శ్రీకాకుళం,తిరుపతిల్లో అదనపుజిల్లాజడ్జిగా సేవలందించారు.ప్రస్తుతం గుంటూరు మొదటిఅదనపుజిల్లా జడ్జిగా పనిచేస్తున్నారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:25/01/23

| DAY - SINGAM SERIES Dr No:171 | DAY - KUIL SERIES Dr No:171 |
|---|---|
| 1st Prize Rs.100000/- 167284 | 1st Prize Rs.100000/- 526453 |
| 2nd Prize Rs.7000/- 99394 | 2nd Prize Rs.7000/- 26103 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14215 32421 33148 48932 56177 | 10096 14665 19193 42054 44377 |
| 64619 69653 73925 75549 89061 | 50228 53189 75368 76087 95019 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2874 2914 4509 5793 6791 7514 7545 | 0881 2439 2945 3603 4995 6210 6493 |
| 7879 9247 9991 | 7609 8040 9014 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0059 2824 3103 3605 4198 4771 5201 | 0656 3557 6162 6338 7086 7541 7595 |
| 8182 9300 9727 | 8059 8509 9612 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0024 1116 2614 4442 5305 7537 8907 | 0021 0896 2826 4221 5534 7659 8441 |
| 0205 1117 2699 4444 5701 7566 8935 | 0041 1191 2914 4299 5957 7665 8479 |
| 0213 1131 2859 4447 5707 7576 9032 | 0168 1414 2917 4313 6053 7696 8966 |
| 0249 1315 2873 4550 5735 7822 9206 | 0211 1497 3009 4489 6140 7739 9107 |
| 0263 1379 2892 4608 5828 7858 9489 | 0264 1595 3052 4778 6247 7746 9377 |
| 0429 1381 3034 4748 5928 7937 9513 | 0294 1788 3088 4835 6440 7944 9518 |
| 0682 1559 3423 4762 5981 8324 9620 | 0299 2131 3172 4901 6541 7995 9617 |
| 0756 1622 3436 4763 6005 8371 9679 | 0335 2214 3210 4990 6587 8012 9732 |
| 0762 1647 3606 5033 6204 8459 9766 | 0344 2220 3285 5226 7014 8022 9765 |
| 0783 1896 3727 5055 6267 8466 9860 | 0385 2242 3578 5248 7097 8076 9939 |
| 0930 2149 3744 5075 6568 8546 | 0493 2403 3607 5251 7257 8078 |
| 0952 2259 4017 5103 6702 8614 | 0583 2496 3807 5300 7375 8111 |
| 0954 2269 4130 5127 6918 8633 | 0697 2512 3990 5313 7558 8129 |
| 1056 2359 4154 5194 6919 8810 | 0808 2595 4004 5424 7560 8196 |
| 1079 2609 4228 5279 7312 8829 | 0837 2624 4146 5468 7585 8434 |

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:25/01/23

| DAY - ROSA SERIES Dr No:171 | DAY - DEAR SERIES Dr No:171 |
|---|---|
| 1st Prize Rs.100000/- 378237 | 1st Prize Rs.100000/- 717396 |
| 2nd Prize Rs.7000/- 19078 | 2nd Prize Rs.7000/- 34027 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00831 11928 14715 40281 58241 | 03670 14912 44166 52658 64784 |
| 63096 81565 95284 96778 99914 | 67459 75760 76476 91730 96096 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0074 0790 2392 3569 3766 7792 7916 | 0859 0860 1315 3497 5055 6322 7128 |
| 8644 9754 9916 | 7623 8077 8587 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0827 5029 5135 5152 5516 5765 5932 | 0022 1183 1191 1989 2107 2127 4317 |
| 8427 8654 9964 | 7394 7671 8567 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0162 0995 2287 3828 5206 7945 8962 | 0055 1121 2583 3932 5375 6925 8833 |
| 0166 1248 2410 3836 5266 7964 9057 | 0061 1215 2881 3942 5693 7026 8931 |
| 0208 1278 2560 3837 5439 8003 9208 | 0064 1287 2982 4277 5695 7166 9054 |
| 0256 1315 2603 3898 5596 8041 9252 | 0469 1623 2992 4352 6005 7223 9063 |
| 0437 1590 2611 4015 5620 8125 9254 | 0742 1693 3184 4381 6025 7292 9351 |
| 0454 1674 2730 4123 5690 8154 9731 | 0824 1694 3225 4589 6180 7292 9407 |
| 0508 1761 2837 4316 5951 8364 9818 | 0837 1726 3414 4679 6216 7333 9528 |
| 0583 1836 2927 4515 6078 8384 9922 | 0912 1745 3545 4781 6450 7481 9896 |
| 0637 1933 3340 4560 6513 8462 9973 | 0917 1909 3607 4837 6516 7658 9944 |
| 0738 1984 3477 4681 7395 8497 9978 | 0965 2126 3673 4869 6517 8037 9989 |
| 0763 2012 3516 4734 7452 8563 | 1048 2144 3679 4878 6628 8160 |
| 0798 2039 3575 4759 7548 8673 | 1053 2258 3770 5132 6794 8281 |
| 0810 2177 3597 4986 7593 8682 | 1056 2338 3811 5152 6802 8738 |
| 0884 2201 3642 5022 7680 8715 | 1096 2404 3817 5258 6806 8768 |
| 0977 2237 3662 5091 7781 8736 | 1099 2490 3921 5294 6898 8785 |

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:25/01/23

| DAY - THANGAM SERIES Dr No:171 | DAY - VAIRAM SERIES Dr No:30 |
|---|---|
| 1st Prize Rs.100000/- 486825 | 1st Prize Rs.50000/- 256971 |
| 2nd Prize Rs.7000/- 42799 | 2nd Prize Rs.7000/- 23983 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03563 05016 16128 20363 30891 | 16721 17259 17802 19417 22620 |
| 35023 43874 54731 68829 78260 | 40204 50160 50290 60629 86533 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0418 2609 4384 4473 5744 5851 6091 | 0133 1195 3376 4102 7172 8964 9128 |
| 6179 6530 8572 | 9143 9193 9605 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0677 1822 1946 2024 6145 6438 8907 | 1415 1928 4163 6326 6824 7049 8451 |
| 8937 9321 9355 | 9327 9831 9965 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0015 1470 3629 4756 6022 7627 8860 | 0052 1402 3104 4485 6455 7895 9428 |
| 0065 1793 3700 4777 6029 7632 9040 | 0077 1569 3232 4576 6509 7965 9438 |
| 0169 1794 3760 4843 6143 7694 9061 | 0149 1596 3251 4625 6699 8033 9457 |
| 0189 1865 3763 4881 6241 7709 9280 | 0352 1740 3356 4699 6774 8115 9472 |
| 0559 2070 3794 4929 6268 7790 9377 | 0357 1848 3439 4710 6798 8177 9505 |
| 0835 2106 3881 4952 6350 7850 9531 | 0567 1866 3491 4714 6799 8242 9549 |
| 0937 2279 3931 5069 6367 7935 9746 | 0672 2039 3514 5097 6863 8284 9555 |
| 0938 2289 4104 5404 6403 8050 9793 | 0737 2270 3713 5375 7115 8675 9642 |
| 0962 2515 4175 5466 6552 8086 9931 | 0854 2348 3925 5527 7135 8791 9712 |
| 0994 2670 4190 5769 6752 8257 9983 | 0856 2384 3972 5607 7138 9042 9935 |
| 1114 2736 4240 5839 6832 8329 | 0925 2510 4051 5625 7205 9133 |
| 1118 2746 4284 5888 6988 8434 | 1075 2601 4166 5744 7229 9165 |
| 1256 2909 4367 5920 7310 8602 | 1108 2803 4212 5806 7665 9192 |
| 1371 2986 4401 5945 7428 8714 | 1255 2913 4227 5882 7713 9225 |
| 1379 3065 4666 6008 7467 8772 | 1296 2985 4304 6142 7853 9404 |

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:25/01/23

| DAY - NALLANERAM SERIES Dr No:171 | DAY - MANI SERIES Dr No:30 |
|---|---|
| 1st Prize Rs.50000/- 149177 | 1st Prize Rs.50000/- 381642 |
| 2nd Prize Rs.7000/- 65956 | 2nd Prize Rs.7000/- 41503 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08081 20330 21739 27304 27502 | 13890 31822 39032 53364 79064 |
| 63721 75241 77999 83049 97056 | 81544 82202 90877 91633 97843 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0189 2340 3432 4706 5672 6482 6900 | 0978 1035 2052 2726 2892 4511 7007 |
| 9025 9410 9892 | 7899 8555 9739 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1212 1348 2086 3639 4527 4941 5348 | 1115 1284 2680 2721 3604 4164 4378 |
| 5656 9385 9819 | 5953 6688 7507 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0581 2379 4318 5513 6383 7366 9069 | 0030 1390 2997 4708 5776 7206 8490 |
| 0759 2475 4328 5527 6422 7409 9144 | 0112 1528 3018 4774 5874 7241 8824 |
| 0883 2630 4421 5636 6468 7458 9183 | 0277 1656 3315 4824 6121 7286 8843 |
| 0915 2727 4430 5668 6499 7522 9262 | 0305 1844 3449 4972 6234 7536 9101 |
| 0936 2758 4443 5694 6533 7558 9413 | 0369 1875 3454 5003 6582 7580 9221 |
| 1089 3244 4746 5739 6680 7735 9481 | 0465 2107 3607 5130 6584 7647 9295 |
| 1273 3270 4813 5744 6773 7960 9524 | 0466 2137 3718 5217 6607 7927 9503 |
| 1314 3395 4835 5971 6802 7998 9685 | 0496 2142 3765 5277 6674 8055 9649 |
| 1374 3622 4853 6003 6819 8059 9709 | 0787 2322 3778 5312 6703 8142 9714 |
| 1503 3649 4882 6139 6936 8161 9858 | 0895 2484 3827 5359 6807 8161 9932 |
| 1764 3695 4911 6212 6960 8342 | 1057 2583 3912 5386 6830 8205 |
| 1883 3963 4947 6250 7085 8439 | 1096 2690 4051 5400 6915 8267 |
| 1892 4029 4962 6269 7101 8673 | 1098 2698 4056 5469 7038 8316 |
| 2128 4055 4969 6281 7231 8736 | 1218 2876 4318 5555 7082 8358 |
| 2344 4158 5267 6368 7362 8954 | 1267 2923 4349 5767 7129 8478 |

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:25/01/23

| DAY - KUMARAN SERIES Dr No:171 | DAY - VISHNU SERIES Dr No:171 |
|---|---|
| 1st Prize Rs.50000/- 939215 | 1st Prize Rs.50000/- 736510 |
| 2nd Prize Rs.7000/- 44378 | 2nd Prize Rs.7000/- 84740 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01520 07307 16009 19166 27297 | 14895 15409 26096 37685 38871 |
| 35977 67962 74841 79243 87500 | 41783 58715 78369 92879 94379 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0655 1887 3576 4842 5085 6241 6528 | 0311 1146 1211 1404 2081 4736 5973 |
| 9298 9889 9931 | 6526 6561 9863 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0300 1721 2235 4399 4918 5061 7075 | 0053 0145 0255 0835 0915 2061 2212 |
| 7179 9277 9499 | 3758 4488 7421 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0056 1768 2926 4659 5841 7511 9305 | 0014 0997 2364 3665 5327 7081 9410 |
| 0089 1939 3151 4675 5879 7691 9313 | 0080 1054 2449 3778 5379 7168 9448 |
| 0247 2025 3154 4891 5978 7828 9404 | 0112 1164 2494 3830 5498 7511 9466 |
| 0435 2048 3242 4976 6192 7956 9509 | 0153 1205 2572 3907 5540 7554 9556 |
| 0972 2081 3265 5051 6224 8126 9522 | 0303 1372 2599 4016 5724 7695 9594 |
| 0994 2205 3312 5091 6229 8127 9545 | 0362 1499 2842 4080 5895 7786 9596 |
| 1084 2267 3434 5127 6291 8251 9640 | 0453 1559 2969 4241 6225 7880 9638 |
| 1137 2340 3639 5155 6377 8298 9841 | 0488 1787 3057 4382 6290 8226 9651 |
| 1257 2415 3645 5226 6453 8384 9872 | 0547 1836 3150 4559 6418 8348 9726 |
| 1339 2458 3752 5541 7039 8660 9962 | 0662 1971 3296 4582 6419 8448 9956 |
| 1376 2478 3799 5641 7084 8684 | 0713 2119 3304 4773 6435 8471 |
| 1400 2488 4180 5673 7202 8870 | 0742 2274 3306 4797 6537 8651 |
| 1547 2621 4523 5712 7274 8969 | 0760 2299 3330 4991 6635 9045 |
| 1557 2697 4616 5714 7363 9025 | 0894 2316 3399 5173 6777 9083 |
| 1736 2797 4650 5832 7448 9258 | 0988 2336 3448 5212 6930 9163 |

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:25/01/23

| SWARNALAXMI SERIES Dr No:171 | DAY - LION SERIES Dr No:30 |
|---|---|
| 1st Prize Rs.50000/- 454700 | 1st Prize Rs.50000/- 218182 |
| 2nd Prize Rs.7000/- 98445 | 2nd Prize Rs.7000/- 75947 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19835 21142 21357 32259 43283 | 18580 29358 31146 42123 42508 |
| 54132 65492 76245 76942 87636 | 53891 64488 75423 86702 97352 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1341 1937 3100 4790 5468 5601 6941 | 0753 0765 1391 2098 2617 5575 7596 |
| 8028 9040 9221 | 8259 9084 9537 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0141 0969 2195 2990 3478 3684 3799 | 0492 1517 2510 3309 4364 4963 5977 |
| 5961 8722 9270 | 8493 9294 9484 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0009 1540 2863 4525 5632 7214 8988 | 0153 1262 2938 5248 6718 7738 9476 |
| 0087 1727 3070 4688 5834 7272 9010 | 0231 1320 2966 5294 6960 7754 9532 |
| 0126 1801 3074 4696 5880 7362 9214 | 0234 1501 3145 5455 7023 8024 9590 |
| 0142 1812 3212 4917 5883 7385 9298 | 0240 1520 3464 5500 7164 8047 9620 |
| 0238 1821 3371 4959 5980 7720 9401 | 0335 1731 3582 5803 7214 8193 9660 |
| 0260 1858 3374 5259 6331 7724 9512 | 0407 1824 3605 5859 7321 8577 9733 |
| 0462 1926 3411 5265 6347 7896 9577 | 0485 1946 4081 5964 7387 8687 9769 |
| 0850 1988 3521 5282 6396 8193 9716 | 0522 1948 4089 6078 7402 8728 9918 |
| 0874 2161 3617 5314 6401 8354 9920 | 0604 1963 4152 6105 7451 8733 9950 |
| 0941 2320 3804 5346 6413 8375 9935 | 0647 2133 4204 6289 7502 8745 9983 |
| 1053 2410 3814 5427 6446 8461 | 0730 2241 4279 6354 7593 8964 |
| 1079 2459 4039 5450 6543 8662 | 0824 2438 4390 6385 7618 8993 |
| 1143 2612 4179 5514 6677 8663 | 0956 2539 4555 6432 7641 9047 |
| 1228 2807 4347 5588 6688 8922 | 1112 2608 4566 6556 7668 9214 |
| 1370 2818 4448 5621 7023 8934 | 1249 2781 4765 6656 7731 9269 |

# పారిశ్రామికవేత్తలే బ్రాండ్ అంబాసిడర్లు

≫ అని అన్నారు. ఈసదస్సు వలన రాష్ట్రం ఆర్థికంగా బలోపేతం అవుతుందని అన్నారు. విశాఖపట్నం-చెన్నై, హైదరాబాద్-బెంగళూరు, బెంగళూరు-చెన్నై కారిడార్లను అభివృద్ధి చేసి తద్వారా రాష్ట్రానికి మరిన్ని పరిశ్రమలు తీసుకురావాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారని మంత్రి అమర్నాథ్ చెప్పారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో పరిశ్రమలను ఏర్పాటు చేయడానికి సుమారు 50 వేల ఎకరాల భూమిని సిద్ధం చేశామని ఆయన చెప్పారు. మచిలీపట్నం పోర్టుకు త్వరలోనే శంకుస్థాపన చేస్తామని భావనపాడు మైనర్ పోర్టుగా ఉంటుందని ఆమన చెప్పారు. ఈ గ్లోబల్ సమ్మిట్ కు ముందే రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త పారిశ్రామిక విధానాన్ని తీసకువస్తుందని పారిశ్రామిక రంగంలో నిపుణులు, పారిశ్రామిక వేత్తలతో చర్చించిన తర్వాతే ఈ పాలసీని అమలులోకి తీసుకొస్తామని ఆయన చెప్పారు.

**రూ.1,87,000కోట్ల నుంచి...పెట్టుబడులు ప్రారంభమవుతాయి:** ఇలా ఉండగా గత ప్రభుత్వ హాయాంలో నాలుగు పార్ట్నర్‌షిప్ సమ్మిట్లు జరిగాయిని తద్వారా 18లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు వచ్చాయని 30లక్షల మందికి ఉద్యోగాలు వచ్చాయని ప్రతిపక్ష నాయకులు డబ్బాలు కొట్టుకుంటున్నారని అందులో ఏమాత్రం వాస్తవం లేదని మంత్రి చెప్పారు. వాస్త వానికి ఆ నాలుగుసమ్మిట్ల ద్వారా 1,87,000కోట్ల రూపాయల పెట్టుబడులు మాత్రమే వచ్చాయని ఈగ్లోబల్ సమ్మెట్లో ఇక్కడ నుంచే పెట్టుబడుల తొలిమెట్టు ప్రారంభమవుతుందని దీనిని మించి పెట్టుబడులు ఏ మేరకు వస్తామన్నది త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. కాగా ఈసదస్సు ను తాము రాజకీయంగా వాడుకోవాలనను కోవడం లేదని ఆయన స్పష్టం చేశారు. పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కరికాల వల్లవన్ మాట్లాడుతూ నిబద్ధత నమ్మకం కలిగిన ప్రభుత్వం రాష్ట్రంలో ఉందని పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా ఉన్న విధానం అందుబాటులో ఉందని చెప్పారు. మేజర్ ఇండస్ట్రీయల్ కారిడార్ లు రాష్ట్రంలోనే ఉన్నాయని తెలిపారు. ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాలు కలిగిన రాష్ట్రం కూడా ఇదేనని, ఆరు మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కులు ఆంధ్రప్రదేశ్లో ఉన్నాయని అని చెప్పారు. ఈకార్యక్రమంలో పరిశ్రమల శాఖ డైరెక్టర్ సృజన, రాష్ట్ర ఎంఎస్ఎంఈ బోర్డు చైర్మన్ రవీంద్రనాధ్ సిఐఐ చైర్మన్ రవీంద్రానాధ్, సిఐఐ చైర్మన్ ధీరజ్ మ్యారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఎంపి అవినాష్ రెడ్డికి మరోసారి సిబిఐ నోటీసులు

≫ విచారణకు హాజరు కావాల్సిందిగా సీబీఐ నోటీసులో పేర్కొన్నారు. ఇందుకు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి స్పందిస్తూ జిల్లాలో ఐదు రోజులు షెడ్యూల్ ప్రకటించామని, ఒకరోజు ముందే నోటీసులు అందించారని కావున 24వ తేదీన విచారణకు హాజరు కాలేనని ఐదు రోజులు గడువిస్తే హాజరవుతానని తన పీఏ ద్వారా సీబీఐ అధికారులకు లేఖ రాయడంతో పాటు విలేకర్ల సమావేశంలో కూడా తెలిపారు. అయితే మరోసారి సీబీఐ అధికారులు బుధవారం ఎంపీ నివాసం చేరుకుని ఈనెల 28న ఉదయం 11.00గంటలకు హైదరాబాదులోని సీబీఐ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని నోటీసులో పేర్కొన్నట్లు సమాచారం. అలాగే పులివెందులలో బుధవారం కేసు సంబంధిత వ్యక్తులకు సంబంధించి వాళ్లను కూడా విచారించినట్లు సమాచారం.

# వికసించిన 'పద్మాలు'

≫ 91మందికి పద్మశ్రీ పురస్కారాలను ప్రకటించింది. తెలుగు రాష్ట్రాల నుంచి మొత్తం 12మందికి పద్మ పరస్కారాలు లభించాయి. ఆధ్యాత్మిక విభాగంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త చినజీయర్ స్వామితోపాటు కమలేశ్ డి పటేల్‌ను పద్మభూషణ్‌కు ఎంపిక చేశారు. తెలంగాణ నుంచి పద్మశ్రీకి ఎంపికైనవారిలో మోదుగు విజయ్‌గుప్తా(సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం), పసుపులేటి హనుమంతరావు(వైద్యం), బి.రామకృష్ణారెడ్డి(సాహిత్యం, విద్య)..ఆంధ్రప్రదేశ్ నుంచి పద్మశ్రీకి ఎంపికైనవారిలో సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి, కోట సచిదానందశాస్త్రి,సివి రాజు (కళలు), గణేశ్ నాగప్ప, అబ్బారెడ్డి నాగేశ్వరరావు (సైన్స్ అండ్ ఇంజినీరింగ్), సంకురాత్రి చంద్రశేఖర్(సామాజిక సేవ), ప్రకాశ్ చంద్రసూర్(సాహిత్యం, విద్య) ఉన్నారు. పద్మ విభూషణ్‌కు ఎంపికైన వారిలో సమాజ్‌వాదీ పార్టీ వ్యవస్థాపకుడు ములాయంసింగ్ యాదవ్ (మరణానంతరం), బాలకృష్ణ దోషి (మరణానంతరం, గుజరాత్), కర్నాటక మాజీ సిఎం ఎస్‌ఎం కృష్ణ, తబలా విద్వాంసుడు జాకీర్ హుస్సేన్ ఉన్నారు. పద్మభూషణ్‌కు ఎంపికైనవారిలో ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి భార్య సుధామూర్తి, పారిశ్రామికవేత్త కుమారమంగళం బిర్లా ఉన్నారు.


ఈజిప్టు అధ్యక్షుడు ఎల్‌సిసి, ప్రధాని మోదీ సమక్షంలో బుధవారం న్యూఢిల్లీలో రెండు దేశాల మధ్య జరిగిన ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న దృశ్యం

## వారం - వర్జ్యం

**26-1-2023 గురువారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, మాఘ మాసం, శుక్ల పక్షం, కార్తె శ్రవణం
పంచమి సా.04-36; ఉత్తరాభాధ్ర రా.12-57
వర్జ్యం ఉ.11-06 ల 12-38
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** బ్యాంకు రుణాలు తీర్చడంలో ఇబ్బందులు. ముఖ్యమైన నిర్ణయం అమలు.

**వృషభం:** ఆలోచనలు ఫలిస్తాయి. దేశాంతర ప్రయాణం చేస్తారు.

**మిథునం:** ఆరోగ్య సమస్యలుంటాయి. విద్యార్థులకు శుభ యోగం.

**కర్కాటకం:** చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. వాహన యోగం.

**సింహం:** స్త్రీలకు శుభ యోగం. క్రయ-విక్రయాలు సామాన్యంగా ఉంటాయి.

**కన్య:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆకస్మిక ధన లాభ సూచన.

**తుల:** సాహస నిర్ణయాలు అమలు. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

**వృశ్చికం:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి.ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**ధనుస్సు:** నూతన వ్యక్తులతో పరిచయం ఏర్పడుతుంది. చిరు వ్యాపారులకు లాభం.

**మకరం:** అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయి. పెట్టుబడులు లభిస్తాయి.

**కుంభం:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి. ఆకస్మిక ప్రయాణ సూచన.

**మీనం:** శుభ కార్యాలకు హాజరవుతారు. శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్




## ఉమన్ ప్రీమియర్‌లీగ్‌కు ఫ్రాంచైజీలు రూ.4670 కోట్ల బిడ్లు

**న్యూఢిల్లీ, జనవరి 25:** మహిళల ఐపిఎల్‌కోసం ఫ్రాంచైజీలనుంచి అనూహ్యస్పందన లభించింది. ఐదు ఫ్రాంచూజీల విజేతలు కలిపి బిసిసిఐ సైతం ఊహించనిస్థాయిలో 4669.99 కోట్లకు బిడ్లు దాఖలుచేసాయి. 2008లో పురుషులైపిఎల్‌ప్రారంభం కాగా అపుడు ఎనిమిది ఫ్రాంచైజీలకోసం దాఖలుచేసిన బిడ్లకంటే మహిళల ఐపిఎల్‌కు వచ్చిన బిడ్లమొత్తం ఎక్కువని బిసిసిఐ కార్యదర్శి జైషా వెల్లడించారు. క్రికెట్‌చరిత్రలో ఇది చరిత్రాత్మకమైన రోజన్న జైషా మహిళల ఐపిఎల్ 2008లో ప్రారంభం అయిన పురుషుల ఐపిఎల్ రికార్డులను బద్దలు కొట్టిందన్నారు. మహిళల క్రికెట్‌లో విప్లవాత్మక మార్పులకు ఇది ఆరంభం అన్న ఆయన మహిళాక్రికెటర్లను మాత్రమే కాకుండా యావత్‌క్రీడా సమాజాన్ని ఇది మార్చివేస్తుందన్నారు. ఇప్పటి వరకూ డబ్ల్యు ఐపిఎల్ అని పిలుస్తున్న ఈలీగ్‌కు బిసిసిఐ విమెన్స్ ప్రీమియర్‌లీగ్‌గా పేరుపెట్టింది. ఈలీగ్ తొలిసీజన్‌లో ఐదు ఫ్రాంచైజీలు బరిలోకి వస్తున్నాయి. ఇందుకోసం అహ్మదాబాద్, ముంబయి, ఢిల్లీ, బెంగళూరు, లక్నో నగరాలను ఎంపికచేసారు. గౌతమ్ ఆదానికి చెందిన ఆదాని స్పోర్ట్స్‌లైన్‌ప్రైవేట్ లిమిటెడ్ అహ్మదాబాద్ ఫ్రాంచైజీని 1289 కోట్లకు దక్కించుకుంది. ముంబయి ఫ్రాంచైజీని 912 కోట్లకు ఇండియా వన్ స్పోర్ట్స్ సంస్థ రాబట్టింది బెంగళూరు ఫ్రాంచైజీని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు చెందిన రాయల్ ఛాలెంజర్స్ స్పోర్ట్స్ సంస్థ 901 కోట్లకు రాబట్టింది. ఢిల్లీ ఫ్రాంచైజీని జెఎస్‌డబ్ల్యు జిఎంఆర్‌క్రికెట్ సంస్థ 810 కోట్లకు కైవసంచేసుకుంది. లక్నోను రూ.757 కోట్లకు కాప్రి గ్లోబల్ హోల్డింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌సంస్థ చేజిక్కించుకున్నట్లు బిసిసిఐ ప్రకటించింది. 2008లో ఐపిఎల్ తొలి ఎడిషన్‌ప్రారంభం కాగా 8 ఫ్రాంచైజీలు కలిసి 2894కోట్లకు బిడ్లువేసాయి.15 ఏళ్ల తర్వాత ఐదు ఫ్రాంచైజీల కోసమే భారీ స్థాయిలో 4669 కోట్లు బిడ్లు దాఖలుచేయడం విశేషం. 2023నుంచి 2027 వరకూ వుమన్‌ప్రీమియర్‌లీగ్ మీడియా హక్కులను బిసిసిఐ ఇదివరకే విక్రయించింది. వయాకామ్ 18 మీడియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.951 కోట్లకు ఈ లీగ్‌ప్రసార హక్కులను దక్కించుకుంది. మార్చినెలలో వుమన్‌ప్రీమియర్‌ను ప్రారంభించే అవకాశం ఉంది. తొలిసీజన్ సక్సెస్ అయితే భవిష్యత్తులోఫ్రాంచైజీలను పెంచడంతోపాటు లీగ్‌ను విస్తరించేఛాన్స్ ఉందనిజైషా వెల్లడించారు.

## రాహుల్ అతియాలకు ఖరీదైన బహుమతులు!

**ముంబయి:** టీమిండియా స్టార్ బ్యాటర్ కెఎల్‌రాహుల్ తన చిరకాలప్రేయసి బాలివుడ్‌బ్యూటీ అతియా శెట్టిని పెళ్లిచేసుకున్న సంగతి తెలిసిందే. మహారాష్ట్రలోని ఖండాలలో జరిగిన ఈ వివాహానికి సన్నిహితులు స్నేహితులు హాజరయ్యారు. సునీల్‌శెట్టికి సన్నిహితంగా ఉండే షారూక్ ఖాన్, సల్మాన్‌ఖాన్‌లతోపాటు రాహుల్ సహ చరులు వరుణ్ ఆరోన్, ఉమేష్ యాదవ్‌లు పెళ్లికి వచ్చారు. అత్యంత అద్భుతమైన డిజైన్‌లు ఉన్న దుస్తులు ధరించిన ఈ జంట ఒక క్యాప్షన్ ఇచ్చింది. నీ వెలుగులో ఎలా ప్రేమించాలో నేర్చుకుంటా. ఈ రోజు మాకు అత్యంత విలువైనరోజు మాకెంతో ఇష్టమైన సన్నిహితులమధ్య మేం ఒక్కటయ్యాం. ఇది మా జీవితంలో మరిచిపోలేని రోజు. మీ ప్రేమ ఆశీర్వాదాలు మా ప్రయాణంలో తోడుగా ఉంటాయని అనుకుంటున్నామని రాసుకొచ్చారు. ఈ నూతన వధూవరులకు సినీ రాజకీయ క్రీడారంగ ప్రముఖులు సోషల్‌మీడియా వేదికగా శుభాకాంఓలు చెప్పారు. పెళ్లికి వెళ్లకపోయినా టీమిండియా మాజీ కెప్టెన్లు మహేంద్రసింగ్‌ధోనీ, విరాట్‌కోహ్లీలు భారీ బహుమతులు ఇచ్చినట్లు తెలుస్తోంది. వీరితోపాటు పలువురుప్రముఖులు కూడా ఖరీదైన బహుమతులు ఇచ్చారని పలుఛానెల్స్ వెల్లడించాయి. ధోనీ తనకు ఎంతో ఇష్టమైన నింజా బైక్‌ను రాహుల్‌కుగిఫ్ట్‌గా ఇచ్చారు. దీని విలువ 80 లక్షలు. ఇక కోహ్లీ రూ.2.17 కోట్లవిలువచేసే బిఎండబ్ల్యు లగ్జరీకారు బహుమతిగా ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇక కట్నం కింద ముంబయిలోని రూ.50 కోట్లవిలువైన విలాసవంతమైన అపార్టుమెంట్‌ను సునీల్‌శెట్టి ఇచ్చాడని పలుకథనాలు వెలువడ్డాయి. జాకీష్రాఫ్ 30 లక్షల వాచ్, సల్మాన్‌ఖాన్ 1.64 కోట్ల ఆడికారు, అర్జున్‌కపూర్ 1.15 కోట్ల విలువైన వజ్రాల బ్రాస్‌లెట్‌లు వచ్చాయి. 2019నుంచే పీకల్లోతు ప్రేమలో పడిన ఇద్దరూ చివరకు ఒక్కటయ్యారు.



## సూర్యభాయ్..ఐసిసి టి20 ప్లేయర్ ఆఫ్‌ది ఇయర్

**న్యూఢిల్లీ:** భారత క్రికెటర్ సూర్యకుమార్ యాదవ్ చరిత్ర సృష్టించాడు. ఐసిసి టి20 ప్లేయర్ ఆఫ్‌ది ఇయర్‌గా ఎంపికైన తొలిభారతక్రికెటర్‌గా సూర్యనిలిచాడు. 2022లో 31 టి20 మ్యాచ్‌లు ఆడిన సూర్య 187.43 స్ట్రైకరేట్, 46.56 సగటుతో 1164 పరుగులుచేసాడు. గత ఏడాది రెండు సెంచరీలు తొమ్మిది అర్థసెంచరీలు బాదిన మిస్టర్ 360, ఐసిసి టి20 ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలోకొనసాగుతున్న సంగతి తెలిసిందే. భారత జట్టులో ఆలస్యంగా చోటు దక్కించుకున్న సూర్య అంతర్జాతీయ క్రికెట్‌లో ఎదుర్కొన్న తొలి బంతికే సిక్స్‌బాది తన ఉద్దేశం ఘనంగా చాటాడు. మిగతా బ్యాటర్లుభయపడే ఇంగ్లండ్ ఫాస్ట్ బౌలర్ జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో సూర్య సిక్స్ బాదడం విశేషం. 2021లో భారత జట్టులోకి వచ్చిన సూర్య 2022లో జట్టుపై తన ముద్రవేసాడు. గతంలో ఎవ్వరూ ఆడని రీతిలో తనదైన శైలి షాట్లతో ఆకట్టుకున్నాడు. క్యాలెండర్‌సంవత్సరంలో టి20ల్లో వెయ్యికిపైగా పరుగులుచేసిన రెండో ఆటగాడు సూర్యకావడం గమనార్హం. బౌలర్ ఎలాంటి వాడయినా ఎంతటి కష్టమైన బంతిని వేసినా స్టాన్స్ మార్చుకుని అలవోకగా సిక్స్‌లుబాదే సూర్య గత ఏడాది 68 సిక్స్‌లు కొట్టాడు. ఈ ఫార్మాట్ చరిత్రలో ఒక బ్యాటర్ అన్ని సిక్స్‌లు బాదడం ఇదే తొలిసారి. ఆసీస్‌గడ్డపై జరిగిన టి20 వరల్డ్‌కప్‌లోనూ సూర్య సత్తా చాటాడు. ఆరు ఇన్నింగ్స్‌లో మూడు అర్థసెంచరీలుచేసాడు. మెగా టోర్నీలో దాదాపు 60 సగటు, 189.68 స్ట్రైకరేట్‌తో 239 పరుగులుచేసాడు.టి20 ప్రపంచకప్ ముగిసాక భారత జట్టు న్యూజిలాండ్ జట్టు పర్యటనకువెళ్లగా కివీస్‌గడ్డపై సెంచరీతోమెరిసాడు. ఈ ఏడాదికూడా సూర్య శ్రీలంకతో జరిగిన టి20లో సెంచరీబాది తన ఘనతను మరోసారి చాటిచెప్పాడు.

## వన్డేర్యాంకింగ్స్‌లో సిరాజ్ అదుర్స్

### స్టార్ బౌలర్లను వెనక్కినెట్టిన నంబర్‌వన్‌బౌలర్



**దుబాయ్:** అంతర్జాతీయ క్రికెట్ మండలి విడుదలచేసి వన్డేర్యాంకింగ్స్‌లో టీమిండియా యువపేసర్ మహ్మద్ సిరాజ్ అగ్రస్థానంలో నిలిచాడు. శ్రీలంక, కివీస్‌జట్లతో జరిగిన వన్డేసిరీస్‌లో సత్తాచాటిన ఈ హైదరాబాద్ పేసర్ ట్రెంట్ బైల్ట్, హేజిల్‌వుడ్‌లాంటి స్టార్ బౌలర్లను వెనక్కినెట్టి నంబర్‌వన్‌గా నిలిచాడు. 729 రేటింగ్ పాయింట్లతో సిరాజ్ తొలిస్థానంలో ఉంటే ఆస్ట్రేలియా పేసర్ హేజిల్‌వుడ్ 727 రేటింగ్ పాయింట్లతో రెండోస్థానంలోను, న్యూజిలాండ్ బౌలర్ ట్రెంట్ బౌల్ట్ 708 పాయింట్లతోమూడోస్థానంలోను నిలిచారు. భీకరఫామ్‌లో ఉన్న శుభ్‌మన్‌గిల్ నాలుగు వన్డేల్లో రెండుసెంచరీలు, ఒడబుల్‌సెంచరీ చేసి ర్యాంకింగ్స్‌లో టాప్‌పదిలోకి వెళ్లాడు. కివీస్‌పై తొలి వన్డేలోనే డబుల్‌సెంచరీమూడో వన్డేలో సెంచరీ బాదిన గిల్ ఏకంగా 20 స్థానాలు ఎగిసిపడి ఆరోస్థానంలోనిలిచాడు. కివీస్‌తోమూడు వన్డేల సిరీస్‌లో విఫలమయిన టీమిండియా మాజీ కెప్టెన్ కోహ్లీ ఒకస్థానం తగ్గి ఏడోస్థానానికి పడిపోగా సెంచరీబాదిన రోహిత్‌శర్మ రెండుస్థానాలు మెరుగుపరుచుకుని ఎనిమిదోస్థానానికి చేరాడు. ఈ విభాగంలో పాక్ బ్యాటర్ బాబర్ ఆజమ్ నంబర్‌వన్‌గా నిలిచాడు. కివీస్ సిరీస్‌ను 3:0తేడాతో పట్టేసిన టీమిండియా వన్డేరాంకింగ్స్‌లో ఇంగ్లండ్‌ను వెనక్కినెట్టినసంగతి తెలిసిందే.

## వన్డేల్లో టాప్ టీమిండియా

### -ఐసిసి ట్వీట్

**ముంబయి:** న్యూజిలాండ్‌తోజరిగిన వన్డేసిరీస్‌లోభారత్ మూడు మ్యాచ్‌లు నెగ్గి క్లీన్‌స్వీప్‌సాధించింది. శ్రీలంకను కూడా అదే మార్జిన్‌తో ఓడించిన టీమిండియా వరుసగా రెండు సిరీస్‌లు క్లీన్‌స్వీప్‌చేయడంతో వన్డేల్లో అగ్రస్థానానికి చేరింది. ఇండియా నంబర్‌వన్ ర్యాంక్డ్ వన్డే అంటూ ఐసిసి ట్వీట్‌చేసింది. భారత్ చేతిలో కివీస్ రెండో వన్డేలోను ఓడినతర్వాత ఇంగ్లండ్ మొదటి స్థానంలో ఉంది. కానీ మూడో వన్డేలో ఇంగ్లండ్‌నోడించిన రోమిత్‌సేననంబర్‌వన్ స్థానానికిపోయింది. భారత్‌చేతిలో మూడు మ్యాచ్‌ల్లో ఓడిన కివీస్ నాలుగోస్థానానికి పడిపోయింది. ప్రస్తుతం భారత్ ఖాతాలో 114 రేటింగ్‌పాయింట్లు ఉంటే రెండోస్థానంలో ఉన్న ఇంగ్లండ్ ఖాతాలో 113రేటింగ్ పాయింట్లు ఉన్నాయి.


112 రేటింగ్ పాయింట్లతో ఆస్ట్రేలియా మూడోస్థానానికి చేరుకోగా కివీస్ 111 పాయింట్లతో నాలుగోస్థానానికి పడిపోయింది. దక్షిణాఫ్రికాతో ఇంగ్లండ్ మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌ను క్లీన్‌స్వీప్‌చేస్తే ఇంగ్లీష్‌జట్టు భారత్‌ను వెనక్కినెట్టి వన్డేల్లో అగ్రస్థానానికి చేరింది. టి20ల్లో ఇప్పటికే అగ్రస్థానంలో ఉన్న భారత్ టెస్టుల్లోను నంబర్‌వన్ పొజిషన్‌కు చేరితే ఏకకాలంలో మూడు ఫార్మాట్లలో అగ్రస్థానంలో ఉండే అవకాశం వస్తుంది. రోహిత్‌సేన లాంగ్ ఫార్మాట్‌లోకూడా అగ్రస్థానానికి వెళ్లాలంటే ఫిబ్రవరి 9న ప్రారంభం అవుతున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియాపై 2:0తేడాతో గెలవాల్సి ఉంటుంది. నాలుగు టెస్టుల సిరీస్‌లో ఆసీస్ ఒక్క మ్యాచ్‌లో గెలిస్తే భారత్ 3:1తేడాతో ఆసీస్‌ను ఓడించాల్సి ఉంటుంది. అప్పుడు మూడు ఫార్మాట్లలోనూ నంబర్‌వన్‌జట్టుగా నిలుస్తుంది. ఈలోపు దక్షిణాఫ్రికాపై వన్డేల్లో ఇంగ్లండ్ క్లీన్‌స్వీప్‌చేయకుండా ఉండాలి. టి20ల్లోను ఇంగ్లండ్ భారత్ వనెకాలే ఉంది. భారత్‌ఖాతాలో 267 రేటింగ్ పాయింట్లు ఉంటే ఇంగ్లండ్‌ఖాతాలో 266 రేటింగ్ పాయింట్లున్నాయి. పొట్టి ఫార్మాట్‌లో నంబర్‌వన్‌స్థానానికి రావాలంటే కివీస్‌పై టి20 సీరస్‌లోను భారత్ వన్డేసిరీస్ ఫలితాన్నే రిపీట్‌చేయాల్సి ఉంటుంది.



## రెడ్ జోన్‌లో అదానీ స్టాక్స్

**ముంబై, జనవరి 25:** భారత వ్యాపార దిగ్గజం దశాబ్దాలుగా స్పష్టమైన స్టాక్ మానిప్యులేషన్, అకౌంటింగ్ మోసాల్లో పాల్గొన్నట్లు హిండెన్‌బర్గ్ రీసెర్చ్ నివేదించింది. దీనికి తోడు అదానీ గ్రూప్ కంపెనీ షేర్లను షాట్ చేయాలని సూచించింది. హిండెన్‌బర్గ్ రీసెర్చ్ నివేదిక పెను సంచలనానికి దారితీసింది. దీంతో బిలియనీర్ అదానీకి చెందిన కంపెనీల షేర్లు రెడ్ జోన్‌లో ట్రేడ్ అవుతున్నాయి. పైగా ఇన్వెస్టర్లకు చెందిన వేల కోట్ల సంపద ఆవిరైంది. ఈ వ్యవహారంలో రెండేళ్లుగా ఫోరెన్సిక్ ఫైనాన్షియల్ రీసెర్చ్ సంస్థ తన విచారణను నిర్వహిస్తోంది. హిండెన్‌బర్గ్ ప్రకారం అదానీ గ్రూప్ వ్యవస్థాపకుడు, చైర్మన్ గౌతమ్ అదానీ నికర విలువ సుమారు 120 బిలియన్ డాలర్లని తెలుస్తోంది. పైగా గడచిన మూడేళ్లకాలంలో కుబేరుడి సంపద ఏకంగా 100 బిలియన్ డాలర్లకుపైగా పెరిగిందని నివేదిక తెలిపింది. ప్రధానంగా గ్రూప్‌లోని లిస్టెడ్ కంపెనీ షేర్ ధరలు పెరుగుదల అదానీ సంపదను పెంచింది. కంపెనీల షేర్లు సగటున 819 శాతం పుంజుకున్నాయి.

అదానీ గ్రూప్ వాస్తవ పరిస్థితులను లెక్కగట్టేందుకు రీసెర్చ్ సంస్థ అదానీ గ్రూప్ మాజీ సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లతో సహా అనేక మంది వ్యక్తులు పరిశోధన కోసం ఇంటర్వ్యూ చేసింది. కంపెనీకి చెందిన అనేక మంది వ్యక్తులు పరిశోధన కోసం ఇంటర్వ్యూ చేసింది.



కంపెనీకి చెందిన అనేక డాక్యుమెంట్లను పరిశీలించింది. వీటిని పక్కనపెట్టి గ్రూప్ ఆర్థిక స్థితిని ఫేస్ వ్యాల్యూతో తీసుకున్నప్పటికీ ఏడు కీలకమైన లిస్టెడ్ కంపెనీలు 85శాతం నష్టాలను కలిగి ఉన్నాయి. కంపెనీల వాల్యూయేషన్ కూడా ఆకాశానికి తాకినట్లు అభిప్రాయపడింది. ఇంత భారీగా ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో అదానీ గ్రూప్‌కు చెందిన అదానీ టోటల్ గ్యాస్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్, అదానీ పవర్, అదానీ విల్మార్ షేర్లు 1-4శాతం నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ఈ వార్తల నేపథ్యంలో ఏడుఅదానీ గ్రూప్ కంపెనీలు బుధవారం ఏకంగా రూ.46,086 కోట్ల మార్కెట్ విలువను కోల్పోయాయి. అదానీ టోటల్ గ్యాస్ రూ.12,366 కోట్లు, అదానీపోర్ట్స్ 8,342 కోట్ల రూపాయలు, అదానీ ట్రాన్స్‌మిషన్ 8,039 కోట్ల రూపాయల మేర బుధవారం ట్రేడింగ్‌లో నష్ట పోయాయి.

## వాణిజ్యం

## రెండు ఐపిఒలకు సెబి అనుమతి

**న్యూఢిల్లీ, జనవరి 25:** సెబితాజాగా రెండు కంపెనీల పబ్లిక్ ఇష్యూలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వీటిలో ఎలక్ట్రానిక్ తయారీ సర్వీసులు అందించే ఎవలాన్ టెక్నాలజీస్, నిర్మాణ రంగ కంపెనీ ఉదయ్‌శివకుమార్ ఇన్‌ఫ్రా ఉన్నాయి. అయితే బీటూబీ పేమెంట్స్, సర్వీసుల సంస్థ పేమేట్ ఇండియా పబ్లిక్ ఇష్యూకి తాత్కాలికంగా బ్రేకులు వేసింది. ఈ నెల మొదట్లో మొబైల్ తయారీ కంపెనీ లావా ఇంటర్నేషనల్, ఓయో బ్రాండ్ ట్రావెల్ టెక్ సంస్థ ఒరావెల్ స్టేస్ లిమిటెడ్ ఐపిఒ దరఖాస్తులను కూడా తాజా సమాచారం కోసం సెబి తిప్పిపంపిన విషయం విదితమే. ఐపిఒలో భాగంగా ఎవలాన్ టెక్నాలజీస్ రూ.400 కోట్ల విలువైన ఈక్విటీని తాజాగా జారీచేయనుంది. వీటిఇ జతగా మరో రూ.625 కోట్ల విలువైన




షేర్లను కూడా కంపెనీ ప్రమోటర్లు, ప్రస్తుత వాటాదారులు విక్రయానికి ఉంచనున్నారు. ఈక్విటీ జారీ నిధులను రుణ చెల్లింపులు, వర్కింగ్ కేపిటల్, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనుంది. 1999లో ఏర్పాటైన ఎవలాన్ ఎండ్ టు ఎండ్ ఎలక్ట్రానిక్స్ మాన్యుఫాక్చరింగ్ సర్వీసులను అందిస్తోంది. క్లయింట్ల జాబితాలో క్యోసన్ ఇండియా, జోనర్ సిస్టమ్స్ ఇంక్, కొలిన్స్ ఏరోస్పేస్, ఈఇన్ఫోచిప్స్, మెగ్గిట్, సిస్టెక్ కార్పొరేషన్ తదితరాలున్నాయి. బీటూబీ పేమెంట్స్, సర్వీసుల కంపెనీ పేమెట్ ఇండియా ఐపిఒ దరఖాస్తుకు సెబి బ్రేక్ వేసింది. కొన్ని అంశాలలో తాజా సమాచారంతో కూడిన మరో దరఖాస్తును తిరిగి దాఖలుచేయమంటూ ఆదేశించింది. కంపెనీ తొలుత 2022 మే నెలలో సెబీకి ముసాయిదా ప్రాస్పెక్టస్‌ను దాఖలుచేసింది. తద్వారా రూ.1,500 కోట్ల సమీకరణ యోచనలో ఉంది. ప్రతిపాదిత దరఖాస్తు ప్రకారం, రూ.1,125 కోట్ల విలువైన ఈక్విటీని తాజాగా జారీ చేయనుంది. అంతేకాకుండా మరో రూ.375 కోట్ల విలువైన షేర్లను కంపెనీ ప్రమోటర్లు, ప్రస్తుత ఇన్వెస్టర్లు విక్రయానికి ఉంచనున్నారు. కంపెనీ క్రెడిట్ కార్డు దిగ్గజం వీసాతో భాగస్వామ్యాన్ని కలిగి ఉంది.

## బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, జనవరి 25:** ప్రపంచవ్యాప్తంగా నెలకొన్ని ఆర్థిక మాంద్య పరిస్థితులు బంగారం ధరలపై ప్రభావం చూపి కొనుగోలుదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇక తాజాగా ఇండియన్ మార్కెట్లో బంగారం ధరలు 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.350 పెరిగింది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.380 పెరిగింది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.52,700లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.57,490గా ఉంది. హైదరాబాద్‌లో జనవరి 15వ తేదీన రూ.52,010గా ఉండగా, 10 రోజుల్లో రూ.690 పెరిగి రూ.52,700వద్ద ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.52,850గా ఉండగా, 24క్యారెట్ల బంగారం ధర రూ.57,650గా ఉంది. ముంబైలో బంగారం ధర 22 క్యారెట్లు 10 గ్రాముల ధర రూ.52,700లుగా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.57,490గా ఉంది. ఇక అంతర్జాతీయంగా స్పాట్ గోల్డ్ ధర ఔన్స్‌కు 1938 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. అంతర్జాతీయంగా ధరలు పెరగడంతో, జాతీయంగాను ధరల ప్రభావం కనిపిస్తుంది. గత రెండు నెలల్లో బంగారం దాదాపు 7వేల రూపాయలకు పైగా పెరగడం విశేషం. ఇక బంగారం ధరలు దూకుడు ఈ విధంగానే కొనసాగుతుందని, మరింత బంగారం ధర పెరిగే అవకాశం ఉందని తాజా పరిణామాలను బట్టి నిపుణులు విశ్లేషిస్తున్నారు. బంగారం



కొనుగోలు చేసే విషయంలో కొనుగోలు ధరలు ఆలోచించుకొని నిర్ణయం తీసుకోవాలని సలహా ఇస్తున్నారు.

## స్టార్టప్స్‌ల్లో తగ్గిన విదేశీ పెట్టుబడులు

**న్యూఢిల్లీ, జనవరి 25:** దేశీయ స్టార్టప్స్‌లోకి వెంచర్ కేపిటల్ (విసి) పెట్టుబడులు గతేడాది 38శాతం క్షీణించాయి. ఆర్థిక అనిశ్చితి, మార్కెట్ ఒడుదుడుకులవల్ల నిధుల సమీకరణ, పెట్టుబడుల కార్యకలాపాలపై ప్రభావం పడడమే ఇందుకు కారణం. డేటా అనలిటిక్స్ సంస్థ గోబల్ డేటా విడుదల చేసిన ప్రకటనలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. దీని ప్రకారం 2021లో 33.8బిలియన్ డాలర్ల విలువ చేసే 1,715 డీల్స్ కుదరగా 2022లో 1,726 ఒప్పందాలు కుదిరినా పెట్టుబడుల పరిమాణం 20.9 బిలియన్ డాలర్లకు పరిమితమైంది. విసి పెట్టుబడుల పరిమాణం, విలువపరంగా చైనా తర్వాత ఆసియా-పసిఫిక్ దేశాల్లో భారత్ కీలక మార్కెట్‌గా ఉందని గ్లోబల్‌డేటా లీడ్ అనలిస్ట్ అరోజ్యోతి బోస్ అన్నారు. అంతర్జాతీయంగా టాప్ 4 మార్కెట్లలో ఒకటిగా ఉందని పేర్కొన్నారు. 2022లో అంతర్జాతీయంగా విసి ఫండింగ్‌లో విలువపరంగా 5.1శాతం, పరిమాణం పరంగా 6.3 శాతం మేర భారత్‌వాటా దక్కించుకుంది. అమెరికా, బ్రిటన్, చైనాలో 2022లో డీల్స్ పరిమాణం క్షీణించగా, భారత్ మాత్రం 0.6శాతం వృద్ధితో ప్రత్యేకంగా నిలిచింది. గ్లోబల్‌డేటా ప్రకారం 2021లో విసి ఫండింగ్ డీల్ సగటు విలువ 19.7బిలియన్ డాలర్లుగా ఉండగా, 2022లో 12.1 మిలియన్ డాలర్లకు తగ్గింది. అలాగే 100 మిలియన్ డాలర్లపైగా విలువ చేసే ఒప్పందాల సంఖ్య 2021లో 86గా ఉండగా, గతేడాది 42కి తగ్గింది. ఇన్వెస్టర్లకు గణనీయంగా రాబడులు ఇవ్వగలిగే కంపెనీల కొరత కూడా విసి పెట్టుబడుల తగ్గుదలకు కారణమైందని బోస్ వివరించారు.

## మైక్రోసాఫ్ట్ సేవలకు బ్రేక్..

**వాషింగ్టన్, జనవరి 25:** ప్రముఖ టెక్ సంస్థ మైక్రోసాఫ్ట్ సేవలకు ప్రపంచవ్యాప్తంగా అంతరాయం కలిగింది. భారత్ సహా పలు దేశాల్లో అవుట్‌లుక్, ఎంఎస్ టీమ్స్, అజ్యూర్, మైక్రోసాఫ్ట్ 365 వంటి సేవలు బుధవారం పనిచేయలేదు. దీంతో వేలాది యూజర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై మైక్రోసాఫ్ట్ దర్యాప్తు చేపట్టింది. అయితే ఎంతమంది యూజర్లపై దీని ప్రభావం పడిందనేది సంస్థ వెల్లడించలేదు. భారత్‌తోపాటు జపాన్, ఆస్ట్రేలియా, బ్రిటన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాల్లో ఈ సేవలకు అంతరాయం కలిగింది. అవుట్‌లుక్ వెబ్‌సైట్ రీఫ్రెష్ అవడం లేదని, ఇ-మెయిళ్లు రావడం లేదని పలువురు యూజర్లు సోషల్ మీడియా వేదికగా ఫిర్యాదులు చేశారు. మైక్రోసాఫ్ట్ టీమ్స్ పని చేయడం లేదని భారత్‌లో 3700 మంది యూజర్లు ఫిర్యాదులు చేసినట్లు డౌన్‌డిటెక్టర్‌డాట్‌కామ్ వెబ్‌సైట్ వెల్లడించింది. జపాన్‌లో 900 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపింది. టీమ్స్ నుంచి కాల్స్, మెసేజ్‌లు చేయలేకపోతున్నామని పలువురు ట్వీట్లు చేస్తున్నారు. అవుట్‌లుక్, టీమ్స్ మాత్రమే కాకుండా, మైక్రోసాఫ్ట్‌లోని ఇతర సేవలు కూడా పనిచేయడం లేదని కొందరు యూజర్లు ఆరోపిస్తున్నారు. దీనిపై మైక్రోసాఫ్ట్ కార్పొరేషన్ స్పందించింది. సమస్యకు గల కారణాలను అన్వేషిస్తున్నట్లు తెలిపింది. సాంకేతికలోపం కారణంగా ఈ సమస్య తలెత్తినట్లు తెలుస్తోం ది. ప్రపంచ వ్యాప్తంగా మైక్రోసాఫ్ట్ టీమ్స్‌కు 28 కోట్లకుపైగా యూజర్లు ఉన్నారు. బిజినెస్‌లు, స్కూళ్లలో దీన్ని ఎక్కువగా వినియోగిస్తున్నారు.




## అమెరికాలోనూ గూగుల్‌కు చిక్కులే!

**వాషింగ్టన్, జనవరి 25:** టెక్ దిగ్గజం గూగుల్‌కు అమెరికాలోనూ చిక్కులు మొదలయ్యాయి. భారత్ తరహాలోనే అమెరికా ప్రభుత్వం కూడా గూగుల్ ఆన్‌లైన్ యాడ్ మార్కెట్ విధానాలను తప్పుబట్టింది. ఈ మేరకు ఎనిమిది రాష్ట్రాలతో కలిసి అక్కడి కేంద్ర ప్రభుత్వ న్యాయ విభాగం కోర్టులో దావా వేసింది. ఆన్‌లైన్ యాడ్ మార్కెట్‌లో ప్రత్యర్థులను తొలగించేందుకు గూగుల్ ప్రయత్నిస్తోందని ప్రభుత్వం దావాలో ఆరోపించింది. పోటీ సంస్థల్ని కొనుగోలు చేయడం లేదా వారి ఉత్పత్తులను వినియోగించే ప్రక్రియను కష్టమర్లకు కష్టతరం చేయడం ద్వారా గూగుల్ తమ బాధ్యతాయుతమైన పాత్రను దుర్వినియోగం చేస్తోందని పేర్కొంది. గత దశాబ్దాంన్నర కాలంగా హద్దులేని వృద్ధిని సాధించిన టెక్ కంపెనీల గుత్తాధిపత్యాన్ని నియంత్రించేందుకు అమెరికా సిద్ధమైంది.




ఈ మేకు అనుసరిస్తున్న విధానంలో భాగంగానే గూగుల్‌పై తాజా చర్యలకు ఉపక్రమించింది. అమెరికా ఆర్థిక వ్యవస్థ స్వేచ్ఛామార్కెట్ విధానాలపైనే ఆధారపడి ఉందని అటార్నీ జనరల్ మెరిక్ గార్లాండ్ అన్నారు. కానీ గూగుల్ గుత్తాధిపత్యం వల్ల అది దెబ్బతింటోందని వాపోయారు. ఇలాంటి లోపభూయిష్ఠ విధానాలు ఆవిష్కరణలను అణచివేస్తాయన్నారు. అధిక ధరలు ఉత్పత్తి దారులు, కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తాయని పేర్కొన్నారు. గత 15యేళ్లుగా గూగుల్ పోటీ వ్యతిరేక విధానాలను అనుసరిస్తోందని ఆరోపించారు. ఫలితంగా ప్రత్యర్థి టెక్నాలజీల పురోగతిని నిలువరించిందని తెలిపారు. ప్రకటనదారులు, పబ్లిషర్లు తమ ఉత్పత్తులు మాత్రమే వినియోగించేలా ఆన్‌లైన్‌విధానాలను తారుమారు చేసిందని ఆరోపించారు.

## భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 25:** దేశీయస్టాక్ మార్కెట్లు బుధవారం అనూహ్యంగా నష్టాల్లో కూరుకుపోయాయి. ఉదయం నష్టాల్లో ప్రారంభమైన మార్కెట్లు అదే ధోరణిని కొనసాగించాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 800 పాయింట్లకుపైగా నష్టపోయింది. నిఫ్టీ కూడా 17,900 దిగువన ట్రేడయింది. బుధవారం ప్రధానంగా బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్, మెటల్, ఫార్మా రంగాల్లోని షేర్లలో తీవ్ర అమ్మకాల ఒత్తిడి నెలకొంది. ఈ కారణంగా ఇన్వెస్టర్లు దాదాపుగా రూ.4 లక్షల కోట్లు కోల్పోయారు. బిఎస్‌ఇ మార్కెట్ విలువ ఆవిరికావడంతో మార్కెట్లు కుప్పకూలాయి. లక్షల కోట్లు పోగొట్టుకున్న ఇన్వెస్టర్లు షాక్‌లో ఉన్నారు. చివరికి సెన్సెక్స్ 773.69 పాయింట్లు నష్టపోయి 60,205.06 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 226.35 పాయింట్లు క్షీణించి17,891.95 పాయింట్ల వద్ద నిలిచింది.



హిండాల్కో, మారుతీ సుజుకీ, బజాజ్ ఆటో, హిందుస్థాన్ యూనిలీవర్, ఒఎన్‌జిసి, ఐటిసి, టాటా స్టీల్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, హీరోమోటో కార్ప్, బ్రిటానియా, ఎన్‌టిపిసి, ఎయిర్‌టెల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అదానీ పోర్ట్స్, ఎస్‌బిఐ, ఇండస్ ఇండ్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, సిప్లా, యాక్సిస్ బ్యాంకు, టెక్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంకు, అపోలో హాస్పిటల్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎల్‌అండ్‌టి, అదానీ ఎంటర్‌ప్రైజెస్‌తో పాటు మరిన్ని కంపెనీల షేర్లు నష్టాల్లో ముగిసాయి. జనవరిలో ఎఫ్‌అండ్‌ఒ గడువు ముగిసే రోజున భారతీయ మార్కెట్లు భారీ క్షీణతను చవిచూస్తున్నాయని స్వస్తిక ఇన్వెస్ట్‌మార్ట్ లిమిటెడ్ రీసెర్చ్ హెచ్ తెలిపారు. దీనికి తోడూ యూనియన్ బడ్జెట్‌కు ముందు మార్కెట్లలో కొంత గందరగోళం నెలకొందని ఆయన అభిప్రాయపడ్డారు. 2022లో కూడా మార్కెట్లు జనవరి చివరి వారాల్లో క్షీణతను నమోదు చేసినట్లు గుర్తుచేశారు. బడ్జెట్ తర్వాత వచ్చే పదునైన ర్యాలీకి ముందు మార్కెట్ల పతనం ఇన్వెస్టర్లకు కొనుగోలు అవకాశాలను కల్పించవచ్చని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14